అక్టోబర్
2025
Issue 10
Volume 15

fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

*"సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్పలాభసాధనమై యున్నది.?" 1 తిమోతికి 6:6*

## నిరాడంబర జీవనశైలి

అతి సామాన్య
జీవన విధానం ద్వారా
కృపలో ఎదుగుట





# ప్రథమ పంక్తి

## అతి సామాన్య జీవనశైలి: క్రీస్తేసు నిజ ఐశ్వర్యం

బిల్లీగ్రాహం గారు తన జీవిత చరిత్ర – "జస్ట్ యాజ్ ఐ యామ్" లో కరేబియన్ దీవులలో తనకు ఎదురైన ఒక మరపురాని అనుభవాన్ని తెలియజేశారు. అది, నిజమైన ఐశ్వర్యం అంటే ఏంటో తెలియజేస్తుంది. ఒకసారి బిల్లీగ్రాహం గారిని వారి భార్య రూతు గారిని, ఆ దీవులలో నివసించే ప్రపంచ ధనవంతుల్లో ఒకరైన వ్యక్తి తమ ఇంటి భోజనానికి  ఆహ్వానించాడు. అతనికి – విలాసవంతమైన స్వంత విహార ఓడ, వ్యక్తిగత విమానం, అంతులేని ధనరాశులు ఉన్నప్పటికీ, అతను కన్నీరు విడుస్తూ– "ఈ ప్రపంచంలోనే అత్యంత దయనీయ వ్యక్తిని నేను" అని అంటూ తన వేదనని వెలిబుచ్చాడు.

ఆ సమయంలోనే వారు భార్యని కోల్పోయి, ఇద్దరు బలహీన సహోదరిలను ప్రేమతో పోషిస్తున్న ఒక బీద ఇంగ్లీషు పాస్టరు గారి ఇంటికి కూడా భోజనానికి పిలవబడ్డారు. ఆ పాస్టరు గారి వద్ద ధనం లేకపోయినప్పటికీ, అతని ముఖంలో నిర్మలత్వంతో కూడిన సంతోషం ప్రకాశిస్తూ ఉంది. "ఈ ద్వీపాలలో నేనే అత్యంత సంతోషమైన వ్యక్తిని" అని అతను చెప్పకనే చెప్తున్నాడు. ఆ సమయంలోనే బిల్లీ – రూత్ దంపతులకు నిజమైన ధనవంతుడెవ్వరో తెలిసిపోయింది. సంపాదని ఆర్జించిన వస్తువులను బట్టి కాక, క్రీస్తులో వెలువరిస్తున్న సంతోషానందాలు, వ్యక్తిత్వ జీవన శైలులను బట్టే కొలవాలి.

వ్యక్తిగత, సంస్థాగత అత్యవసర అవసరాలతో మాత్రమే జీవించాలనే నిబద్ధతతో కూడిన (1 తిమోతి 6:6) ఎఫ్ఎంపిబి వారి 7వ మౌళిక సూత్రమైన అతి సామాన్య/ నిరాడంబర జీవనశైలికి ఈ సత్యం అతి చేరువుగా ఉంది. నేటి ప్రపంచ కాలమాన పరిస్థితుల్లో, అతి సామాన్య జీవితాన్ని జీవించడం సందర్భరహితంగా తోచవచ్చు. అయితే, అది  దైవ రాజ్య విస్తరణ అనే ముఖ్యమైన అంశంపై దృష్టి నిలిపే స్వేచ్ఛనిస్తుంది. "మనము కూడ ప్రతిభారమును విడిచిపెట్టి, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము." అని హెబ్రీ 12:2 మనకు జ్ఞాపకం చేస్తుంది.

మనం జీవించే అతి సాధారణ జీవితం– మన సమయాన్ని, శక్తిని, ఆరోగ్యాన్ని, సౌలభ్యాన్ని, మనం వెచ్చించే అలవాట్లను, అంటే మన జీవితంలోని ప్రతీ పార్శ్వాన్నీ  ప్రభావితం చేస్తుంది. మనం, మన వద్ద ఉన్న ఈ వనరుల్ని దైవరాజ్య విస్తరణా ప్రాధాన్యతలపైనో లేక వ్యర్ధ పరధ్యానాంశాల పైనో వినియోగించవచ్చు. లేఖనాలైతే – "సైనికుడెవడును యుద్ధమునకు పోవునప్పుడు, తన్ను దండులో చేర్చుకొనినవానిని సంతోషపెట్టవలెనని యీ జీవన వ్యాపారములలో చిక్కుకొనడు." (2 తిమోతికి 2:4) అని తెలియజేస్తున్నాయి.

నిరాడంబర, అతి సామాన్య జీవితాలతో చేయి  కలిపి ముందుకు సాగడాన్నే సంతుష్టికరమైన జీవితం అంటారు. సంతుష్టికరమైన జీవనమార్గం, దేవుడు ఇచ్చే ఆశీర్వాదాల్ని గుర్తిస్తూ ఆయన పట్ల కృతజ్ఞత కలిగి, ఇప్పటికే మనకున్న వాటి పట్ల తృప్తి కలిగి జీవించడంతో ప్రారంభమవుతుంది. మరింత పెద్ద విషయాలకై అర్రులు చాస్తూ, పరిగెత్తే ఈ ప్రపంచ గతికి విరుద్ధంగా, లేని వాటిపై దృష్టి ఉంచి వాటికై పరిగెట్టడానికి బదులు, సమృద్ధిగా  ఉన్న వాటి గురించి ఆలోచించమని చెప్తుంది కృతజ్ఞత. ఇటువంటి ఆలోచనా విధానం, కృతజ్ఞతా డైరీ అనే ఆచరణీయ అలవాటుని కలిగి ఉండటం ద్వారా సాధ్యపడుతుంది. ఇరుగుపొరుగు వారితో పోల్చుకునే తత్వం, నెమ్మదిలేనితనాన్ని ప్రోత్సహించి, మనలో ఉన్న సంతోషానందాలను దోచేస్తుంది.

"నేనేస్థితిలో ఉన్నను ఆ స్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొనియున్నాను?" (ఫిలిప్పీ 4:11–13) అని అపోస్తులైన పౌలు తన మాదిరికర జీవితాన్ని బట్టి ధైర్యంగా చెప్పగలిగాడు. మరింత గంభీరంగా చెప్పాలంటే, క్రీస్తే మనకు అత్యుత్తమ మాదిరి. క్రీస్తు జీవించిన అతి సామాన్య జీవనశైలిని గురించి రిచర్డ్ స్వెన్సన్ గారు ఇలా అన్నారు– "యేసు, ఈ లోకంలో ఏమీ లేకుండా పుట్టారు, అతి కొద్దితనంలో జీవించారు, ఏమీ లేకుండానే చనిపోయారు. ఆయన జీవించిన అతి సామాన్య, నిరాడంబర జీవితం, యాదృచ్ఛికమైంది కాదు. ఆయన కోరుకుంటే, ఏ స్థాయిలోనైనా లేక ఏ అంతస్థులోనైనా జీవించగలిగి ఉండేవారు. అయితే, ఆయన అతి సామాన్య జీవనశైలినే ఎంచుకున్నారు".

నిజమైన ఐశ్వర్యం– సంపద, పేరు ప్రఖ్యాతలు లేక కలిమిలలో దొరకదు. అది క్రీస్తులో లంగరు వేయబడిన అతి సామాన్య, కృతజ్ఞతాభరిత, సంతుష్టికర జీవితంలో దొరుకుతుంది. మనం, అటువంటి సర్వసామాన్య జీవితాన్ని  ఎంచుకుని, మన పూర్ణ హృదయాలతో ఆయన్ని సేవిస్తూ, మన ప్రతీ అవసరం గూర్చి ఆయనపై నమ్మిక ఉంచి ఆధారపడుతూ, మనకున్న సమస్తాన్నీ దైవ రాజ్య విస్తరణకై వినియోగిద్దాం.

– **మెర్సీ సెల్విన్**, సమాచార విభాగం.

నేనేస్థితిలో ఉన్నను ఆ స్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొని యున్నాను. దీనస్థితిలో ఉండ నెరుగుదును. సంపన్న స్థితిలో ఉండ నెరుగుదును. ప్రతి విషయములోను అన్ని కార్యములలోను కడుపు నిండియుండుటకును ఆకలిగొనియుండుటకును. సమృద్ధికలిగియుండుటకును లేమిలో ఉండుటకును నేర్చుకొనియున్నాను.

ఫిలిప్పీ 4:11-12

యేసుక్రీస్తు జీవితం మిక్కిలి నిరాడంబరమైనది. అయినప్పటికీ ఆయన మిషన్ అపారంగా అనంతానికి హెచ్చింపబడింది. క్రీస్తే అన్ని విషయాల్లో మనకు మాదిరి. - ఎల్లెన్.జి.వైట్

యెహోవాయందు దీనులకు కలుగు సంతోషము అధికమగును. మనుష్యులలో బీదలు ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధ దేవునియందు ఆనందించెదరు. యెషయా 29:19

ఎప్పుడైతే నేను క్రీస్తునందు విశ్వాసముంచి ఆయనలో సంతుష్టి పొందుతానో. అప్పుడే నాలో నిజమైన నిరాడంబరత ప్రారంభమవుతుంది.

- మార్క్ రాబర్ట్స్


**FRIENDS FOCUS**

## Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

## Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



"మీరు ప్రయాణము కొరకు చేతికఱ్ఱనైనను జాలెనైనను రొట్టెనైనను వెండినైనను మరి దేనినైనను తీసికొని పోవద్దు; రెండు అంగీలు ఉంచుకొనవద్దు." (లూకా 9:3) అని యేసు, తన శిష్యులని పరిచర్యకై పంపేటప్పుడు ఖండితంగా తెలియజేశారు. ఈ విప్లవాత్మకమైన ఉత్తర్వు, సువార్త పరిచర్య సునాయాసంగా చిక్కులు లేకుండా ప్రవహించాలంటే మితిమీరిన అంశాలను తొలగించుకుని జీవించాలని తెలియజేస్తుంది. ఈ వాక్యం, నిరాడంబరత ఎంపికలా కాక సాక్ష్యంలో భాగంగా ఉండాలి అని సూచిస్తుంది.

దేవుని మిషన్‌కు అతి సామాన్య జీవనశైలియే ఎల్లప్పుడూ కేంద్రంగా ఉంటూ ఉంది. తనకు ఏమాత్రం తెలియని ప్రదేశానికి రమ్మని దేవుడు పిలిచినప్పుడు అబ్రాహాము, ఉర్ లో ఉన్న తన భద్రతలను విడిచి దేవుని అనుసరించాడు (ఆది 12:1). ఆదిమ సంఘ విశ్వాసులు తమ వద్ద ఉన్న వాటన్నిటిని సరిసమానంగా పంచుకుని, ఎవ్వరికీ కొదవ లేకుండా చూసుకున్నారు (అ.కా. 2:44-45). పౌలు- "నేనేస్థితిలో ఉన్నను ఆ స్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొనియున్నాను." (ఫిలిప్పీ4:11) అని ప్రకటించగలిగాడు. ఈతరంలో కూడా అనేకమంది స్త్రీ-పురుషులు, ఈ భూమిపై ఎంతో తేలికైన/ చులకనైన జీవితాన్ని జీవిస్తూ సువార్తను ముందుకు తీసుకెళ్తున్నారు. తద్వారా వారు విధేయతతో కూడిన స్వేచ్ఛా జీవితాన్ని కలిగి ఉన్నారు.

నేటి ప్రపంచమైతే- మరింతగా పోగేసుకోమనీ, స్థాయిని పెంచుకోమనీ, సంపాదనలో ఇతరులతో పోటీపడమని మనకు తెలియజేస్తూ ఉంటుంది. దేవుని రాజ్యమైతే- వదిలేసుకోమని, సామాన్యంగా జీవించమని, సేవించమని అంటుంది. సామాన్యమైన జీవనశైలి అంటే సౌక్యాల లేమి కాదు, అది విశ్వాస అంకిత భావాలతో చేసే సేవ. అది భౌతిక జీవన కబంధహస్తాల నుండి మన హృదయాన్ని విడిపిస్తుంది మరియు మన గుప్పిళ్లు విప్పడానికీ, క్రీస్తు పంపిన చోటుకు మన పాదాల వెళ్ళడానికీ మనల్ని సిద్ధపరుస్తుంది.

## ధన్యతలు మరియు దైవరాజ్య సంబంధిత సామాన్య జీవనశైలికై పిలుపు

కొండమీది ప్రసంగంలో యేసు ధన్యతల గురించి బోధించినప్పుడు (మత్తయి 5:1-12) , ఆయన నైతిక సూచనలు, సలహాల జాబితాను ఇవ్వలేదు, ఆయన విప్లవాత్మకమైన జీవనశైలిని బయల్పరిచారు. అధికార దర్పం, సంపద కాంక్షలు అనే ప్రపంచ స్థాయిలను తలకిందులు చేస్తూ, తన శిష్యులను - దయ, అణకువ, స్వచ్ఛత, విధేయతలు కలిగి జీవించాలనే నూతన మార్గంలోనికి ఆహ్వానించాడాయన. అక్కర్లేని సంపద-సామాన్లను పోగేసుకోక, అహం నుండి విడుదల పొంది, సంపూర్ణ భక్తి విధేయతలతో మిషన్ పట్ల అంకితభావాన్ని ప్రదర్శించే సామాన్య జీవనశైలియే ధన్యతల అంశ హృదయ కేంద్రకమై ఉంది.

### ఆత్మవిషయమై దీనులైనవారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది.

ఆత్మ విషయమై దీనులుగా ఉండటం అంటే, ప్రతి విషయానికీ సంపూర్ణంగా దేవునిపై ఆధారపడుతున్నామని ఒప్పుకోవడం. ఈ ప్రపంచమైతే, సంపద మరియు ఆస్తుల ద్వారా భద్రతను నిర్మించుకోమని బోధిస్తుంది. అయితే యేసు విప్లవాత్మకమైన, విశ్వాససహిత జీవితం గురించి ఇక్కడ మనకు బోధిస్తున్నారు. ఎప్పుడైతే మనం సంపదలు, అహాన్ని విడిచిపెడతామో, అప్పుడే క్రీస్తులోని నిజ ఐశ్వర్యాన్ని కనుగొంటాం. మిషన్‌లలో ఈ బోధ, దేవుడు ఎక్కడికి పంపిస్తే అక్కడికి వెళ్లడానికి మరియు మనం సొంతం చేసుకున్న దాన్ని కోల్పోతామేమోననే భయాన్ని, భారాన్ని దూరం చేస్తుంది.

### దుఃఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు

అతిసామాన్య జీవితం జీవించేవారు, సౌఖ్యాలలో దాక్కోవడానికి ప్రయత్నించక, నశించిపోతున్న ప్రపంచం కోసం విలపిస్తూ ఉంటారు. మరియు వారు అన్యాయం, అక్రమం, పేదరికం, క్రీస్తు లేక నశించిపోతున్న ఆత్మల గురించి దుఃఖిస్తూ ఉంటారు. దేవుని హృదయాన్ని బ్రద్దలు చేయగల మన హృదయ వేదనతోనే నిజమైన మిషన్ ప్రారంభమవుతుంది. ఈ వేదన- దయ, త్యాగభరిత సేవ చేయాలనే సిద్ధపాటులతో ప్రవహిస్తుంది.

### సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతం త్రించుకొందురు.

సాత్వికత- బలహీనత కాదు. అది దేవుని చేతికి సమస్తాన్నీ అప్పగించే శక్తి. సాత్వికులు, కబంధహస్తాలతో శక్తి సంపదలను బిగించి పట్టుకోక, గుప్పిలి విప్పి జీవిస్తారు. నిరాడంబరతో

కూడిన సాత్వికత అంటే, స్వకాంక్షలను తీర్చుకోక, దైవ పర్యవేక్షణ కిందకు తీసుకొచ్చుకుంటూ, అంతస్తు- స్థాయిలకు కంటే సేవా క్రియలకే ప్రాధాన్యత ఇవ్వడం. సాత్వికులు, కబళించడం ద్వారా కాక సమర్పించుకోవడం ద్వారానే దేవుడు అప్పగించిన మిషన్ పరిచర్యను స్వతంత్రించుకుంటారు.

### నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు.

నిరాడంబరత, ఈ లోకంలో దేవుని నీతిమత్వాన్ని చూడాలనే లోతైన ఆకలికి చోటిస్తుంది. భౌతిక సంపదలను పోగేసుకోవాలనే కోరికల నుండి వైదొలగినప్పుడు, దేవుని తృప్తిపరచే నీతి, సత్యం, దైవ రాజ్యాల కోసం వెంపర్లాడతాం. ఈ దైవిక ఆకలి- ఆకలి గొన్న వారిని ఆదరిస్తుంది, అణగారిన వారి పక్షాన పోరాడుతుంది, సువార్తను ప్రకటిస్తుంది.

కనికరము గలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు

ఎప్పుడైతే మన జీవితాలు లోభత్వంతో కట్టి వేయబడవో, అప్పుడు మనలో కృప వర్థిల్లుతుంది. సామాన్య జీవితం, భౌతిక సంపదలపై ఉన్న మన పట్టును వదులు చేస్తుంది, తద్వారా ఇతరుల అవసరాలను మనం గుర్తించగలుగుతాం. కనికరత్వంతో నిండిన శిష్యుడు తన సౌఖ్యాలను నిర్మించుకోక, పగిలిన హృదయాలకు ఆశీర్వాదకారకం అవుతాడు. మిషన్ పట్ల ఉన్న కనికరత, సిలువకు సాక్ష్యంగా నిలుస్తూ అణగారిన, నశించిపోతున్న వారి పట్ల క్రీస్తు కృపా కనికరాలను విస్తరింప చేస్తుంది.

### హృదయశుద్ధి గలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు.

హృదయశుద్ధి అంటే ఒక్కటైన మనస్సుతో దేవుని పట్ల భయభక్తులు చూపడం. నిరాడంబరత- పోగేసుకోవాలనే తత్వాన్ని తీసివేసి, ద్వి విధేయతను పారద్రోలుతుంది. ఎప్పుడైతే సంపదపై పట్టు సడలుతుందో, అప్పుడు దేవుని పరిచర్యపై సునిశిత దృష్టి ఏర్పడుతుంది. తమ స్వార్థ ప్రయోజనాల కోసం కాక, దేవుని మహిమార్థం పనిచేసే శిష్యుల వలననే మిషను ఫలభరితమవుతుంది.

### సమాధానపరచువారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు

సమాధానపరచు వారు, దురాశ లేక సంపాదనా పోటీలో కొట్టుకొని పోలేరు. నిరాడంబరత- సంపద కంటే సంబంధాలకు, వైరం కంటే సమాధానపడడానికే విలువనిస్తుంది. మిషన్ పరిచర్యలో సమాధానకర్తలు, క్రీస్తు ప్రేమా సమాధాన రూపాలు ధరించి, దేవుని పిల్లలు అంటే ఇలా ఉంటారని ప్రపంచానికి తెలియజేస్తారు.

### నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది

దేవుడు బోధించిన ధన్యతల ప్రకారం జీవించే వారికి ప్రపంచ విలువలతో స్పర్థ ఏర్పడుతుంది. అనుభవించే సంస్కృతి ఉన్న ప్రపంచంలో నిరాడంబరత మూర్ఖత్వంగా కనపడుతుంది. క్రీస్తు నిమిత్తం ఆయన రాజ్య సత్యాలకై వ్యతిరేకతలను అనుభవించే వారే క్రీస్తు రాజ్యాన్ని రుచి చూడగలుగుతారు. అనేక దశాబ్దాలుగా ఎంతోమంది మిషనరీలు పరలోకంలో దొరికే భాగ్యాలు, ఈ లోకం సౌఖ్యాల కంటే మిన్నయైనవిగా ఎంచి, ఈ లోకంలో ఎన్నో కష్టనష్టాలను అనుభవించారు.

మిషన్ చరిత్రలో ఎంతోమంది స్త్రీ పురుషుల నిరాడంబర జీవన శైలియే సువార్తను ముందుకు తీసుకువెళ్ళగలదని జీవించి చూపించారు. విలియం కేరి గారు ఎంతో మితమైన జీవితాన్ని జీవించి తన వనరులన్నిటినీ బైబిలు అనువాదానికై ఖర్చు చేశారు. మదర్ థెరిస్సా గారు అతి బీదల పక్కన నడిచే నిరాడంబర జీవితాన్ని హత్తుకున్నారు. పండిత రమాబాయి గారు విధవల, అనాధల సేవకై తన వ్యక్తిగత సౌఖ్యాలను విడిచిపెట్టారు. వీరి నిడారంబర జీవన శైలులు- సేవ చేయడానికి, ఇవ్వడానికి, అంతులేకుండా ప్రేమించడానికి శక్తినివ్వగలవని మనకు జ్ఞాపకం చేస్తాయి.

నేటి మన కాలంలో కూడా, మన ఎఫ్ఎంపిబి నియమావళులను రూపొందించిన మన ప్రియతమ ప్యాట్రిక్ జాషువా అన్నగారు ఈ ధన్యతలను కలిగిన ఆదర్శ జీవితాన్ని జీవించి గొప్పగా వెలుగొందారు. సౌఖ్యాలతో కలిగిన జీవితానికి విలువ నివ్వక, సంతుష్టిసహిత సాదా జీవితం జీవించడానికే ఆయన ఇష్టపడ్డారు. దయ, అణకువలతో నిండిన ఆయన పారదర్శక జీవనశైలి, సేవక నాయకత్వాలు, ఆయన హృదయ స్వచ్ఛతను, సాత్వికతనూ పప్రతిబింబించాయి. ఆయన జీవితం- మిషన్, సంపద లేక పరువు ప్రతిష్టలతో నడవదనీ అది లోబడిన జీవితాలతో నడుస్తుందని మనకు గుర్తు చేస్తూ ఉంటుంది. తన ముందుతర క్రీస్తు శిష్యుల వలె ఆయన కూడా సంపద, అహం, పేరులపై కబంధ హస్తాలు వేయక, సువార్తా పరిచర్యను ముందుకు తీసుకువెళ్లారు.

ఈ ప్రపంచం, సంపదలనే భద్రతపై ఆనుకొనక క్రీస్తుపై ఆనుకుని సంతోషించే క్రైస్తవులను చూడాలి. నిరాడంబర సామాన్య జీవితాలే మిషన్‌కు సాక్షాలై నిలుస్తాయి. అవి క్రీస్తు మాత్రమే చాలు అని ప్రకటిస్తాయి. ధన్యతలు, కేవలం కొంతమంది పాటించడానికి మాత్రమే ఉద్దేశించిన ఆదర్శ సూత్రాలు కావు, అవి ప్రతి శిష్యుడూ ఆచరించవలసిన క్రైస్తవ జీవిత సత్యాలు. సూటిగా చెప్పాలంటే - అహాని కంటే అణకువకు, స్వలాభాపేక్ష కంటే దయకు, రాజీ కంటే స్వచ్ఛతకు చోటిచ్చి జీవించాలి.

మన ఇల్లు, సంఘాలు, ఉద్యమాలు ఈ ధన్యతా పిలుపుని హత్తుకోవాలి. ఎప్పుడైతే నిరాడంబర సామాన్య జీవితాన్ని జీవిస్తామో అప్పుడు సువార్త పరిచర్య మరింత గొప్పగా వెలుగుతుంది మరియు మిషన్ పరిచర్య మరింత స్వేచ్ఛగా పురోగమిస్తుంది.

**ముంబైలో మిషన్ అవగాహన కూడిక:** ముంబైలో నిర్వహించిన ఈ కూడికలో పట్టణ ప్రాంత విశ్వాసులలో మిషన్ పట్ల సరికొత్త ప్రేరణను ప్రజ్వలింప చేసాయి. వ్యక్తిగత అంశాల కంటే మిషన్ ఫీల్డ్లు, రూపాంతరం చేసే అనేక సవాళ్ల పై దృష్టి సారించే అవకాశం వీరికి కలిగింది. మిషన్లకై ప్రార్థించే నిబద్ధత తీసుకున్న వీరిని బట్టి దేవునికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**సికింద్రాబాద్లో ఐఎంఏ వారి జాతీయ నాయకుల సమాలోచన:** ఈ సమాలోచన, అనేక పరిచర్యలలో నాయకత్వం వహిస్తున్న జాతీయ నాయకులను ఒక చోటకు చేర్చింది. అనేక సవాళ్లతో కూడుకున్న నేటి కాలమాన పరిస్థితుల్లో- దేవుని ఉద్దేశాలు, మిషన్ సంస్థల మధ్య సంబంధబాంధవ్యాల్ని బలపరుచుకోవాల్సిన అవసరతల వంటి అనేక అంశాల గురించి ఒకరితో ఎవరు చర్చించడానికి ఇది చక్కని వేదికగా నిలిచింది. రిఫార్మ్, రివైవ్, రివిట్ లనే ముఖ్య అంశాల నేపథ్యంలో, పరిచర్యా ప్రమాణాల స్థాయిని పెంపొందించాలని పునరుద్ఘాటించటం జరిగింది.

**అన్బిన్ సంగమం (స్నేహితుల సంగమం) – చెన్నైలో, స్కాన్ కుటుంబాల ఆత్మీయ కూడిక:** క్రైస్తవ వ్యాపారవేత్తలు మరియు ఇతర వృత్తుల్లో ఉంటూ పరిచర్యకు సహకారం అందించే భాగస్వాముల కుటుంబ సభ్యుల ఈ ఆత్మీయ సహవాస కూడిక, సంతోషకర వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కూడిక, మిషన్కు సహాయ సహకారాలు అందిస్తున్న కుటుంబ సభ్యులందరి మధ్య ధృఢ సంబంధబాంధవ్యాలను, ఐక్యతను పెంపొందిస్తూ ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ దేవుని ఆరాధించే సమయాన్ని ఇచ్చింది. నిజంగా- ప్రేమ, ఐక్యత, ప్రార్థనలే మన ఉద్యమానికి వెన్నుముక.

**కార్యనిర్వాహక కమిటీ వారి కూడిక:** ఇది కేవలం కార్యాలయ సంబంధిత సమావేశం లా కాక, ప్రార్థన- భయ భక్తులతో కూడిన దిద్దుబాటులకు పవిత్ర వేదికగా నిలిచింది. మిషన్ అభివృద్ధి నిమిత్తం తీసుకోవలసిన ముఖ్యమైన నిర్ణయాలన్నిటినీ దైవిక జ్ఞానంపై ఆధారపడుతూ, విధేయత, సమర్పణలతో తీసుకోవడం జరిగింది. వేళ్ళూనుకున్న ప్రార్థన పై నడిచే పాలన, దేవుని నడిపింపుకు మార్గమవ్వడాన్ని మనం చూస్తూ ఉన్నాం.

బెంగళూరులో ప్రాంతీయ ప్రాదేశిక కార్యదర్శుల కూడిక

మన మిషన్ సంబంధిత వ్యూహ, సమకూర్పు, దిద్దుబాటు, నివేదికల ఈ ప్రార్థనా కూడికకు అనేక ప్రాంతాల నుండి మిషన్ నాయకులు చేరి వచ్చారు. సువార్త అందని ప్రాంతాల వారికి లోతైన భారంతో, ఐక్య మనసుతో, పారదర్శకత్వంతో కూడిన సహవాసాన్ని నాయకులందరూ కలిగి ఉన్నారు. ఇటువంటి సమయాలు మన సంస్థకు వెన్నుముకై ఈ విభాగానికి బలాన్ని సమకూరుస్తున్నాయి.

**తెలంగాణ పాస్టర్ల దర్శన వికేంద్రీకరణ:** మిషన్ దర్శనం పట్ల పాస్టర్లందరూ సమైక్య దర్శనాన్ని కలిగి ఉండి, సంఘాన్ని సన్నద్ధం చేయాలనే పిలుపు ఇవ్వడం జరిగింది. దేవుని హృదయస్పందనైనా మిషన్స్ పట్ల అనేకమందికి సరికొత్త అవగాహనను, లోతైన భాగస్వామ్యాన్ని అందించాలనే పిలుపును ఈ ప్రార్థనా సదస్సులో పొందారు.


ఈ ముఖ్యమైన ప్రార్థనా కూడికలలో తన విశ్వాసాన్ని చూపిన దేవుని ఎంతగానో ఘనపరుస్తున్నాము. మరియు "నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది". అన్న యేసుక్రీస్తు మాటలను బట్టి మనం మరింతగా సంతోషించవల సి ఉంది. ఎందుకంటే, మిషన్ ఫీల్డ్లలో ఎన్నో అవకాశాలు, మరెన్నో అవరోధాలు కూడా కనిపిస్తూ ఉన్నాయి.

ప్రియ స్నేహితులారా! ఎన్నో సవాళ్ళు ఎదురవుతున్న ఈ రోజుల్లో మీ ప్రార్థనలను ఎంతగానో అపేక్షిస్తున్నాం. దేశంలోని అనేక ప్రాంతాలలో మిషన్స్ పట్ల ద్వేషాలు పెచ్చుమీరుతున్నాయి మరియు మన సేవకులకు పరిమితులు, ఆంక్షలు, పరీక్షలు ఎదురవుతున్నాయి. సువార్త పరిచర్య చేస్తున్న మన ప్రియ మిషనరీ ఒకరిని ఖైదు చేయడం జరిగింది. అతని భద్రత, కాపుదల, విడుదల మరియు అతని కుటుంబ సంరక్షణ కోసమూ దేవుడు వారికి తన సుసంపూర్ణ శాంతి సమాధానాలు అనుగ్రహించునట్లు ప్రార్థించగలరు. ఉత్తర భారతదేశంలో ఉన్న మన ఫీల్డ్లలో నిరంతర, కఠిన బెదిరింపులు అవరోధాలు కొనసాగుతున్నాయి. దేవుడు మన బృందమంతటికీ ధైర్యాన్ని, కృప కాపుదలను, స్థిర విశ్వాసాన్ని అనుగ్రహించును గాక! ఇటువంటి ఒత్తిడితో కూడిన పరిస్థితులలో తమ కుటుంబాలతో సహా పరిచర్య చేస్తున్న మిషనరీలను కూడా మనం తప్పక జ్ఞాపకం చేసుకోవాలి. దేవుడు వారికి తన జ్ఞానాన్ని, ధైర్యమును అనుగ్రహించి, చిమ్మ చీకట్లో సైతం కాంతిపుంజాలుగా వారు వెలుగుందునట్లు వారి చుట్టూ ఆవరించి ఉండును గాక!

ప్రభువు మిషనులో



**విజయ్ ప్రసన్న ఐజక్**



# శ్రమలు, సాధారణ జీవితం ద్వారా దేవుని పరిపూర్ణ ప్రణాళికా నెరవేర్పు

## లేఖన దృక్కోణం

మనుష్య కుమారునిగా వచ్చి, సామాన్య జీవన సౌందర్యాన్ని మనందరికీ బయలుపరిచిన మన ప్రభువు రక్షకుడైన యేసుక్రీస్తు వారి మధురమైన నామంలో మీ అందరికీ శుభాలు తెలియజేస్తున్నాను.

ఈ అక్టోబర్ మాసంలో స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా బృంద మిషనరీలు భాగస్వాములు మరియు శ్రేయోభిలాషులు - మరి ముఖ్యంగా మిత్రుల మిషనరీ సమాచారం పాఠకులందరు ఎంతగానో సంతోషించే మౌళిక నియమావళియైన అతి **సామాన్య జీవనశైలిని** అధ్యయనం చేస్తూ, దాన్ని మన జీవితాలలో ప్రతిబింబింప చేసుకుందాం.

***అసలు ఇంతకీ ఈ అతిసామాన్య జీవనశైలి అంటే ఏమిటి?*** ఏమాత్రం ఆడంబరాలు లేని జీవనశైలిగా దీన్ని అభి వర్ణించవచ్చు. అంటే, మనకు ఏమాత్రం అవసరంలేని వాటి ఆర్జన, సముపార్జననూ వదలి, దేవుని సృష్టిలో మేలు కలయికగా సమ్మిళితమై, దేవుడు ఇచ్చిన వాటితో సంతుష్టి కలిగి ఉండటం. ఎఫ్ఎంపిబి వారమైన మనం, వ్యక్తిగతంగా సంస్థాగతంగా అతిముఖ్యమైన అవసరాలతోనే జీవించాలనే నిబద్ధతను కలిగి ఉన్నాం. అందుకు మనల్ని నడిపించే దైవ వాక్యం:

**"సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్పలాభసాధనమై యున్నది" (1 తిమోతి 6:6).**

దీన్ని అర్థం చేసుకోవడానికి, మనం లేఖనాల్లో అతి సామాన్య జీవితాన్ని జీవిస్తూ దేవుని ప్రణాళికను నెరవేర్చిన ముగ్గురి జీవితాలను - అలాగే నేటితరంలో అదే మార్గాన్ని అనుసరించిన మిషనరీల సాక్ష్యాల్ని కూడా కలిపి ధ్యానిద్దాం.

### దేవుడు ఏర్పరిచిన ప్రజల జీవితాన్ని మార్చిన నిరాడంబర జీవితం

రాజైన ఆహాబు ఇశ్రాయేలీయుల్ని లోతైన పాపంలోనికి నడిపించాడు. అతను యెజెబేలును వివాహం చేసుకున్నాడు, బయలును పూజించాడు, బలిపీఠాల్ని నిర్మించాడు, ప్రవక్తల ను సంహరించాడు (1 రాజులు 16:30-33, 18:4,13,19). దానితో ప్రజలు బయలును ఆరాధించాలా లేక యెహోవాను సేవించాలా- అనే సందిగ్ధంలో పడ్డారు (18:21).

ఆహాబు సీదోను రాజు కుమార్తెయైన యెజెబేలును వివాహం చేసుకోవడం మాత్రమేకాక తన భార్య తరపు దేవతయైన బయలును సేవించడం ప్రారంభించాడు. అతడు బయలును ఆరాధిస్తూ షోమ్రోనులో ఒక మందిరాన్ని నిర్మించి, అక్కడ ఒక బలిపీఠాన్ని కూడా కట్టించాడు (1 రాజులు 16:30-32). అంతమాత్రమే కాదు అతను అషేరా దేవతకు ఒక స్తంభాన్ని నిలిపి యెహోవాకు కోపం పుట్టించాడు (16:33). ఆ తరువాత దేశమంతా కరువుతో నిండి ఉన్నప్పుడు, అతను 450 మంది బయలు ప్రవక్తలను, 400 మంది అషేరా ప్రవక్తలను యెజె బేలు కొరకు పోషించాడు (18:19). అంతమాత్రమే కాదు, యెజెబేలు యెహోవా ప్రవక్తలనందరినీ చంపసాగింది (18:4,13). ఇటువంటి పరిస్థితులలో ఇశ్రాయేలీయులు, బయల

ను పూజించాలా లేక యెహోవాను అనుసరించాలా? అనే రెండు తలంపుల మధ్య తడబడుతూ వచ్చారు (18:21). ఇటువంటి ఆత్మీయ విపత్కర పరిస్థితుల్లో, దేవుడు ఏలియాను అత్యద్భుతంగా వినియోగించుకుని తన ప్రజల మధ్య ఆత్మీయ ఉజ్జీవాన్ని తీసుకొచ్చారు. ఏలియా అత్యద్భుత గొప్ప ప్రవక్త అని మనం ఎలా చెప్పగలం?

- ఆయన సారెపతు విధవరాలి దీన గృహంలో నివసించి, ఆమెతో వారి చిట్టచివరి భోజనాన్ని పంచుకుంటూ, దేవుని అత్యద్భుత అనుగ్రహానికి సాక్షిగా నిలిచాడు (17:8-16)
- అటు తరువాత, ఆ విధవరాలి కుమారుడు రోగియై చనిపోయినప్పుడు, పై అంతస్తులోని తన గదికి ఆ బాలుని శరీరాన్ని తీసుకువెళ్లి, అతని కోసం యెహోవాకు ఎంతగానో మొఱ్ఱపెట్టాడు, అప్పుడు దేవుడు అతన్ని సజీవంగా ఏలియాకు అప్పగించాడు. అంతకుముందు ఏలియాతో వాదించిన ఆ విధవరాలు, ఇప్పుడు నిజ దేవుని సేవకునికి సాక్షిగా నిలిచింది (17:17-24).
- ఆయన కెరీతు వాగు వద్ద జీవించాడు మరియు దేవుడు పంపిన కాకోలముల చేత పోషించబడ్డాడు (17:3-6)
- కరువు సంభవించిన కాలంలో దైవ ఆజ్ఞ మేరకు, అతను బీద విధవరాలు చేసిచ్చిన ఆహారాన్ని భుజించాడు, తద్వారా ఆ కుటుంబమంతా నశించిపోకుండా వారికి ఆహారాన్ని అందించినవాడయ్యాడు(17:8-16)
- ఆయన దైవిక అధికారాన్ని పొందినవాడై రాజులు, అధిపతుల సభా మందిరాలలో ధైర్యంగా నిలబడ్డాడు (18:7-8,19-20).
- ఆత్మీయ జీవితంలో రెండు తలంపుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఇశ్రాయేలు ప్రజలకు ఉజ్జీవ కారకుడైన ఏలియా జీవితం ఎంతో సాధారణమైంది. అలాగే నాశనం చెందిన తప్పుడు ప్రవక్తల జీవితం, నేటి పరిచారకులకు, పరిచర్యలకు, సంఘాలకు మాదిరిగా నిలుస్తుంది (1 రాజులు 18:37-40)

ఏలియా జీవించిన సాధారణ నిరాడంబర జీవితం, 100 మంది దైవ ప్రవక్తలను గుహలో దాచి పోషించిన ఒబద్యాకు (18:4) తన వద్ద ఉన్న అతి కొంచెమును దైవ సేవకునితో పంచుకున్న పేద విధవరాలికీ ప్రేరణ నిచ్చింది.

ఎఫ్ఎంపిబి చరిత్రలో **శ్రీ.పి.డి పాండియన్** గారూ ఇదే విధమైన ఆత్మను కలిగి జీవించారు. నలుగురు పిల్లలు, భార్య కలిగిన కుటుంబాన్ని అతి కొద్దిపాటి జీతంతో పోషించారు, తమ పిల్లలకు ఇతరులు వాడి వదిలేసిన దుస్తులను కొనేవారు. అంతమాత్రమే కాదు, ఎంతో విశ్వాసంతో 12 మంది మిషనరీల ను సైతం పోషించారు. దైవిక నిరాడంబరతకు వీరి జీవితం వెలుగొందే సాక్ష్యంగా నిలుస్తుంది.

## పరిసయ్యులను, యూదు సాంప్రదాయవాదులను మార్చిన సాధారణ జీవనశైలి.

క్రీస్తు పొందిన శ్రమలు, హింసలు, మరణం, పునరుత్థానం, ఆ తరువాత శిష్యులకు కనపడిన విధానం, విశ్వ రక్షణా ప్రణాళికను స్థిరపరిచాయి. క్రీస్తు ఆరోహణ, రక్షించబడిన వారిలో సరికొత్త ఐక్యతకు ఊపిరిలూదింది. పెంతెకోస్తు దినాన, అపోస్తులులు పరిశుద్ధాత్మతో నింపబడ్డారు మరియు తమ పూర్ణ హృదయంతో దేవుడు ఇచ్చిన గొప్ప ఆజ్ఞను నెరవేర్చడానికి సంసిద్ధమయ్యారు (అ. కా. 1:8)

క్రీస్తు పరిచర్యా మాదిరిని అనుసరిస్తూ (మత్తయి 4:23-24) ముఖ్య అపోస్తలులైన పేతురు, యోహానులు సువార్త ప్రకటించడానికి (అ.కా 2:13-42; 3:12-26; 4:8-13; 5:19-21; 10:27-48), సమస్యలను పరిష్కరిస్తూ పాపాల నుండి స్వేచ్ఛను అందించే వర్తమానాల్ని ఇస్తూ (అ.కా. 2:37-38) దురాత్మల నుండి నివారించలేని రోగాలకు స్వస్థతలిస్తూ (అ.కా. 3:6-8; 5:14-16; 9:32,34) మరియు చనిపోయిన వారిని సైతం బ్రతికించారు (అ.కా. 9:40-41).

తత్ఫలితంగా విశ్వాసులు దేవుని గొప్ప కార్యాలను బట్టి కృతజ్ఞత చూపారు. తమ ఆస్తిపాస్తులను అమ్మి, అపోస్తలుల పాదాలు చెంత పెట్టారు (అ.కా. 2:45; 4:34-37). ఇంతటి సమృద్ధికర ఆశీర్వాదాలు మధ్య సైతం, అపోస్తలులు నిడారంబర సాధారణ జీవితాలను జీవిస్తూ నేటికీ శక్తివంతమైన మాదిరులై నిలిచారు.

వీరి సాధారణ జీవనశైలిని మనం ఏవిధంగా గుర్తించవచ్చు లేక దాన్ని ఏవిధంగా కొలవవచ్చు? ఆ జీవనశైలికి ప్రమాణాలు ఏమిటి?

- స్వలాభేక్ష లేకుండా, అందరి మంచి కోరి జీవించడం – "వెండి బంగారాలు నా యొద్ద లేవు (అ.కా. 3:6)
- క్రీస్తేసే తమ సర్వసంపద అని భావించారు– "నాకు కలిగినదే నీ కిచ్చుచున్నాను; నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువు?" (అ.కా. 3:6)." ఈ క్రొత్త నిబంధనా వాక్యం, పాత నిబంధనలోని "నీ పాలు నీ స్వాస్థ్యము నేనే." (సంఖ్యా18:20) ని ప్రతిబింబిస్తుంది.
- అందిన కానుకలను వ్యక్తిగత సౌఖ్యాల వినియోగానికి నిరాకరించారు – విశ్వాసుల నుండి పొందిన ధనాన్ని వసతి

వగైరాలకు వినియోగించక, సహభాగస్వాముల ఇళ్లల్లో బస చేశారు మరియు తమను తాము యాత్రికులు, పరదేశులుగా చేసుకున్నారు (అ. కా. 1:13,4:23; 9:32-43; 10:25,48; 12:12; 1 పేతురు 1:2,17 )

- తమ వద్ద ఉన్న వనరుల్ని అందరి ఉపయోగార్థం పంచిపెట్టారు- అపోస్తలులు తమ పాదాల వద్ద ఉంచబడిన వస్తు, ధన సంపద, అవసరంలో ఉన్నవారికి ఆశీర్వాదకరంగా ఉపయోగించబడింది. దాన్ని వారు భవిష్యత్ అవసరాలు నిమిత్తం దాచిపెట్టడమో లేక నిల్వ ఉంచడమో చేయలేదు.
- ఆత్మతో నింపబడిన సరికొత్త సమాజాన్ని నిర్మించారు - ఇందుకై వారు మూడు ముఖ్యమైన గుణ లక్షణాలని నిర్దేశించారు.

- **నిష్కళంక సమాజం** (అ.కా. 2:37-42; 9:35,42; 10:43-48)
- **నిందారహిత సమాజం** - ఇందులోని వారందరికీ ఏ కొరతా ఉండదు (అ. కా. 2:44-45; 4:34-35)
- **దయాసహిత సమాజం** - ఇందులో ప్రతివారూ తమ వద్ద ఉన్న భౌతిక వనరుల్ని అవసరంలో ఉన్న ప్రతివారికీ అందిస్తారు మరియు యేసుక్రీస్తు నామంలో రోగులందరికీ స్వస్థత ఇవ్వబడుతుంది (అ.కా. 5:14-16; 9:38-41)

ఈ ప్రకారంగానే ఎఫ్ఎంపిబి వారి మిషనరీ పరిచర్య కూడా అనేక సమాజాలలో ఉజ్జీవం తీసుకొచ్చింది. అవి నిష్కళంకంగానూ, ఐక్యతతో దయాసహితంగానూ ఉంటూ అతి సామాన్య జీవనశైలిని ఆచరిస్తూ సాక్ష్యంగా నిలబడుతున్నాయి. వారు తమ వద్ద ఉన్న వనరుల్ని అందరికీ పంచుతూ, సజీవ బల్యార్పణలుగా నిలబడుతూ క్రీస్తులో ఒకరికి ఒకరు సహాయం అందించుకుంటూ జీవిస్తున్నారు.

ఎఫ్ఎంపిబి చరిత్రలో ఇలాంటి అనేక మాదిరి గల జీవితాలు ఉన్నాయి:

- ఎఫ్ఎంపిబి పథనిర్దేశక మిషనరీలైన శ్రీ హారిస్ హిల్టన్ గారు మరియు శ్రీ ఏశావు గార్ల కుటుంబం - వీరు ధర్మపురి, కృష్ణగిరి జిల్లాల పరిచర్యకై పునాదులు వేస్తూ, అతి సాధారణ జీవనశైలికి ఉదాహరణగా నిలిచారు.
- ఉత్తరప్రదేశ్లోని గోండు మిషను ఫీల్డ్ బైబిల్ శిక్షణా కేంద్రంగా ప్రారంభమై, ఆ తర్వాత కాలంలో మిషనరీ శిక్షణా కేంద్రంగాను విశ్వాసుల పిల్లలకు వసతి అందించే చిల్డ్రన్ హోం గాను విరాజిల్లుతోంది. ఇది డాక్టర్ గ్రేవీస్ గారి నిరాడంబర జీవనశైలికి సాక్షీభూతంగా నిలబడి ఉంది
- గుజరాత్ రాష్ట్ర కుక్నా, వర్లి సమాజాలు - జార్ఖండ్ రాష్ట్ర మాల్టో, సంతాలి ప్రజా సమూహాలు మరియు భారతదేశమంతటా విస్తరించి ఉన్న 300కు పైగా నవ ఉజ్జీవ సమాజాలు ఎఫ్ఎంపిబి వారి నిరాడంబర జీవనశైలి ద్వారా నిర్మించబడి చారిత్రాత్మక సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.

## పౌలు, బర్నబా - నిరాడంబర జీవనశైలులు అన్యుల జీవితాలను మార్చివేశాయి

అంతియొకు సంఘందూతలుగా పౌలు బర్నబా పరిచర్య చేస్తున్నప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు వారిని మిశ్రమ సంస్కృతుల మిషనరీలుగా పరిచర్యకై పిలిచాడు. అందుకు అంతియొకు వారు స్పందించి, వారికై ప్రార్థించి పంపించారు (అ. కా.13:1-4) వీరు యేసుక్రీస్తు వారి భౌతిక, పరిచర్యా జీవితాలను అనుసరిస్తూ- సువార్తను ప్రకటించారు (అ. కా. 13:5,14-43;14:1,21-22) మానవ సమస్యలను తీర్చారు. కుంటివారికి స్వస్థత అనుగ్రహించారు (అ.కా. 14:8-10). దురాత్మలను పారద్రోలారు (అ. కా. 16:16-18) రోగులను స్వస్థపరిచారు (అ. కా.19:11-12) చనిపోయిన వారిని సైతం లేపారు (అ.కా. 20:9-12)

అత్యద్భుతాలు చేసిన ఈ అపోసల్తులైన పౌలు బర్నబాల నిరాడంబర జీవనశైలి, నేటి ఆధునిక క్రైస్తవ ప్రపంచంలోనూ కీర్తించబడుతూ ఉంటుంది.

- ఇతరులపై భారం వేయక దేవుడు తనకు అనుగ్రహించిన మెళకువలని వినియోగించుకుంటూ సువార్తను ముందుకు తీసుకువెళ్లారు- పౌలు సబ్బాతు దినాలలో తనని తాను పరిచర్యకి ప్రతిష్టించుకుంటూ, మిగిలిన రోజుల్లో గుడారాలు కుట్టుకుంటూ తన పోషణ తాను చూసుకున్నాడు (అ.కా. 18:1-5; 1 కొరింథీ 9:18). ఒత్తిడిలు, హింసలూ పేట్రేగిపోతున్న నేటి పరిస్థితుల్లో క్రైస్తవ వృత్తి నిపుణులు నిరాడంబర జీవితాన్ని జీవించి, తమ దగ్గర ఉన్న వనరుల్ని మెళకువలను దైవ పరిచర్యకై వినియోగించాలి మరియు వ్యయానికి పరిమితులు విధించుకోవాలి. కొంతమంది దేవుని బిడ్డలు అత్యున్నత స్థాయి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ బాధితులు నిర్వహిస్తూ ఉంటారు. అయితే వారు, దేవుని ప్రణాళికను నెరవేర్చుటకై వివిధ సంస్కృతుల వారిని సువార్తతో చేరడానికై-ఎంతో నిరాడంబర జీవనశైలిని కలిగి ఉంటారు.
- శ్రమ, లేమియే నిరాడంబర జీవనశైలికి పరిశుద్ధ వ్యక్తీకరణల య్యాయి. శ్రమలను అనుభవించడానికి సిద్ధపడుతూ, సణగక, సంతృప్తికరమైన జీవితాన్ని జీవించిన పౌలు జీవితమే దైవిక నిరాడంబర జీవితానికి మాదిరి (ఫిలిప్పీ 4:11-14)

- అతి చిన్న సహాయానికి సైతం సంతుష్టి చెందిన పౌలు - తన సువార్తా సహకారాల నుండి పొందిన అతి చిన్న సహాయానికి సైతం కృతజ్ఞత కలిగి ఉన్నాడు (ఫిలిప్పీ 4:11-18). అది ఆయన జీవించిన అతి సామాన్య జీవనానికి మరొక ప్రతిబింబితా కోణంగా కనబడుతుంది.
- సామాజిక, ఆధ్యాత్మిక హోదా, అంతస్థుల తృణీకరణ- పౌలు క్రీస్తు కొరకు - తన వారసత్వాన్ని, హోదాను తాను పొందిన విజయాలను క్రీస్తు వెలుగులో నష్టంగా భావించాడు (ఫిలిప్పీ 3:4-7). అన్యులను, బీదవారిని క్రీస్తు కొరకు గెలవడం కోసం ఆయన చేసిన త్యాగభరిత సేవ, క్రియాపూర్వక జీవితం అతి సాధారణ జీవితానికి పరాకాష్టగా నిలుస్తుంది (గలతీ 2:7-10).

నేటి దినాల్లోనూ ఇలాంటి నిరాడంబర అతిసామాన్య జీవితాన్ని జీవించడానికి దేవుడు మనకు సహాయం చేయును గాక! విసర్జించబడిన వారి మధ్య జీవించిన ఏలియా, సాంప్రదాయవాదుల మధ్య జీవించిన అపోస్తులలు, అన్యుల మధ్య జీవించిన పౌలు బర్నబాల జీవితాలు మూడు విభిన్న నిరాడంబర జీవన ప్రమాణాలకు సాదృశ్యంగా నిలుస్తున్నాయి. మన భారతదేశ ఉజ్జీవానికై ఎంతో పాటుపడుతూ, మూల్యాన్ని చెల్లిస్తున్న మనమందరం ఇటువంటి నిరాడంబర సామాన్య జీవితానికి కట్టుబడి ఉందాం. సంకెళ్ళతో ఉన్న వారు స్వేచ్ఛ పొందడానికి, అణగారిన వారికి గౌరవ అభిమానాల ను అందించడానికి, రోగులకు క్రీస్తు నామములో స్వస్థత అందించడానికి మన తలాంతులను, మెళకువలను వినియోగి స్తూ, అతి సామాన్యమైన నిరాడంబరమైన జీవితాలను జీవించేందుకు కట్టుబడి ఉందాం!

ఆ విధంగా జీవించుటకు దేవుడు తన కృపను మనకు అను గ్రహించును గాక!

**రెవ ఎన్ ఆశీర్వాదం**

ఎఫ్ఎంపిబి విశ్రాంత మిషనరీ.

# బైబిల్ అనువాదం

## అల్పసంఖ్యాక భాషా సమూహాలకు

### భాషల పుట్టుక

లేఖనాల ప్రకారం, ఆదికాండం 11వ అధ్యాయం 1-9 వచనాలలో దేవుడు మానవులకు వివిధ భాషలు మాట్లాడే జ్ఞానాన్ని అనుగ్రహించారు. భాషా పండితులైతే, మానవులు ప్రకృతిలోని శబ్దాలను అనుకరిస్తూ చిన్న, సులువైన శబ్దాల నుండి విస్తృతమైన శబ్దాలు, ఉచ్ఛారణా వైవిధ్యత, పదాలు ఉపయోగించే స్థాయికి ఎదగడం ద్వారా, భాష పరిణతి చెందిందని భావిస్తారు. వీటితో పాటు అనేక ఇతర సిద్ధాంతాలు కూడా ఉన్నాయనుకోండి. అయితే, ధ్వని, పద నిర్మాణం, వ్యాకరణం, వ్యాఖ్య ప్రయోగం వంటి వాటిని సూక్ష్మంగా పరిశీలించినట్లయితే, నేటి ఆధునిక ప్రజా సమూహాల భాష కంటే ప్రాచీన ప్రజా సమూహాల లేక నిర్దిష్ట ప్రజా సమూహాల భాష ఎంతో సంక్లిష్టంగా, జటిలంగా కనబడుతుంది. ప్రకృతిలోని శబ్దాలను అనుకరిస్తూ వాటిని ప్రయోగపూర్వకంగా అభివృద్ధి చేసినప్పుడు, ఇటువంటి పద ప్రయోగాలు, వ్యాకరణం, వాక్య నిర్మాణాలు సాధ్యం కాదు అని చెప్పవచ్చు. కాబట్టి, లేఖనాలలో చెప్పిన వాక్యభాగాలు కట్టుకథలు కావనీ, అవి భాషల పుట్టుకను నిర్దిష్టరీతిలో చక్కగా వివరించాయని చెప్పవచ్చు. ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త, హేతువాదియైన నయోం చోమ్స్కీగారు, ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి వ్యక్తికీ విశ్వవ్యాప్త భాషలకు సంబంధించిన భాషా జ్ఞానం, వ్యాకరణ నియమాలను పొందిపుచ్చుకునే పుడతాడనీ,అందుకనే ప్రకృతిలోని ఇతర జీవజాలం కంటే మానవ భాష విలక్షణీయతను సంతరించుకుందని అన్నారు.

### భాషలలోని ఘన వైవిధ్యత

ఏవిధంగానైతే దేవుని సృష్టిలోని ప్రతీ మానవుని ముఖ కవళికలు, వేలిముద్రలు సృష్టిలోని వివిధ రకాల జంతు జీవ పశుపక్ష్యాదులలో వైవిధ్యాలు ఉన్నాయో, అలాగే విశ్వవ్యాప్తంగా కొన్ని వేల వైవిధ్య భాషలు ఉన్నాయని మనం తప్పక గుర్తుంచుకోవాలి. ప్రపంచంలోనే అత్యధిక భాషలు కలిగిన దేశం పపువా న్యూ గయానా. ఈ దేశంలో ఉన్న చిన్నా పెద్దా ప్రజా సమూహాల కారణంగా, ఇక్కడ సుమారు 850 భాషలు మాట్లాడబడతాయని ఒక అంచనా. ఆ తర్వాత 2వ స్థానంలో ఉన్న ఇండోనేషియాలో 714 భాషలు, 3వ స్థానంలో ఉన్న నైజీరియాలో 517 భాషలు మాట్లాడతారు. ఇక మన భారతదేశం 453 వైవిధ్య భాషలతో 4వ స్థానంలో నిలుస్తుంది. 2001 గణాంకాల ప్రకారం 356 భారతీయ భాషలు ప్రాచుర్యంలో ఉన్నాయనీ అందులో 22 భాషలు 8వ షెడ్యూల్లో చేర్చబడ్డాయనీ తెలుస్తోంది. గణాంకల్లో కేవలం 356 భాషలను మాత్రమే పరిగణలోకి తీసుకున్నారు. గణాంకాలలో, పదివేల మంది కంటే తక్కువ జనాభా వారు మాట్లాడే భాషలను ఈ లెక్కలోకి తీసుకోలేదు. అంటే, గిరిజన ప్రాంతాల్లోని చిన్న చిన్న ప్రజాసమూహాల వారు

మాట్లాడే భాషలను గణాంకాల్లో నుండి తొలగించారన్నమాట.1961 గణాంకాల ప్రకారం, భారతదేశంలో 1652 భాషలున్నాయని తెలుస్తుంది. వీటిలో అతి చిన్న గిరిజన ప్రజాసమూహాల వారి భాషలు, వివిధ యాసలను, ఒకే భాషలో ఉన్న తారతమ్యాల ప్రకారం వాటినీ భాషలుగా గుర్తించడం జరిగింది. అప్పటి సాంకేతిక పరిస్థితులు, ఒకే భాషను వివిధ ప్రాంతాల్లో వేర్వేరు పేర్లతో పిలవడాన్ని బట్టీ ఈ సంఖ్య వచ్చిందని చెప్పుకోవచ్చు. దేవుని సృష్టిలో ఉన్న ఇంతటి ఘన వైవిధ్యాన్ని బట్టే ఈ సృష్టి ఎంతో ఆసక్తికరంగానూ, రమణీయంగాను ఉంటుంది. ఇంకా చెప్పాలంటే, శాస్త్రవేత్తలు నేటికీ కొన్ని వందల పశుపక్షాదులను గుర్తించలేకపోతున్నారంటే దేవుని సృష్టిలోని వైవిధ్యత ఎంత గొప్పదో మనం అర్థం చేసుకోవచ్చు. అలాగే ఎప్పుడైనా ఏ జీవో లేక వృక్షజాతిలోని ఏ మొక్కో అంతరించిపోతోందంటే శాస్త్రవేత్తలు దాన్ని పరిరక్షణకై ఎన్నో గొప్ప చర్యలు తీసుకుంటారు. అలాగే అంతరించే భాష విషయంలో కూడా ఇటువంటి చర్యలే తీసుకోవాలి. ఎందుకంటే, భాషే ఆయా ప్రజా సమూహాలు వారి సామాజిక, చారిత్రక, సాంస్కృతిక జీవ-నానికి మూలాధారమై ఉంటుంది.

### అల్ప సంఖ్యాకులు మాట్లాడే భాష అంతరించిపోతుందనే వాదన

అల్ప సంఖ్యాకులు మాట్లాడే భాషలు అంతరించిపోతాయి కాబట్టి, ఆయా భాషల్లో జరిగే బైబిల్ అనువాదాలకు వ్యతిరేకమని చెప్పేవారి వాదనలు, అధిక సంఖ్యాకులు మాట్లాడే భాషకు సమర్థన తెలుపుతున్నట్లుగా ఉంటుంది. అయితే తమ సొంత భూముల ను, ప్రాంతాలను వదిలి భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన అతి చిన్న ప్రజా సమూహం వారు సైతం, తమ మాతృ భాషను, సంస్కృతి సంప్రదాయాలను వదిలిపెట్టడం లేదన్నది వాస్తవ సత్యం. భారతదేశ నేపథ్యంలో గత 100 సంవత్సరాల వాస్తవ గణాంకాల ను చూసుకున్నట్లయితే, ఆ ప్రజా సమూహం ఎంత చిన్నదైనప్పటికీ వారు మాట్లాడే భాష అంతరించిపోలేదు. ఇదంతా ఆయా ప్రజా సమూహాలు, ఆయా కుటుంబ సభ్యుల మధ్య ఉన్న సంబంధ బాంధవ్యాలు, సంస్కృతి సాంప్రదాయాల కొనసాగింపును అతి జాగ్రత్తగా కాపాడి రక్షించుకోవడం వలన మాత్రమే సాధ్యపడింది. కాబట్టి, భారతీయ నేపథ్యంలో భాషలు అంతరించిపోవడం అనేది వాస్తవ నియమ సిద్ధాంతాలకు దూరమైన అంశంగా కనబడుతుంది.

### మాతృభాష కు ద్వితీయ భాషలకు మధ్య-ప్రావీణ్యతా స్థాయిలు

ఎప్పుడైతే ఒక వ్యక్తి తన మాతృభాషను మాట్లాడుతూ ఎదుగుతాడో, అతనికి ఆ భాష పై పట్టు ఉండటంతో పాటు దానిలో అతనికి గొప్ప పటిమ, ప్రావీణ్యతలు అబ్బుతాయి. ఇవి బహుభాషా సమూహాలు వారు, ద్వితీయ భాషను నేర్చుకుని వాడుతున్నా ఆ ప్రావీ-ణ్యతలు కొరవడతాయి. హర్యాన రాష్ట్ర అక్షరాస్యత శాతం, చుట్టుపక్కల ఉన్న ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు ఎంతో ఎక్కువగా ఉంటుంది. హర్యాన ప్రజలు హర్యాన్వి భాషను మాట్లాడతారు. వారు భాషాపరంగా హర్యాణ్వీకి అతి దగ్గర సారూప్యత గల హిందీ భాషను సైతం మాట్లాడగలరు. అంటే, వీరికి ఆ ద్వితీయ భాష కూడా చాలా చక్కగా వచ్చు. హర్యాన రాష్ట్రంలో 30 సంవత్సరాల పాటు నివసించిన నేను, అక్కడి విద్యావంతుల సైతం మాతృభాషయైన హర్యాణ్వీ నే ఎక్కువగా మాట్లాడుతూ, అందులో ఉన్న పట్టును, ప్రావీణ్యాన్నీ ప్రదర్శిస్తూ, హిందీని అతి తక్కువగా మాట్లాడుతారు అని గ్రహించాను. అలాగే 11, 12 తరగతి విద్యార్థులు, తమ పాఠశాలలలో హిందీ నాటకాలు ప్రదర్శించవలసి వచ్చినప్పుడు తమ తమ డైలాగులను బట్టీ పట్టే చెప్తారు. అయితే, అదే తరగతి పిల్లలు హర్యాణ్వీ భాషలో నాటకాలు వేయాల్సినప్పుడు ఎంతో ఆత్మవిశ్వాసంతో, తమ మాతృభాషా ప్రావీణ్యాన్ని ప్రదర్శిస్తూ యధేచ్ఛగా మాట్లాడతారు, పెద్దగా బట్టీ పట్టరు. ఉత్తర ప్రత్యుత్తర లేక వృత్తి సంబంధిత కార్యక్రమాలలో ద్విభాష సూత్రం పనిచేస్తుందనీ, ప్రావీణ్యతతో మాట్లాడవలసి వచ్చినప్పుడు, స్పష్టమైన భావాలను వ్యక్తీకరించవలసి వచ్చినప్పుడు మరియు అర్థాలను మార్చివేయగల సూక్ష్మ పదాలను వినియోగించవలసి వచ్చినప్పుడు మాతృభాషయే అత్యున్నతమైన భాషగా పనికి వస్తుందని ఇది రుజువు చేస్తుంది.

### మాతృభాష కు ద్వితీయ భాషలకు మధ్య- ప్రభావానికి గురి చేసే అంశాలు

అల్పసంఖ్యాక ప్రజలకు ద్వితీయ భాషలో కూడా చక్కని ప్రవేశం ఉన్నప్పటికీ, మాతృభాషలోని ఇంపుదనం, భావావేశాల వ్యక్తీకరణకూ, ఈ ద్వితీయ భాష సరిసమానంగా కనపడదు. అపోస్తుల కార్యాలు 21 వ అధ్యాయంలో, పౌలు దేవాలయంలో పట్టబడినప్పుడు ఆ పట్టణమంతా పౌలుకు వ్యతిరేకంగా గలిబిలిగా ఉండెను. అపోస్తులుల కార్యాలు 22 వ అధ్యాయంలో పౌలు అక్కడికి చేరి వచ్చిన ప్రజా సమూహంతో హెబ్రీ భాషలో మాట్లాడడం మొదలుపెట్టాడు. అక్కడ ఉన్న ప్రజలందరికీ అర్థమయ్యే మరో భాషలో కూడా మాట్లాడి ఉండవచ్చు. ఎప్పుడైతే ఆయన వారి మాతృభాషలో మాట్లాడటం మొదలుపెట్టాడో, అప్పుడు పట్టణ సమూహమంతా నిశ్శబ్దమైపోయింది.

### గుర్తింపు నిచ్చే అంశం

మన దేశంలో ఉన్న ప్రజలకు - కుల, మత, ప్రాంత, వృత్తి, సాంస్కృతికలనే వివిధ గుర్తింపులు ఉంటాయి. ఒక వ్యక్తి మరొక వ్యక్తితో జతపరిచే అతిముఖ్యమైన విలక్షణమైన అంశం ఏదైనా ఉందంటే అది భాషా గుర్తింపు మాత్రమే. తమ మాతృభాషలో మాట్లాడే మరొక వ్యక్తి పక్కన ఉన్నప్పుడు ఆ వ్యక్తి తాను భద్రంగా ఉన్నట్లు భావిస్తాడు. ఇది మరి ముఖ్యంగా విదేశాల్లో లేక ఇతర రాష్ట్రాలలో

జీవించే వ్యక్తులలో కనపడుతూ ఉంటుంది. ఒకసారి నేను ఒక హర్యాన వ్యక్తిని, మీ - వస్త్ర ధారణ, దేహదారుఢ్యం, ప్రాంతం, చదువు, వంటి అనేక అంశాలలో మీరు గర్వంగా భావించే అంశాన్ని నిర్వచించమని అడిగినప్పుడు, అతడు ఏమాత్రం తడుముకోకుండా 'నా భాషే నా గుర్తింపు' అని అన్నాడు.

### బైబిల్ అనువాద పథక అనుక్రమం

గతంలో మిశ్రమ సంస్కృతుల పరిచర్యా మిషనరీలు, సభ్యులు బైబిల్ అనువాద ప్రక్రియకు పూనుకునేవారు. వారు బైబిల్ అనువాదం అవసరమనుకునే మైనారిటీ భాషను ఎంచుకుని, ఆ భాష మాట్లాడే ప్రదేశంలో నివసిస్తూ, అక్కడి భాష నేర్చుకుని, స్థానిక విశ్వాసిని అనువాద సహాయకుడిగా నియమించుకుని, బైబిల్ అనువాదం చేసేవారు. ఇక ఇప్పుడైతే మాతృభాష మాట్లాడే విశ్వాసికి తగిన శిక్షణనిస్తూ బైబిల్ అనువాదాన్ని చేయడం జరుగుతుంది. అలా చేయడం ద్వారా మిశ్రమ సంస్కృతుల అనువాదకుని అనువాదం కంటే ఈ అనువాదం మరింత వేగవంతంగానూ, మరింత సహజంగానూ జరుగుతుంది. బైబిలు అనువదించాలనుకునే భాషల ఎంపిక, ప్రక్రియలు మిశ్రమ సంస్కృతుల అనువాదుకుని విషయంలోనూ, మాతృభాషా అనువాదికుని విషయంలోనూ ఒకే విధంగా జరుగుతాయి.

### భాషా సంబంధిత సమాజ - సర్వేక్షణ

బైబిల్‌ని ఆయా భాషల్లోకి అనువాదం చేయాలని నిర్ణయించుకోవడానికి ముందు, ఆయా భాషా సమాజాల సర్వేక్షణ చేపట్టడంతుంది. ఈ సర్వేక్షణ ద్వారా ఆ భాష మాట్లాడే జనాభా ఎంతమంది ఉన్నారు, అక్కడి భౌగోళిక పరిస్థితులు ఎలా ఉన్నాయి, ఆ భాషలోని యాసలు మరియు ఆ భాషని సౌకర్యంగా, విస్తృతంగా ఎన్ని ప్రాంతాలలో మాట్లాడుతున్నారు మరియు ఆ భాషలోని యాసలు ఎంతమందికి అంగీకరయోగ్యంగా ఉన్నాయి మరియు ఆ యాసలు ఒకదానికి ఒకటి ఎంత విభిన్నంగా ఉన్నాయి మరియు ఆ భాష ఇంటి వాతావరణం లోనూ, సమాజంలోనూ, ధార్మిక వినియోగంలోనూ, పాఠ్యాంశాలలోనూ ఎంత విరివిగా ఉపయోగపడుతున్నాయి అనే అంశాలను కూలంకషంగా సర్వేక్షణ చేపడతారు. ఒకవేళ ఆ భాషలో అనువదించడానికి పూనుకుంటే, అది మిశ్రమ సంస్కృతిలో అనువాదకుని ద్వారా చేయించదలిస్తే అప్పుడు ఆ వ్యక్తికి 3 నెలల పాటు ప్రాథమిక శిక్షణను ఇవ్వబడుతుంది. అందులో- ఉచ్ఛారణ, పదప్రయోగాలను వ్యాకరణాలను మరియు భాష,యాసలలో వాడే వివిధ రకాల శబ్దాలను రికార్డు లేక నమోదు చేసే అనేక విషయాలలో తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది. అంతేకాక, వారికి ఆ భాషను క్రియాశీలకంగా ఉపయోగించగలిగే శిక్షణ కూడా ఇవ్వబడుతుంది. ఒకవేళ ఈ అనువాదాన్ని మాతృభాష మాట్లాడే వ్యక్తి ద్వారా చేయించదలిస్తే ఆ వ్యక్తికి కూడా ఉచ్ఛారణ, పదప్రయోగం, అచ్చులు, హల్లులను ఏవిధంగా ఉచ్ఛరించాలి వంటివాటిలో తర్ఫీదునివ్వడంతోపాటు వ్యాకరణ నియమాలతో పాటు అనువాద సూత్రాలకు సంబంధించిన ప్రాథమిక శిక్షణ కూడా ఇవ్వబడుతుంది.

### మొట్టమొదటి డ్రాఫ్టు లేక చిత్తుప్రతి

అసలు అనవాద ప్రక్రియ ప్రారంభించడానికి ముందు, అంటే, జరిగిన సర్వేక్షణలో క్రొత్త నిబంధనలో ఏ పుస్తకాన్ని అనువదించాలనే ఎంపిక, దాని చిత్తుప్రతి తయారీ ప్రారంభమవుతుంది. అంతకంటే ముందు బైబిల్ నేపథ్యానికి సంబంధించిన కరపత్రాలు, చిరు పుస్తకాలు, చిరు కథానికలు వంటి వాటి అనువాదం ప్రారంభమవుతుంది. ఉదాహరణకు బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా వారు వద్ద అనేక బైబిల్ సంబంధిత కథల పుస్తకాలు మరియు సంచికలు ఉంటాయి కదా! పరిశుద్ధ గ్రంథంలో ఎటువంటి విషయాలు దాగి ఉంటాయోనన్న విషయాల్ని ఇవి ముందుగానే రుచి చూపిస్తాయి. దానితో వీటిని అనువదించడం ఎంతో తేలికగా ఉంటుంది. కాబట్టి ముందుగా వీటి అనువాద కార్యక్రమం జరుగుతుంది. ఎంపిక చేయబడిన బైబిల్ పుస్తకాన్ని అనువదించడానికి ముందు, అంటే చిత్తుప్రతి తయారు చేయడానికి ముందే, అనువాదకుడు ఆ పుస్తక రచయిత ఏ అంశాన్ని ఏవిధంగా వ్యక్తపరుస్తున్నాడో అధ్యయనం చేయవలసి ఉంటుంది. దీన్ని వివరణలతో కూడిన వ్యాఖ్యాన అధ్యయనం (ఎక్సిజెటికల్ స్టడీ) అని అంటారు. ఇందుకోసం అనువాదకులు, బైబిల్ కామెంట్రీలను మరియు ఇతర అనువాద వనరులను ఉపయోగించుకోవలసి ఉంటుంది. గతంలో, ఇవి కేవలం గ్రంథాలయాలలోనో లేక ఏ కొద్దిమంది వ్యక్తులు వద్ద మాత్రమే లభించేవి. ఇప్పుడైతే ఇవి డిజిటల్ రూపంలో అందరికీ అందుబాటులోకి వచ్చాయి.

### మాతృభాష మాట్లాడే వారితో సరిచూచుట

అనువదించిన చిత్తుప్రతిలోని ప్రతీ వచనాన్నీ స్థానిక మాతృభాషా వ్యవహారికుని ద్వారా పరీక్షింపజేసి అవి సహజ, స్థానిక మాతృభాష పద ఉచ్ఛారణ, ఇతర నియమావళులకి అనుగుణంగా ఉన్నాయో లేదో అని మరియు పదాలు, వ్యాకరణాలను అతను చక్కగా అర్థం చేసుకోగలుగుతున్నాడో లేదో కూడా పరీక్షించడం జరుగుతుంది. ఈవిధంగా చేయడం ద్వారా అనువాదకుల వ్యాకరణ, భాషా ప్రయోగాలలో ఉన్న తప్పొప్పులను సరిచేసే అవకాశం కలుగుతుంది. ఈవిధంగా చేయడం ద్వారా ఆ అనువాదం మాతృభాష మాట్లాడేవారి సంస్కృతి, ఆచార వ్యవహారాలకు భిన్నమైనదిగాకాక అందరి ఆమోదానికి యోగ్యకరమవుతుంది. ఆవిధంగా తయారుచే-

యబడిన చిత్తుప్రతి, ఇతర వ్యాఖ్యానాలు మరియు స్థానిక భాషా వ్యవహారకుల సూచన, సలహాలకు అనుగుణంగా సరిదిద్దబడుతుంది. ఈ అనువాదం విధానం అంతా ఆ అనువాదం చేసిన వ్యక్తి –మాతృభాష అనువాదికుడైనా లేక మిశ్రమ సంస్కృతుల మిషనరీ అనువాదకుడైనా, ఈ పరీక్షా విధానం ద్వారా వెళ్లవలసిందే. ఈ చిత్తుప్రతిని పరీక్షించే మాతృభాషా వ్యవహారకుడు ఆ అనువాదంలోని ఏ భాగాన్నీ లేక చిత్తుప్రతిలోని ఏ భాగ తయారీలోనూ భాగస్వామి కాని వాడై ఉంటాడు.

## సరిదిద్దబడిన చిత్తుప్రతి (డ్రాఫ్టు) పునరానువాదం

ఈవిధంగా తయారైన డ్రాఫ్టు అనువాదాన్ని అనువాద నిపుణులు తిరిగి తనకు తెలిసిన ఇంగ్లీషు లేక మరో ఇతర భాషలోనికో ఒకొక్క పదంగా తిరిగి అనువదించవలసి ఉంటుంది. ఈ ప్రక్రియలో పాల్గొనే అనువాద నిపుణుడు, అనువదించబడిన బైబిల్ అనువాదం పై ఏమాత్రం అవగాహన లేనివాడై ఉండేటట్లు చూసుకుంటారు. అలాగే, ఆ అనువాద నిపుణుడు స్థానిక మాతృభాషా వ్యవహారికుని సమక్షంలో ఇటువంటి అనువాదం చేసినప్పుడు, ఆ నిపుణుడి సమక్షంలో ఉండే స్థానిక భాషా వ్యవహారకుడు బైబిల్ అనువాదంలో ఎటువంటి పాత్రా లేనివాడై ఉంటాడు.

## నిపుణుల దిద్దుబాటు

ఇటువంటి పునరనువాదం జరిగే సందర్భాలలో, అనువాద నిపుణుడు తాను గమనించిన అనేక లోటుపాట్లను లేక తన సూచనలు, సలహాలను, ప్రశ్నలను – ముఖాముఖిగానో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారానో , ఫోన్ ద్వారానో లేక ఆన్లైన్ విధానాల ద్వారానో వెలిబుచ్చి, తన సందేహాలను నివృత్తి చేసుకుంటాడు. ఇటువంటి సందర్భాలలో వాస్తవ అనువాదికుడు, ఆ నిపుణుల సలహాలను స్వీకరించవచ్చు లేక తాను చేసిన అనువాదానికి సంబంధించిన పద వివరణను లేక స్థానిక మాతృభాషలోని అంశాలను ప్రస్తావించి వాటికి తగిన వివరణలను ఇవ్వవచ్చు. వాస్తవ అనువాదకుడు ఇచ్చిన సమాధానాలకు అనువాద నిపుణుడు సంతృప్తి చెందినప్పుడు మాత్రమే ముద్రణకు ఆమోదం ఇవ్వబడుతుంది. అటు తరువాత, వాస్తవ అనువాదకుడు నిపుణుల పర్యవేక్షణలో చిత్తుప్రతిని అవసరమైన విధానంలో మెరుగుపరుస్తూ, అనువాద ప్రతికి తుదిరూపు తీసుకువస్తాడు.

## ముద్రణ మరియు ప్రచురణ

అనువాద ప్రతిలోని ముఖ్య పదాలైన– "కృప, పశ్చాత్తాపం, ప్రాయశ్చిత్తం, రక్షణ అపోస్తులులు" వంటి అనేక పదాల అనువాదాన్నీ, వాటి అక్షర గుణాకారాలను ప్రత్యేకంగా సరిచూసిన తర్వాతే చిట్టచివరి అనువాద ప్రతి ముద్రణకు పంపబడుతుంది. ఆ తర్వాత ముద్రించబడిన ప్రతిని రెండు మూడు సార్లు తప్పొప్పులుకై సరిచూడటం జరుగుతుంది. అప్పుడు మాత్రమే బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా వంటి పలు ప్రచురణ సంస్థలు అనువాద ప్రతిని ఆమోదించి ముద్రిస్తాయి.

## పంపిణీ మరియు వినియోగానికై ప్రోత్సాహం

ఆవిధంగా ముద్రించబడిన లేఖన భాగాలను మాతృభాష మాట్లాడే సంఘాలు, విశ్వాసులకూ పంపిణీ చేసి, వారు దాన్ని క్రమంగా వినియోగించేటట్లు ప్రోత్సహించాలి. ఈ ప్రక్రియ తర్వాత, మాతృభాష మాట్లాడే ప్రజాసమూహాలలో అక్షరాస్యతా శాతం తక్కువగా ఉంటే, వారికి వయోజన విద్యా కార్యక్రమాలు నిర్వహించి వారికి విద్యాభ్యాసాన్ని కూడా అందించవలసి వస్తుంది. అనువాదబృందం వారు ఇటువంటి ప్రోత్సాహక కార్యక్రమాలను నిర్వహించలేరు కాబట్టి, సంఘాలు స్థాపించే మిషనరీ బృందాలు మరియు ఇతర సంఘాల వారితో జత కలిసి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అవసరమవుతాయి.

## బహు మాధ్యమ రూపకాలలో (మల్టీమీడియా ఫార్మాట్లలో) అనువాద బైబిళ్ళ నమోదు

స్మార్టుఫోన్ల వినియోగం విస్తృతంగా ఉన్న నేటి ప్రపంచంలో, ముద్రిత లేఖన భాగాలతో పాటు ఆడియో – వీడియో రూపాలలో కూడా అనువాద బైబిళ్ళను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోంది. తద్వారా ఆయా భాషలు మాట్లాడే ప్రజలు వీటిని విరివిగా చదవడం, వినడం లేక చూడడానికి అవకాశం కలుగుతుంది.

## స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా బృందం వారి అనువాద ప్రక్రియలు

మన సంస్థ ద్వారా ఇప్పటికే 14 భాషల్లో బైబిల్ అనువాదం జరిగింది. 10 భాషల్లోకి కొత్త నిబంధన అనువదించబడింది. సంపూర్ణ బైబిల్ని ఒక భాషలోకి అనువదించడం జరిగింది. ఆడియో బైబిల్ను 5 భాషల్లోకి అందేబాటులోకి తీసుకువచ్చాం. మత్తయి సువార్తను కురుక్స్ భాషలో వీడియో రూపంలో అందించడం జరిగింది. మరొక 20 భారతీయ భాషల్లోకి బైబిల్ అనువాదం చేయాలనే దర్శనాన్ని కలిగి అందుకై అధ్యయనాలు ప్రారంభించాం.

**రెవ. సుదర్శన్ థామస్ జయరాజ్**

# మన సంస్థలోని బైబిల్ అనువాదకులు

| | మిషనరీలు | భాష |
|---|---|---|
| 1. | డాక్టర్ రెవ.జార్జ్ ఎడ్వర్డ్ & శ్రీమతి ప్రమీల | మాల్టో |
| 2. | శ్రీ క్రిష్టఫర్ థామస్ & శ్రీమతి వసంత వేంబు | చౌదరి |
| 3. | రెవ.రాజేంద్రన్ | వసావి |
| 4. | శ్రీమతి. దేబోరాళ్ & విజయరాణి | వసావి |
| 5. | రెవ సుదర్శన్ థామస్ & శ్రీమతి లిడియా | హర్యాన్వి |
| 6. | రెవ సునీల్ మ్యాథ్యూ & శ్రీమతి మాయ | దుంగ్రి భిలి |
| 7. | డాక్టర్ రెవ అబ్రహాం & శ్రీమతి హేమలత | వర్లి |
| 8. | శ్రీమతి జేన్ ఇమ్మానుయేల్ | పవ్రి |
| 9. | రెవ థామస్ ఆర్ & శ్రీమతి రెజీని. పి | కురుక్స్ |

## బైబిల్ అనువాద పరిచర్య ప్రార్థనాంశాలు

1. క్రొత్త నిబంధనను 4 భాషల్లోనికి, పాత నిబంధనలను 8 భాషల్లోనికి అనువాదం చేస్తున్న మన మిషనరీలకు, దేవుడు అత్యద్భుత భాషా నైపుణ్యాలను, మంచి ఆరోగ్యాన్నీ అనుగ్రహించుటకు
2. దేవుడు మన మిషనరీలకూ వారి సహాయకులకూ అనువాదంలో – తగిన, సరియైన పదాలు వినియోగించే ప్రత్యేక జ్ఞానాన్ని అనుగ్రహించుటకు.
3. చేస్తున్న అనువాద కార్యక్రమాలకు అవరోధాలు ఎదురవకుండా ఉండునట్లు మరియు ఆ అనువాదాలన్నీ చక్కగా, త్వరగా, సమయానికి పూర్తి అవుటకు.
4. అనువదించిన బైబిల్ భాగాలను సరిచూచి, మార్పు చేర్పులు సూచించే బృందానికి దేవుడు తన దైవిక జ్ఞానాన్ని అనుగ్రహించుటకు.
5. అనువదించిన బైబిళ్ళను పొందిన ఆయా భాషలు వారు, తృష్ణతో వాటిని చదివి లోతైన విశ్వాసం, ఆత్మీయాభివృద్ధి కలిగి జీవించుటకు.
6. తక్షణమే 6 భాషల్లోకి బైబిల్ అనువాదం జరగవలసి ఉన్నందున, దేవుని సహాయం కొరకు వేడుకొనండి.
7. ఠాకూర్ భాషలోనికి బైబిల్ అనువాదం చేసేందుకు నిబద్ధత కలిగిన మిషనరీలను దేవుడే లేపుటకు ప్రార్థించగలరు
8. చివరగా, ఆయా భాషలు మాట్లాడే ప్రతీ భారతీయుని చేతిలో వారి వారి మాతృభాషా దైవ వాక్యం ఉండునట్లు, తద్వారా వారి జీవితాలు మారునట్లు ప్రార్థించగలరు.

**రెవ. ఆర్. థామస్, సెక్రెటరీ, బైబిల్ అనువాదం**

# మిషన్ ఫోకస్

# బలోదా బజార్

## ఛత్తీస్‌ఘర్



రెవ. రామేశ్వర్ దయాల్ & మధుకళ

ఛత్తీస్‌ఘర్ రాష్ట్రం, అనేక రాష్ట్రాలను సరిహద్దులుగా కలిగి ఉండే మధ్యభారత రాష్ట్రం. దీని రాజధాని రాయపూర్. సుమారుగా 3 కోట్ల జనాభా కలిగిన ఈ రాష్ట్రంలో 35 జిల్లాలు ఉన్నాయి. విస్తీర్ణపరంగా ఇది భారతదేశంలోనే 9వ అతిపెద్ద రాష్ట్రం. గతంలో ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భూ భాగంగా ఉండేది. అయితే, 2000 నవంబర్ 1 వ తారీఖున ఛత్తీస్‌ఘర్ రాష్ట్ర హోదా పొందింది.

ఆటవిక, ఇంధన వనరులు అత్యధిక శాతంలో ఉన్న ఈ రాష్ట్రం, భారతదేశ బొగ్గు ఉత్పత్తుల్లో 3వ స్థానంలో నిలిచి ఉంటుంది. అలాగే మన దేశానికి ఉక్కు మరియు విద్యుత్ శక్తి సరఫరాలోనూ ముందు ఉంటుంది. భారతదేశంలోనే 3వ అతి పెద్ద అటవీ విస్తీర్ణత కలిగిన రాష్ట్రం ఛత్తీస్‌ఘర్. కాబట్టే, ఈ రాష్ట్రంలో షెడ్యూలు తెగల వారి జనాభా అత్యధిక శాతంగా ఉంటుంది. ఈ రాష్ట్రంలో, ఉత్తరాన దక్షిణాన ఎత్తైన కొండలు ఉంటాయి, మధ్య భూభాగమంతా సారవంతమైన విశాల మైదానాలు నెలకొని ఉంటాయి. ఛత్తీస్‌ఘర్- ఘనమైన సంస్కృతి, పురాతన సంగీత, హస్త కళలకు నెలవుగా ఉంటుంది. చత్తీస్‌ఘర్ - సాంప్రదాయ, దర్శనీయ దేవాలయ స్థలాలతో పాటు, విశేష వన్యప్రాణి దర్శనీయ స్థలాలు, గుహలు, పురాతన కట్టడాలు, జలపాతాలకు కూడా ప్రఖ్యాతిగాంచింది.

**బలోదా బజార్ జిల్లా:** ఛత్తీస్‌ఘర్ రాష్ట్ర బలోదా బజార్, ఒక జిల్లాగా మున్సిపాలిటీగానూ విలసిల్లుతూ ఉంది. ఇక్కడ అత్యధిక శాతంలో సిమెంటు తయారీ కర్మాగారాలు ఉన్నాయి. సిమెంటుతో పాటు ధాన్యం, విద్యుదుత్పత్తి, ఇత్తడి, చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తులూ ఎగుమతి అవుతాయి. ఇక్కడి వారు హిందీ, ఛత్తీస్‌ఘరి అనే రెండు అధికార భాషలు మాట్లాడుతూ ఉంటారు. ఈ జిల్లాలో - సత్నామి, సాహు, కేవత్, మెహర్, వర్మ ప్రజా సమూహాలకు చెందిన ప్రజలు జీవిస్తూ ఉంటారు. వీరందరూ ఈ ప్రాంత ముఖ్య ఆహార ఉత్పత్తులైన గోధుమలు, జొన్న, మొక్కజొన్నల వంటి ఆహార పదార్థాలను పండిస్తూ వ్యవసాయాన్నే ముఖ్య వృత్తిగా కలిగి ఉన్నారు. ఈ ప్రాంతంలో అత్యధిక శాతం మంది హైందవ విశ్వాసాన్ని కలిగి ఉన్నారు. ఇక్కడి సప్నామి ప్రజా సమూహంలోని ఎక్కువ శాతం మంది బాబా గురుఘసీ దాస్ గారి పై భక్తి విశ్వాసాలు కలిగి ఉంటారు. కొద్దిపాటి జనాభా ఇస్లాం, సిక్కు, క్రైస్తవ మత విశ్వాసాలను కూడా కలిగి ఉన్నారు.

**బలోదా బజార్ లో ఎఫ్ఎంపిబి పరిచర్య:** రెవ రామేశ్వర్ దయాళ్ గారి నాయకత్వంలో, బలోదా బజార్ స్నేహితుల సావార్తిక ప్రార్థనా బృంద పరిచర్య 2022 ఫిబ్రవరి 15వ తారీఖున ప్రారంభమైంది. సత్నామీ ప్రజా సమూహానికి వారిని దృష్టిలో ఉంచుకుని మన మిషనరీలు ఈ ప్రాంతాన్ని చేరుకోవడం జరిగింది. దళిత వ్యవసాయ కూలీయైన గురు ఘసీ దాస్ గారు, సమాజంలో తమ కొరకు ధార్మిక, సామాజిక గుర్తింపును అందించడం కోసం సత్నాం పంత్ ని 1820లో స్థాపించడం జరిగింది. ఆయన సామాజిక న్యాయం, నైతికత, ఆహార క్రమశిక్షణ, ఏక దైవ విశ్వాసం - "సత్నాం" (సత్య నామధారుడు) లను ప్రచారం చేసేవారు. ఘసీదాస్ గారి జన్మస్థలమైన గిరౌద్ పురి ధామ్, సత్నామీయులకు ముఖ్య దర్శనీయ స్థలం. సత్నామీయుల ధార్మిక గుర్తైన 77 మీటర్ల ఎత్తైన జయత్ ఖంభ్ (విజయ స్థూపం) ఇక్కడి విశేష ఆకర్షణ. ఈ ప్రాంతాన్ని తపోభూమి అని కూడా పిలుస్తారు. ఇక్కడ చరణ్ కుండ్ అని పిలవబడే ఒక పవిత్ర సరస్సు ఉంటుంది. ఇక్కడే సత్నామీయుల వార్షిక గిరౌండ్ పురి మేళా నిర్వహించబడుతుంది.

**సువార్త కు సవాళ్లు:** సత్నామీ ప్రజా సమూహంలో ఉన్న- మద్యపాన బానిసత్వం, బాల్యవివాహాలు, అత్యధిక స్థాయిలో ఉండే విడాకులు, అనేకమంది గురువుల యాత్రా ఉద్యమాలు ఇక్కడి సువార్త పరిచర్య కు ముఖ్యమైన సవాళ్లుగా నిలుస్తున్నాయి.

అయినప్పటికీ, దేవుడు తన శక్తిని- కృపలను అనుగ్రహిస్తూనే ఉన్నారు. మన వారి ప్రార్థన ద్వారా కోవిడ్ -19 నుండి స్వస్థత పొందిన శ్రీ నరేష్ కుమార్, అతని భార్య సుక్రిత లే ఇక్కడి మొట్టమొదటి విశ్వాసులు. ఈ మధ్యకాలంలో- బతేల్బార్, విశ్రాంపూర్, గణేష్ పూర్ లలో ఉన్న విశ్వాసులకు మరణ హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. అయితే, దేవుడు చొరవ తీసుకుని వారికి పోలీసు భద్రతను అనుగ్రహించి వారిని జీవింపజేస్తున్నారు.

**ప్రార్థనాంశాలు:** ◆ దేవుడు, సువార్తకై అనేక క్రొత్త ద్వారాలను తెరచునట్లు, తద్వారా సత్నామీ ల హృదయాలు సత్యాన్ని అంగీకరించగలుగుటకు. ◆ విశ్వాసులందరూ బలమైన వాక్యం ద్వారా విశ్వాసంలో బలపడి, స్థిరపడగలుగుటకు. ◆ ప్రతి విశ్వాసి క్రీస్తు సాక్షిగా జీవిస్తూ, సువార్తను మోసుకెళ్ళుటకు. ◆ సువార్త అవరోధకుల హృదయాలన్నీ క్రీస్తు ప్రేమతో స్పృశించబడి, ఆయనను అంగీకరించుటకు. ◆ గొప్ప ఆత్మీయ వెలిగింపు కలిగి, సత్నామీయులందరూ గొప్ప సంఖ్యలో క్రీస్తు వైపు తిరుగుటకు. ◆ మన మిషనరీ దంపతులైన రెవ. రామేశ్వర్ దయాళ్ మరియు శ్రీమతి మధుకళ దంపతులు మరియు వారి పిల్లలు క్రీస్తులో బలపడుటకు, వారి భద్రత, కాపుదల కొరకు. ◆ మన పరిచర్యకు సహాయ సహకారాలు అందిస్తున్న వారందరూ ఆశీర్వదించబడుటకు మరియు తమ స్వంత ప్రజా సమూహంలో క్రీస్తు సువార్తను అందించే అనేకమందిని దేవుడు ఏర్పరచుకొనుటకు.

# ఐఎంఏ వారిచే జాతీయ నాయకుల సమాలోచన



Larger impact through missions:
Planning time with General Secretary, FMPB &
General Secretary, Vishwavani



Larger impact through missions:
Planning time with General Secretary, FMPB, General Secretary, UESI,
General Secretary, IEM on the sidelines of IMA meeting, Hyderabad

2025 ఆగస్టు నెలలో, ఇండియా మిషన్స్ అసోసియేషన్ (ఐఎంఏ- భారత మిషన్ సమాఖ్య) వారిచే హైదరాబాద్‌లో నిర్వహించబడిన జాతీయ నాయకుల సమాలోచనలో వాక్యమందించే అవకాశం నాకు అనుగ్రహించబడింది. "మెయింటెనెన్స్ మోడ్ టూ మిషన్స్ మోడ్ "(నిర్వహణా వైఖరి నుండి మిషన్ వైఖరి వైపు)" అనే అంశంపై మాట్లాడి, మిషన్ పరిచర్యలో ముందుకు కొనసాగుతున్న నాయకులకు సవాళ్లు అందించడానికి దేవుడు నాకు కృప చూపారు. "రిఫార్మ్- రివైవ్ - రివెట్ "(సంస్కరణ- పునర్జీవం- జోడించడం) లను ప్రధాన అంశంగా చేసుకున్న ఈ సమాలోచనా కార్యక్రమానికి, భారతదేశంలోని వివిధ మిషన్‌లకు చెందిన 250 మంది నాయకులు పాల్గొన్నారు. వీరందరూ క్రైస్తవ మిషన్‌లు మరియు దైవరాజ్య సంస్కృతిలో, ఉన్నత ప్రమాణాలు తీసుకురావాలనే అంశంపై కృషి చేయడానికి దృష్టి సారించారు. ఈ సమాలోచనకు విచ్చేసిన యుఇఎస్ఐ, ఐఈఎం, విశ్వవాణి, జిఈఎం, స్క్రిప్చర్ యూనియన్ వంటి మిషన్ సంస్థల ప్రధాన కార్యదర్శులను విడిగా కలిసి, మిషన్ ద్వారా మరింత గొప్పదైన ప్రభావం అనే అంశంపై ముచ్చటించాను. రానున్న రోజుల్లో, ఎఫ్ఎంపిబి ఈ పెద్ద మిషన్ సంస్థలతో కలిసి పరిచర్యలో ముందుకు కొనసాగిబోతోంది. భారతదేశంపై మరింత గొప్ప ప్రభావం చూపే విధంగా, మిషన్ల నాయకులైన మేమందరమూ కలిసి ఐక్యంగా పనిచేయాలనే ఆలోచనను దేవుడు అనుగ్రహించారు. అలాగే మిషన్ పరిచర్యలన్నిటిలో సరైన, వ్యూహాత్మకమైన దైవిక విలువలను పెంపొందించే అంశాలను వృద్ధి చేయాలనే విషయంలో కూడా దేవుడు మమ్మల్నందరినీ ముందుకు నడిపిస్తున్నారు. వివిధ మిషన్లకు చెందిన జాతీయ నాయకులతో కూడిన జాతీయ మిషన్ సమాలోచన (నేషనల్ మిషన్స్ కన్సల్టేషన్) ను ఏర్పరచాలని ప్రణాళీకరిస్తుండగా మీ అందరి ప్రార్థన, భాగస్వామ్యాలను ఆశిస్తున్నాం. మన సమాజాలలో, దేశంలో మార్పు రావాలంటే మిషన్లను తప్పక ప్రయత్నించాలి. ఎందుకంటే మిషనులే ప్రేమ దయలను తీసుకువస్తాయి. మిషన్స్ అభివృద్ధిని తీసుకుస్తాయి, మిషన్స్ సంతోషానందాలను, నిరీక్షణను తీసుకువస్తాయి.

– **జాన్ సామ్యూల్**, అధ్యక్షులు ఎఫ్ఎంపిబి

## మిషనరీ ప్రతిష్ఠాపనా కూడిక

2025 జూలై 24 వ తారీఖున ఢిల్లీ ఎన్‌సిఆర్ లోని తడౌ క్రిస్టియన్ ఫెలోషిప్ నందు ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ఘాతంపూర్ మిషన్ ఫీల్డ్‌కు చెందిన మిషనరీని, పాస్టర్ రెవ తంగ సింగ్సాంగ్ గారు మరియు సంఘ పెద్దలు దైవ మహిమార్థం ప్రతిష్టించారు. తమ సంఘం నుండి ఎఫ్ఎంపిబి మిషనరీకి దాతృత్వం వహించడానికి ముందుకు వచ్చి, తమ వారి ప్రార్ధనాసహకారాలను సంఘమంతటికీ వందనాలు. అట్టి కృపకై దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాం.

– **రెవ ఎక్టో ఛోఫీ**, ప్రాదేశిక కార్యదర్శి ఉత్తర మొబిలైజేషన్ జోన్

# మిషనరీ ప్రతిష్ఠాపనా కూడిక

## ఉల్లంపర్రు, పాలకొల్లు



2025 ఆగస్టు 17వ తారీఖు, ఆదివారం రోజున, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశ్చిమ గోదావరి జిల్లా, ఉల్లంపర్రులోని గాస్పల్ ప్రేయర్ హౌస్ నందు మిషనరీ ప్రతిష్ఠాపనా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కూడికను రెవ. యం కరుణాకరన్ గారు, శ్రీమతి హెప్సిబా కరుణాకరన్ గార్లు నిర్వహించగా, దీనికి మిషనరీ దాతృత్వకర్తలు కూడా హాజరయ్యారు. అంతేకాదు, ఈ ప్రతిష్ఠాపనా కార్యక్రమానికి మన ప్రధాన కార్యదర్శి గారైన రెవ.విజయ ప్రసన్న ఐజాక్ గారు, శ్రీమతి అర్పుతం సెల్వి గారు, ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ప్రాదేశిక కార్యదర్శి గారైన రెవ. ఆర్ జె బి వి ప్రసాద్ గారు, పశ్చిమగోదావరి జిల్లా మొబిలైజేషన్ కార్యదర్శి దంపతులైన రెవ ప్రశాంత్ మీసాల గారు మరియు శ్రీమతి రూప కుమ్మరి గార్లు విచ్చేశారు. జమ్ము, జార్ఖండ్ లలో పరిచర్య చేస్తున్న మిషనరీలు తమ శక్తివంతమైన సాక్ష్యాల్ని పంచుకుని సంఘాన్ని ఎంతో ప్రేరేపించారు. ఈ ఇద్దరు మిషనరీల ప్రతిష్ఠాపనా ప్రార్థనను శ్రీమతి - శ్రీ రెవ కరుణకుమార్ గార్లు చేయగా, రెవ విజయ ప్రసన్న ఐజక్ గారు అందించిన శక్తివంతమైన సందేశం విశ్వాసులను ఎంతో బలపరిచింది. కూడివచ్చిన సంఘం- కృతజ్ఞతా స్తుతులతో ఘనంగా దేవుని ఆరాధించడం ద్వారా ఈ ప్రార్థనా కూడిక మరపురాని, ఆశీర్వాదకర కూడికగా మారిపోయింది

– **రెవ ప్రశాంత్ మీసాల & శ్రీమతి రూప కుమ్మరి**, పశ్చిమగోదావరి జిల్లా మొబిలైజేషన్ కార్యదర్శి

# మిషనరీ ప్రతిష్ఠాపనా కూడిక



నర్సాపూర్ లోని జిడిఎం అసెంబ్లీ నందు ఆదివారం నాటి ఆరాధనలో వర్తమానం అందించిన రెవ నాథన్ కుమార్ బేబర్త మరియు శ్రీమతి నిరుపమా కోస్లా గార్లు, విశ్వాసులందరూ క్రీస్తులో స్థిరంగా నిలబడి, దేవుని మిషన్ పట్ల నిబద్ధులై ఉండాలని అందించిన వర్తమానాలు చేరి వచ్చిన సంఘస్తులందరికీ ఆశీర్వాదాభిషేకాలను అందించాయి. పాస్టర్ కే ఫ్రాన్సిస్ పాల్ గారు ఆరాధనను నడిపించగా మందిరమంతా కృతజ్ఞతాస్తుతులతో నిండిపోయింది. ఎర్రంశెట్టివారి పాలెంలోని బేతేలు ప్రార్థన మందిరం మరియు అక్కన్నవారితోట శాఖలలో పరిచర్య చేసే పాస్టర్ కే ఫ్రాన్సిస్ పాల్ గారు, డాక్టర్ శ్రీమతి షరిత గార్లు అస్సాం మిషనరీలను దైవపరిచర్యకై ప్రతిష్టించారు. ఆ మిషనరీ దంపతులు మిషన్ ఫీల్డ్‌లలో తాము ఎదుర్కొంటున్న సవాళ్లను, తాము పొందిన విజయాలను సాక్ష్యాలుగా పంచుకోగా, కూడివచ్చిన విశ్వాసులందరిని అవి ఎంతగానో పులకొల్పాయి మరియు వారందరూ ఈ మిషనరీల కోసం, మిషన్స్ కోసం తమ ప్రార్థనలు ఇతర సహాయ సహకారాలను అందించారు. పశ్చిమ గోదావరి జిల్లా మొబిలైజేషన్ కార్యదర్శి గారైన రెవ ప్రశాంత్ మీసాల మరియు శ్రీమతి రూప కుమ్మరి సమక్షంలో నిర్వహించబడిన ఈ ప్రతిష్టాపన ప్రార్థనా కూడిక ఎంతో ఆశీర్వాదకరంగా సాగింది. ఈ సందర్భంగా వారు అందించిన దైవ వర్తమానం దేవునిలో లోతైన విశ్వాసాన్ని కలిగి ఉండి, బలమైన సహవాసంతో పాటు దేవుని మిషన్ పట్ల నిబద్ధత కలిగి ఉండాలనే హెచ్చరికలను అందించింది.

– **రెవ. ప్రశాంత్ మీసాల,** పశ్చిమగోదావరి జిల్లా, మొబిలైజేషన్ కార్యదర్శి, ఆం.ప్ర

# వృత్తి నిపుణుల వేదిక

## బెంగళూరు కెరీర్ గైడెన్స్ కార్యక్రమంపై నివేదిక



ద ప్రొఫెషనల్ ఫోరం, బెంగళూరు వారు 2025 జూన్ 20, 21 తారీఖులలో దోహ్నవూర్ సంతోష విద్యాలయ నందు 9 నుండి 12 తరగతుల విద్యార్థులకు ఉన్నత వృత్తి విద్యా దిశానిర్దేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం– బెంగళూరు, చెన్నై, వల్లియూర్, తిరునల్వేలి ప్రాంతాలకు చెందిన వృత్తివిద్యా నిపుణులు, ఉద్యోగుల సమక్షంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సంతోష విద్యాలయ ప్రధానోపాధ్యాయులు గారి దైవీక వర్తమానం, ప్రార్థనలతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో– ఒకరితో ఒకరి చర్చా సమావేశం, బృంద చర్చ, అనేక అంశాలపైన నివేదికలు, ప్రశ్నోత్తరాల ప్రక్రియలను కూడా నిర్వహించడం జరిగింది. వైద్య విద్య, ఇంజనీరింగ్, కంప్యూటర్, సైన్స్, రోబోటిక్స్, సివిల్ సర్వీసులు, ఐటిటి, ఆర్ట్స్, మేనేజ్‌మెంట్, హోటల్ మేనేజ్‌మెంట్, జర్నలిజం, సంగీతం– కళలు, బ్యాంకింగ్ వంటి విభిన్న రంగాలలో ఉన్న సాధ్యాసాధ్య జీవనోపాధి వృత్తి మార్గాల గురించి నివేదికలు చర్చలు నిర్వహించి, దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఎంతో చురుకుగా తమ ప్రశ్నలను, అనుమానాలను సంధించగా– వేదికపై ఉన్న పెద్దలు, ఉపాధ్యాయులు వారిని అభినందిస్తూ వారికి సమాధానాలు అందించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలనూ సంతోష విద్యాలయ వారే అందించి, ఈ కూడికను మంచి జ్ఞాపకంగా మిగిల్చారు. ఈ కార్యక్రమం, జూన్ 21వ తారీకు సాయంత్రం ప్రార్థనతో ముగిసింది. ఇందులో పాల్గొన్న బృంద సభ్యులందరూ మిషనరీ పిల్లలకు తాము చేసిన ఈ సేవా పరిచర్యను బట్టి దేవునికి ఎంతగానో కృతజ్ఞతలు తెలియజేశారు.

– ప్రభాకర శాస్త్రి, సలహాదారుడు, వృత్తి నిపుణుల వేదిక

## ఎఫ్ఎంపిబి– మచిలీపట్నం మిషనరీ ప్రతిష్టాపనా కూడిక

ఆగస్టు 27వ తారీఖున, ఎఫ్ఎంపిబి– మచిలీపట్నం వార్షిక కుటుంబ ఆత్మీయ ప్రార్థనా కూడిక నిర్వహించబడింది. ఇందులో పాల్గొన్న 400 మంది ఆహుతులు, నశించిపోతున్న ఆత్మల పట్ల దేవుడు తమకి ఇచ్చిన పిలుపును మరొకసారి ఐక్యంగా పునరుద్ధరించుకున్నారు. ఈ కూడికలోనే దేవుని గొప్ప ఆజ్ఞకు నిబద్ధత చూపిన ముగ్గురు మిషనరీలను దైవ పరిచర్యకు ప్రతిష్టించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేవుని మిషనుకు తక్షణమే స్పందించవలసిన అతసరతను శక్తివంతమైన గుర్తుగా ఈ ప్రతిష్టాపన నిలిచింది. ఈ రిట్రీట్ కు విచ్చేసిన మిషనరీలు పంచుకున్న సాక్ష్యాలు ఆహుతులందరినీ ఎంతో లోతుగా కదిలించి, దేవుని మిషన్‌కు మరింత త్యాగభరితంగా, నూతనీకరించబడిన భక్తిశ్రద్ధలతో పరితపించాలనే ఆలోచనను ప్రోది చేసింది. ఈ కూడికలో 9 మంది స్థానిక పాస్టర్లు హాజరవ్వడం మిషన్ ఉద్యమంలో స్థానిక సంఘాలతో ఎఫ్ఎంపిబికి ఉన్న సంబంధబాంధవ్యాల ధృఢత్వాన్ని బయల పరిచింది. అలాగే మచిలీపట్నం నుండి 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న విస్సన్నపేట నుండి వచ్చిన 15 మంది కొత్త స్నేహితుల మొట్టమొదటి రాక– వారు ఎఫ్ఎంపిబి పరివారంతో కలిసి పనిచేయడానికి చూపిన ఆసక్తి– దేవుడు తన కోత పని వారి శక్తిని విస్తరిస్తున్నారు అనడానికి గుర్తుగా తోస్తోంది. ఈ రిట్రీట్ ఒక కార్యక్రమంలా కాక, ఆత్మీయ మైలురాయి, హృదయ ప్రేరణ శక్తిగా దైవీక పిలుపును పునరుద్ధరించిన కేంద్రంకంగా, సువార్త అందని వారందరికీ సువార్త అందించే మన దర్శనాన్ని నూతీనీకరించుకోగలిగిన వేదికగానూ నిలిచింది.

క్రీస్తు పరిచర్యలో

**– కె.అనిత,** గౌరవ కార్యదర్శి మరియు ఎఫ్ఎంపిబి కుటుంబం, మచిలీపట్నం.



# ఝూఘ్డ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా శిబిరం

గుజరాత్ రాష్ట్ర, ఎఫ్ఎంపిబి - సెయింట్ థామస్ మెట్రిక్యులేషన్ పాఠశాలలో 12వ తరగతి చదువుతున్న 7 గురు బాలికలు, 6 గురు బాలురకు చెన్నై అయినవరంలోని సెయింట్ జేమ్స్ చర్చి నందు 2025 మే 1 నుండి 29 తారీకు వరకు విద్యా సంబంధిత ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణకు తమ ప్రాథమిక పాఠశాల తరగతి గదులను ప్రేమతో అందుబాటులోకి తీసుకువచ్చిన రెవ డాక్టర్ లారెన్స్ జెబదాస్, రెవ రూబీ లారెన్స్ మరియు వారి కార్యదర్శి శ్రీ నెహెమ్యా గార్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

ఈ విద్యార్థులకు- కుమారి హన్నా ఎలిజిబెత్ బి గారు ఫిజిక్స్‌ను, శ్రీ రాజా పాండి గారు కెమిస్ట్రీని, శ్రీ ఆర్ఎస్‌పి మరియు శ్రీమతి చంద్ర గార్లు బయాలజీని, శ్రీ సుందర్ ఎన్ గారు గణిత శాస్త్రాన్ని, శ్రీ మోజస్ శామ్యూల్ గారు ఇంగ్లీషును, కుమారి రమీనా కీర్తిగారు ప్రోత్సాహక వనరుల పాఠ్యాంశాలను అత్యాశక్తితో బోధించారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారందరికీ సంఘసభ్యులు ప్రేమతో భోజన సదుపాయాలని అందించారు. అలాగే ఈ విద్యార్థులను వారాంతాలలో -సెయింట్ థామస్ మౌంట్, సాంతోమ్ చర్చి, మెరీనా బీచ్, క్వీన్స్ ల్యాండ్ లకు తీసుకెళ్లడం జరిగింది. మే 25 తారీఖున ఈ విద్యార్థులందరూ మన సంఘారాధనలో పాల్గొని తమ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి, సంఘ సభ్యులందరితో తమ సాక్ష్యాల్ని పంచుకున్నారు, శ్రీమతి మర్గలేని గారు తమ పాఠశాలలో ఎదురవుతున్న అనేక సవాళ్ళను తెలియపరిచారు, కార్యదర్శి ఇస్సాకు రాజా గారు దైవ వర్తమానాన్ని అందించారు. దైవ జనులు ఇచ్చిన బహుమానాలు విద్యార్థులకు ఎంతో ఆశీర్వాదకరమయ్యాయి. ఈ ప్రేరణాత్మక కార్యక్రమానికి ఎఫ్ఎంబి చెన్నై అయినవరం మొబిలైజేషన్ ప్రాంత సభ్యులు శ్రీకారం చుట్టారు.

– **డాక్టర్ ఎడిసన్ రత్తినంచ**, గౌరవ మొబిలైజేషన్ కార్యదర్శి పురసైవాళ్కం

**2025 సెప్టెంబర్ 17వ తారీఖున దుబాయ్, అబుదాబి, షార్జాలలో నివసించే ఎఫ్ఎంపిబి నాయకులు శ్రీమతి & శ్రీ బర్నబాస్ గారి ఇంటి వద్ద మన ఎఫ్ఎంపిబి అధ్యక్షుల వారిని కలిసినప్పటి ఫోటో.**



# మిషనరీ ప్రతిష్టాపనా కూడిక

2025 జులై 31 వ తారీఖున ఉత్తరప్రదేశ్ లో పరిచర్య చేస్తున్న మన మిషనరీని, ఏలూరు శ్రీరాంపురం అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ చర్చి వారు దైవపరిచర్యకై ప్రతిష్టించారు. ఆ మిషనరీకి దాతృత్వం వహించిన శ్రీ వి వీర్రాజు గారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. దేవునికే మహిమ కలుగును గాక

– **వై జాన్ స్టీఫెన్**, ఎఫ్ఎంపిబి, విజయవాడ

1 అక్టోబర్
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

*పుట్టిన రోజు*
టి యువనేష్

# జమ్మూ

## ధర్

### లుంజలాల్ సాంగ్‌దట్ & మేరి

కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. సువార్త పట్ల ఆసక్తి కనబరుస్తున్న పిమల్ ప్రకాష్ కుటుంబం మరియు దేశ్‌రాజ్ కుటుంబాల్ని బట్టి. తుఫాను, వర్షాలు, వరదలు మరియు కొండ చరియల మధ్య పరిచర్య కోసం ప్రయాణించి నప్పుడు మిషనరీలకు ప్రభువు భద్రత కొరకు. సువార్తకు అనుకూలంగా ఉన్న పరిస్థితులను బట్టి, ఈ ఫీల్డ్‌లో జరుగుతున్న పరిచర్యను బట్టి.

ప్రభువు అనేక కొత్త పరిచయాలను అందించాలని. ఆదివారం ఆరాధన సేవలు, సత్సంగ్ మరి యు రాత్రి కూడికలు ఎటువంటి అడ్డంకులు లేకుండా కొనసాగడానికి. మద్యానికి బానిసైన దేశ్‌రాజ్ విముక్తి పొందాలని. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న పిమల్ ప్రకాష్ స్వస్థత పొందాలని. ఈ ప్రాంతంలో నివసించే మహాజన్, శర్మ, సామ్యార్, నహాసా, రాజ్‌పుత్ మరియు మజ్బీ ప్రజా సమూహాల రక్షణ కోసం.

## రైసీ

### అయ్యనార్ దావి & మన్‌ప్రీత్ కౌర్

ప్రభువు సహాయంతో మాలత్, కేరళ మరియు అర్నాస్ గ్రామాలలో జరిగిన బహిరంగ సువార్త పరిచర్యను బట్టి. తలవర గ్రామంలోని గుజ్జర్ ప్రజా సమూహంలో సువార్త ప్రకటను అనుకూలతను బట్టి. పరిచర్యను సమర్థవంతంగా చేయడానికి మా మిషనరీ కుటుంబానికి ప్రభువు సహాయాన్ని బట్టి.

వరదల కారణంగా తమ ఆస్తులను కోల్పోయిన విశ్వాసులు ప్రభుత్వ సహాయం మరియు పరిహారం పొంది, వారి జీవితాలను తిరిగి నిర్మించుకోగలుగునట్లు. రాజ్‌పుత్ మరియు గుజ్జర్ ప్రజా సమూహాలలో ప్రబలంగా ఉన్న మూఢనమ్మకాలు, ఆధ్యాత్మిక అంధత్వం మరి యు సామాజిక భయాలు వారిని ప్రభువును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించకుండా నిరోధిస్తున్నాయి. ఈ అడ్డంకులను అధిగమించి, ప్రభువు ఈ ప్రజా సమూహాలలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని తీసుకురావాలని. ఆదివారం ఆరాధనకు తగిన స్థలం కొరకు. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న మన మిషనరీ తల్లి స్వస్థత కొరకు.

# 2 అక్టోబర్
గురువారం

*పుట్టిన రోజు*
డేవిడ్సన్ రాజాసింగ్, వీరేంద్ర కుమార్,
శ్రీమతి సునీత వీరేంద్ర కుమార్, దేశాయ్ దిలిప్‌భాయ్

# హిమాచల్

## రాంపూర్

### డౌజాపావో గైట్ & ఫ్లోరెన్స్

కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. కొంతమంది వ్యక్తులు ప్రభువైన యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. తక్లక్ చర్చిలో నిర్వహించిన పిల్లల సమావేశంలో 18 మంది పాల్గొన్నారు. విశ్వాసుల నిరంతర ప్రార్థనల కారణంగా, వినోద్ కుటుంబం 10 సంవత్సరాల విరామం తర్వాత చర్చికి హాజరు కావడం ప్రారంభించింది. మా వాలంటీర్ భార్య అనుష్యను పాము కాటు నుండి ప్రభువు రక్షించాడు. ఆకస్మిక వరదల కారణంగా తన ఇంటికి వెళ్లే దారిలో సగం దూరంలో చిక్కుకున్న బావ్‌దీప్ సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి దేవుడు సహాయం చేశాడు.

కాళ్ళలో వగులుతో బాధపడుతున్న దీవ పూర్తిగా కోలుకోవాలని. అవేరా మరియు కషాబాత్ ప్రాంతాలలో చర్చిల నిర్మాణానికి అవసరమైన అనుమతి మంజూరు కావాలని. ప్రకాష్, వర్ష, మీనా, దివ్య మరియు నిషాస్ జీవిత భాగస్వాములు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించడానికి ధైర్యంగా ముందుకు రావాలని. మా విశ్వాసుల పిల్లలు సమాజంలో మంచి నాయకులుగా ఎదగాలని మరియు వారి చదువులపై దృష్టి పెట్టాలని. మన మిషనరీ కుమారుడు జోయెల్‌కు కంటి శస్త్రచికిత్స విజయవంతం కావాలని.

## కర్సోగ్

### పవన్ కుమార్ & ప్రభాషిణి దేవి

పుట్టుకతోనే గుండె సమస్యతో ఉన్న సంజయ్ కుమార్తె ప్రార్థన ద్వారా స్వస్థత పొందింది. దురాత్మప్రభావంతో నిద్రపోలేని సాంబ ఉపవాసం మరియు ప్రార్థన ద్వారా విముక్తి పొందింది. అరచేతులలోని బొబ్బల నుండి అమీన్ మరియు వాచిన కళ్ళ నుండి ప్రీతిని స్వస్థపరిచినందుకు.

కుసుం బలహీనమైన గుండె నుండి కోలుకోవాలని, సప్నా శరీరం అంతటా దురద కలిగించే అలెర్జీ నుండి కోలుకోవాలని. పరిచర్యలో చేరిన సందీప్ కుమార్‌ను దేవుడు తన ఆత్మతో నింపి శక్తివంతంగా ఉపయోగించుకోవాలని. అప్పులకు సంబంధించిన కేసులో సంజయ్‌కు న్యాయం జరగాలని.

# 3 అక్టోబర్
శుక్రవారం

**పుట్టిన రోజు**
రాబిన్సన్ హాస్డక్

## థానేదార్

### జెబర్సన్ బి & గాయత్రి సి

పిల్లల తరగతికి హాజరై దేవుని వాక్యాన్ని ఆసక్తిగా నేర్చుకున్న పిల్లలను బట్టి. ప్రమాదంలో చేయి విరిగిన కిష్కేకు దేవుడు ఇచ్చిన స్వస్థతను బట్టి. కొన్ని గ్రామాలలో సువార్త ప్రకటించబడింది.

హార్మోన్ల సమస్య కారణంగా గర్భం దాల్చలేని మధన గోపాల్ కోడలు జీవితంలో ప్రభువు అద్భుతం చేయునట్లు. ఈ ఫీల్డ్‌లో వ్యాపిస్తున్న చర్మ సంక్రమణ నుండి మన విశ్వాసులను దేవుడు రక్షించాలని. భారీ వర్షాలు మరియు వరదల కారణంగా మన విశ్వాసుల భూములు ప్రభావితమయ్యాయి. ఈ కష్ట సమయాల్లో దేవుడు వారికి సహాయం చేయాలని.

# పంజాబ్

## అమృత్‌సర్

### చిత్తరంజన్ టాండీ & తేజస్విత

కగన్‌దీప్ కౌర్, ప్రియా కౌర్ మరియు లక్వీందర్ కౌర్ దయ్యాల బారిన నుండి విముక్తి పొందారు. రాజన్సి మరియు గాసా గ్రామాలలో నిర్వహించిన 2 రోజుల ఉపవాస ప్రార్థనలలో చేరి తమ ప్రజల రక్షణ కోసం ప్రార్థించిన విశ్వాసుల కోసం. నిరుద్యోగిగా ఉన్న సుర్జిత్ సింగ్ ప్రార్థన ద్వారా మంచి ఉద్యోగం పొందాడు.

భారీ వర్షాల వల్ల జరిగిన నష్టానికి మన విశ్వాసుల కుటుంబాలు పరిహారం పొందాలని. పాల్గలన్ మరియు పగిలన్ గ్రామాలలో సువార్తకు ద్వారాలు తెరువబడునట్లు. పంజాబ్‌లో విస్తృతంగా వ్యాపించిన మాదకద్రవ్య వ్యసనం నుండి మన విశ్వాసుల పిల్లలను దేవుడు కాపాడునట్లు.

## బుధలాడ

### ప్రతాప్ రహంగ్ & రష్మీ ప్రవ

తమ పాత జీవితాన్ని విడిచిపెట్టిన కొంతమందిని బట్టి. ఆలంపూర్ మరియు బర్దా గ్రామాలలో స్థాపించబడిన కొత్త ఆరాధనా సమూహాలను బట్టి. మన విశ్వాసి హర్‌ప్రీత్ సింగ్ కుమారుడు సైన్యంలో మరియు హర్‌ప్రీత్ కౌర్ కుమారుడు రాష్ట్ర పోలీసు విభాగంలో నియామకం పొందగలిగారు. పియాంట్ మరియు బర్దా గ్రామాలలో కొత్తగా ఆరాధనకు హాజరవుతున్న వారిని బట్టి.

గులానా గ్రామ చర్చిలో ఆరాధనకు హాజరయ్యే వారు ప్రభువుపై తమ విశ్వాసాన్ని ధైర్యంగా ప్రకటించడానికి. విక్రంజీత్, విక్కీ, శీతల్ మరియు కాజల్ సంతానం కొరకు. బుధలాడ ఫీల్డ్ యొక్క 25వ వార్షికోత్సవ వేడుక ప్రభువుకు మహిమకరంగా జరుగునట్లు. ప్రణాళిక చేయబడిన మహిళా సమావేశం మరియు సత్సంగ్ ఎటువంటి అడ్డంకులు లేకుండా జరగాలని.

# 4 అక్టోబర్
శనివారం

## సంగ్రూర్

### గింభాల్ దిలీప్ & బిరారీ రిటాబెన్

అనేక అడ్డంకుల మధ్య కక్లా మరియు సుందర్‌బస్తి ప్రాంతాలలో సత్సంగ్ ఘనంగా జరిగింది. ప్రార్థనల కారణంగా పూజ చర్చికి రాకుండా ఇప్పటివరకు అడ్డుకుంటున్న ఆమె భర్త మనసు మార్చుకుని ఇప్పుడు ఆమెను ఆరాధనకు హాజరు కావడానికి అనుమతిస్తున్నాడు. ప్రభువు నోహ్ మరియు కుల్దీప్ బెన్‌లను వారి సమస్యల నుండి విడిపించాడు. ప్రేమ మరియు రానో కుటుంబాలు సువార్త వినడానికి ఆసక్తి చూపుతున్నాయి.

జగదేవ్‌ను మూర్ఛవ్యాధి నుండి ప్రభువు స్వస్థపరచాలని, ధూరి చర్చికి చెందిన మన విశ్వాసి సుర్లేక రాణి శరీరంలో అధిక నీటి శాతంతో బాధపడుతున్నారు. లంగోవల్ ప్రాంతంలో ఆరాధన సేవను ప్రారంభించడానికి తీసుకున్న ప్రయత్నాలను ప్రభువు ఆశీర్వదించాలని. విడివిడిగా నివసించే ప్రేమ మరియు ఏక్తా కుటుంబాలు రాజీపడి కలిసి జీవించాలని.

# ఉత్తరాఖండ్

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & కోకాని సుమిత్రాబెన్

మొదటిసారి అనేకులు కొత్తగా సువార్త విన్నారు. రెండు గ్రామాలలో జరిగిన యువత సమావేశాలలో కొంతమంది క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. తన భార్యను తాగి వేధించే కుమార్‌పాల్ ప్రార్థనల కారణంగా పశ్చాత్తాపపడ్డాడు. సుంద నాడీ వ్యాధి నుండి స్వస్థత పొందాడు. ప్రార్థనల ద్వారా గురుదేవ్ నోటి క్యాన్సర్ నుండి మరియు రేనా మూర్ఛ నుండి స్వస్థత పొందారు. ప్రార్థనలకు ప్రతిస్పందనగా, ప్రభువు అంజలిని మలేరియా మరియు టైఫాయిడ్ నుండి మరియు ఆదిత్య, మహా, సుత్న చాలా రోజులుగా బాధపడుతున్న చికెన్ పాక్స్ నుండి స్వస్థత పొందారు.

మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్న గురుదేవ్ కౌర్ పూర్తిగా కోలుకోవాలని. ప్రమాదం కారణంగా ముఖం మరియు ముక్కుకు గాయాలతో ఆసుపత్రిలో చేరిన సునీల్ పూర్తిగా కోలుకోవాలని. తరచుగా ఛాతీ నొప్పితో బాధపడుతున్న గుర్మీత్ సింగ్ కొరకు, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న సుందరి బెహెన్ కొరకు, 12 ఏళ్ల లవ్‌కుష్ తక్కువ రక్త గణనతో బాధపడుతున్నందున ప్రభువు స్వస్థత పరచునట్లు.

# 5 అక్టోబర్

ఆదివారం

*పుట్టిన రోజు*

శ్రీమతి రాఖి మరాడి

# హర్యాన

## కిచ్చా

### బిభాబా పానీ & బితికా నాయక్

రాజ్ కుమార్ మరియు అతని భార్య అమన్ ఒకరితో ఒకరు రాజీపడి శాంతియుతంగా జీవిస్తున్నారు. మణికాంత్ మరియు సుగని కుటుంబాలకు దేవుడు ఒక బిడ్డను ఇచ్చి ఆశీర్వదించాడు. ప్రభువుపై విశ్వాసంలో ఎదుగుతున్న పూరన్ కుటుంబాన్ని బట్టి. ప్రభువు కబీపను బట్టి శస్త్రచికిత్స తర్వాత లక్ష్మి చక్కగా నడువగలుగుతుంది.

విశ్వాసులందరూ ఆరాధన సేవలలో ఉత్సాహంగా పాల్గొనునట్లు. మూత్రపిండాల వ్యాధి మరియు క్షయవ్యాధితో బాధపడుతున్న లఖ్వీందర్ క్రీస్తులో స్వస్థత పొందేలా. వెన్నుముకలో వ్యాధితో బాధపడుతున్న మంజిత్ కౌర్ స్వస్థత కోసం. పహాడీ, రైసిక్ మరియు కుమానీ ప్రజా సమూహాలు మన ప్రభువైన యేసు ప్రేమను రుచి చూచునట్లు. గురుద్వారా నాయకుల నుండి మరియు పరిచర్యను వ్యతిరేకించే వారి నుండి బెదిరింపుల కారణంగా చర్చికి రావడానికి భయపడే విశ్వాసులను బలపరచునట్లు.

## తోషం

### అజయ్ బర్డే & షైతుల్ గెహ్లోద్

తక్కువ రక్తపోటు, వాంతులు మరియు విరేచనాలతో బాధపడుతున్న పవన్ ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు. వ్యవసాయ భూమిలో పిచికారీ చేస్తున్న పురుగు మందును పీల్చడం వల్ల పాన్సిక్ స్పృహ కోల్పోయినప్పుడు, అతని కుటుంబం అతని కోసం ప్రార్థించినప్పుడు ప్రభువు అతను కోలుకోవడానికి సహాయం చేశాడు. సుంధుపవజ్ మరియు మనీషా కుటుంబానికి ప్రభువు ఒక బిడ్డను అనుగ్రహించాడు. తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్న ఆశా కోసం విశ్వాసులు ప్రార్థించినప్పుడు, ప్రభువు స్వస్థత చేకూర్చాడు.

ఉద్యోగాల కోసం వెతుకుతున్న విశ్వాసులు దేవుని కృప ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలను పొందునట్లు. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న సోంబల్ స్వస్థత కోసం. విమల, లక్ష్మి, దీపక్, విజయ్, ముఖేష్, పూనమ్, ఆశా, లక్ష్మణ్, సుష్మ, కాంధ, వక్కిల్ మరియు స్వప్న క్రీస్తును వారి వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలని. తోషం, పింజోగ్రా, భోజరాజ్ మరియు బలవాస్ గ్రామాలలో నివసించే ప్రజల రక్షణ కోసం.

# 6 అక్టోబర్
సోమవారం

# రాజస్థాన్

## ఉదయపూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి

కొన్ని గ్రామాలలో సువార్తను పంచుకోవడానికి ప్రభువు మాకు అవకాశం ఇచ్చాడు. మా స్థానిక సువార్తికులైన సుశీల్ కుటుంబం మాతో పూర్తికాల మిషనరీగా మారడానికి ఎంపిక చేయబడ్డారు. విశ్వాసుల శిబిరం, 3 మహిళా సమావేశాలు, చర్చి పెద్దల సమావేశం మరియు స్థానిక సువార్తికుల సమావేశం విజయవంతంగా నిర్వహించడంలో ప్రభువు సహాయం చేశాడు. ప్రార్థనల ద్వారా ప్రభువు సుశీల్ గోద్రాను టిబి నుండి స్వస్థపరిచాడు. రెండు కుటుంబాలు ఉత్సాహంగా చర్చి ఆరాధన సేవలకు రావడం ప్రారంభించాయి. హిమాన్షికి ఒక బిడ్డ పుట్టింది.

రాబోయే సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు సరైన వ్యక్తులను ఎన్నుకొనునట్లు. డెంగు, మలేరియా, డిప్రెషన్, టైఫాయిడ్ మరియు మోకాలి నొప్పులతో బాధపడుతున్న విశ్వాసుల కోసం. గర్భస్రావం చేయించుకోవడానికి గర్భస్రావాలైన నీల, లీల మరియు సోనియా కొరకు. దురాత్మ ప్రభావం నుండి రమిల, కమల, హక్రి, మోనికా, లలిత, పారు మరియు అమ్రిబాయిలను విముక్తి కొరకు. పలాసియా మరియు గోకుండ తాలూకా ప్రాంతాలలో సువార్తకు ప్రభువు ద్వారాలు తెరుచునట్లు. హింసల మధ్య భీల్ ప్రజా సమూహం వారు విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి మరియు సమూహంలో గొప్ప ఆధ్యాత్మిక పునరుజ్జీవం కొరకు.

# ఢిల్లీ

## పట్పర్‌గంజ్

### జాన్ డేవిడ్సన్ ఎస్తేర్

విశ్వాసులు కలిసి వచ్చి దేశ సంక్షేమం కోసం ప్రార్థించారు. హాప్పూర్ ప్రాంతంలో జరిగిన ఔట్రీచ్ పరిచర్య ద్వారా చాలామంది మొదటిసారి సువార్తను విన్నారు. టీనేజర్లు మరియు యువతకు జరిగిన ఆధ్యాత్మిక సమావేశం ఆశీర్వాదకరంగా జరిగింది. బేహా మరియు కాంచన్‌లకు సురక్షితమైన ప్రసవాలు జరిగాయి. రాంవతి మరియు ఆమె కుమారుడు ఆమోస్, దయానంద్ కుటుంబం పొందిన స్వస్థతను బట్టి.

కొత్త విశ్వాసులకు మరియు స్థానిక సువార్తికులకు శిక్షణా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడాలి. తిరిలోక్‌పురి, కళ్యాణ్‌పురి మరియు సజ్వాన్ నగర్‌లలో చిన్న ఆరాధన సమూహాల ప్రారంభం కోసం. అన్మోల్, లాలు అరుణ్, మోనికా, రింకి మరియు ధర్మలింగం కుటుంబాల రక్షణ కోసం. గత 3 సంవత్సరాలుగా నరాల వ్యాధితో బాధపడుతున్న చిత్ర రాజేష్ స్వస్థత కోసం. చర్చి పెద్దలు వారి ఆధ్యాత్మిక పరిపక్వతలో ఎదగడానికి మరియు ప్రభువు కోసం వారి పరిచర్యను నమ్మకంగా నెరవేర్చడానికి.

# 7 అక్టోబర్
మంగళవారం

**పుట్టిన రోజు**
విజయ్ ప్రసన్న ఐజక్, శ్రీమతి సరోజిని నర్జారీ

# ఉత్తరప్రదేశ్

## జలౌన్

### గవిత్ రాకేష్ & ఇగ్గార్ రేష్మ

కడియా గ్రామంలో నిర్వహించిన సంపూర్ణ రాత్రి ఉపవాస ప్రార్థనలో చాలా మంది ఆసక్తిగా పాల్గొన్నారు. స్త్రీ జననేంద్రియ సమస్య నుండి రజినిని ప్రభువు స్వస్థపరిచాడు. ఆషిక్ దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాడు. హర్కోలి మరియు గోకుల్‌పుర గ్రామాలలో విశ్వాసుల శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించగలిగాము.

వివాహమై అనేక సంవత్సరాలు గడిచిన హేమలత-దినేష్ కుటుంబానికి సంతానం కొరకు. గుండె జబ్బు నుండి రాంబహదూర్, కొవ్వు కాలేయం నుండి గుడి, క్యాన్సర్ నుండి ప్రీతి మరియు కుల్దీప్‌కు అద్భుత స్వస్థత కొరకు. కునియాపుర, తుసేపుర మరియు జగంపూర్ గ్రామాలలో పరిచర్యకు ప్రభువు ద్వారాలు తెరుచునట్లు.

## సికంద్రా

### వాసవ పచియా భాయ్ సవితా బెన్

ప్రార్థనల ద్వారా కండరాల ఒత్తిడి నుండి స్వస్థత పొందిన కొత్తగా పరిచయమైన శివాని. సువార్త పట్ల ఆసక్తి చూపే రాంవీర్, రాంపాల్ మరియు జితేంద్ర కుటుంబాలను బట్టి. ఎటువంటి అడ్డంకులు లేకుండా 4 గ్రామాలలో నిర్వహించబడుతున్న బైబిల్ అధ్యయన సమూహాలను బట్టి. ప్రార్థనల ద్వారా మూత్రపిండాల వ్యాధి నుండి స్వస్థత పొందిన ఊర్మిళ.

పల్వారమౌ చర్చిని చుట్టుముట్టిన భూ సమస్యలు పరిష్కారం కావాలని. సువార్తను వ్యతిరేకించే వారి నుండి మన విశ్వాసులు రక్షించబడాలని. మన విశ్వాసులు మరియు యువత ప్రభువుకు సాక్షులుగా ధైర్యంగా జీవించునట్లు. అవరియా సబ్‌స్టేషన్ మిషన్ ఫీల్డ్ పరిసర ప్రాంతాలలో నివసించే మన విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండాలని. సరోజ్ కుటుంబాన్ని ప్రభువు పిల్లలతో ఆశీర్వదించాలని.

## అద్భుతంగా దయచేసే దేవుడు

గుజరాత్‌లోని సూరత్ మిషన్‌కు చెందిన విశ్వాసి వినోద్ భాయ్ చర్చి ప్రతిష్ఠ కోసం ఏడు లీటర్ల నూనె ఇస్తానని చెప్పాడు. డబ్బు లేకపోవడంతో అతను మరియు అతని భార్య దేవుని ఏర్పాటు కోసం ప్రార్థిస్తుండగా ఆశ్చర్యకరంగా, ఒక వ్యక్తి ఒకరోజు అతని ఇంటికి వచ్చి రూ. 2,000 ఇచ్చి దానిని ప్రతిష్ఠ కార్యక్రమం కోసం ఉపయోగించమని చెప్పాడు. దీంతో వారు సంతోషంగా నూనె కొని తీసుకువచ్చారు. దేవునికి మహిమ!

# 8 అక్టోబర్
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

అరవింద్ కుజుర్

## పోఖ్రాయాన్

### శాంత కుమార్ & జిన్నీ

గత నెలలో చర్చి సేవలు మరియు ఉపవాస ప్రార్థన సమావేశాలు సజావుగా నిర్వహించినందుకు. రెండు సంవత్సరాల విరామం తర్వాత, లాలామాసిహ్ తిరిగి పరిచర్యలో చేరారు. గతంలో ఈ ఫీల్డ్‌లో పనిచేసిన అమిత్ మరియు అతని భార్య మిషనరీలుగా సేవ చేయడానికి ఎంపికయ్యారు. టుటికోరిన్ జిల్లాలోని నజరేత్‌లో ఇంజనీరింగ్ కళాశాలలో సీటు పొందిన మా మిషనరీ కుమారుడిని బట్టి. ముసానగర్‌లోని డే కేర్ సెంటర్‌ను సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రభువు సహాయాన్ని బట్టి.

మన వాలంటీర్స్ రాజ్‌కుమార్ మరియు లాల్‌మసిహ్‌లను ప్రభువు గొప్పగా ఉపయోగించుకోవాలని. ప్రభువు కొత్త మిషనరీలలైన పియపాల్ బాగ్ మరియు ప్రోబోని కుటుంబం ట్రైనింగ్ కొరకు. పుట్టుకతోనే మాట్లాడలేని మన చర్చి పెద్ద రాంలకన్ - రాజకుమారి యొక్క కుమార్తె గాయత్రి స్వస్థత పొందేందుకు. మాచా చర్చి మరియు పోక్రయాన్‌లోని శిక్షణా కేంద్రానికి కాంపౌండ్ వాల్ నిర్మించునట్లు. క్షయవ్యాధితో బాధపడుతున్న భాగ్యవతి స్వస్థత పొందేందుకు. వరదల కారణంగా తన ఇంటిని కోల్పోయిన మన విశ్వాసి నీరజ్ ప్రభుత్వ పరిహార గృహ సౌకర్యాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా పొందేందుకు.

## ఘటంపూర్

### జాంగ్‌ఖోలున్ తౌతాంగ్ & న్లై థియాంచింగ్

సాజన్, అనిషా, సునీత, పుష్ప మరియు రామశక్తి కుటుంబాలు ఆరాధన సేవలకు ఆసక్తిగా హాజరవుతూ ఆత్మీయంగా ఎదుగుతున్నాయి ప్రభువు- సునీత మరియు సోనియా కుటుంబాలను కుటుంబ సమస్యల నుండి విడిపించి వారికి శాంతిని ప్రసాదించాడు. పెరుగుతున్న హింసల మధ్య మన మిషనరీలు మరియు విశ్వాసులకు ప్రభువు రక్షణను బట్టి.

అంకిత, రోష్ని, కల్పన, పూజ మరియు గంగా యేసుక్రీస్తులో విశ్వాసంలో ఎదుగునట్లు. జహానాబాద్ మరియు పవన్‌లోని చర్చిలు ఆరాధన సేవల కోసం తెరవబడటం కోసం. శివానీ, అనిషా, సంధియా, నేహా, ధియాన్‌సింగ్ మరియు మల్కాన్ వివిధ వ్యాధుల నుండి స్వస్థత కోసం. యువత ఆసక్తిగా పరిచర్యలో పాల్గొనడం కోసం. సువార్తను వ్యతిరేకించే వారి దుష్ట కుట్రల నుండి మన విశ్వాసులకు మరియు మిషనరీలకు ప్రభువు రక్షణ కోసం.

9 అక్టోబర్
గురువారం

# మధ్యప్రదేశ్

## ఉదయ్‌నగర్

### విల్సన్ డి & రక్షిత

ప్రభువు మా ప్రార్థనలకు సమాధానంగా విశ్వాసులైన జకారం బాబా మంజు మరియు కిరణ్ బెయిల్ పొంది జైలు నుండి విడుదల య్యారు. ఆన్‌లైన్‌లో బుధవారం ఉపవాస ప్రార్థన మరియు ఆదివారం ఆరాధన విశ్వాసులకు ఆశీర్వాదకరంగా జరుగుతున్నాయి.

మన సహోదరుల తరపున వాదిస్తున్న ముగ్గురు న్యాయవాదులకు ప్రభువు జ్ఞానాన్ని అనుగ్రహించాలని, తద్వారా వారిపై దాఖలైన కేసులు త్వరగా పరిష్కారమవునట్లు. చాలా కష్టాల్లో ఉన్న దీపక్, దినేష్ లను ప్రభువు బలపరచునట్లు. స్థానిక సేవకుడు మృతుపై దేవుని కాపుదల మరియు భద్రత కొరకు. విశ్వాసుల కష్టమైన ప్రశ్నలకు సహనం మరియు జ్ఞానంతో సమాధానం ఇవ్వడానికి మన మిషనరీలను ప్రభువు బలపరచునట్లు. ముఖ్యంగా హింస పెరుగుతున్న ఈ రోజుల్లో, మన మిషనరీలు మరి యు విశ్వాసులందరికీ దేవుని ధైర్యం, రక్షణ మరి యు శారీరక ఆరోగ్యం కొరకు.

## చిరియా

### మహేంద్రన్ ఎ & పుష్పం

ముండియా గ్రామానికి చెందిన స్వప్న మరి యు పోచంబ గ్రామానికి చెందిన మీరా సురక్షితంగా ప్రసవంను బట్టి. సియిరిబాయి బావిలో నీటిపారుదల అవసరాలకు తగినంత నీరు లేనప్పుడు, ఆమె ఒక గ్లాసు నీరు తీసుకొని, ప్రార్థించి బావిలో పోసింది. ప్రభువు ఆమె అవసరాలన్నింటికీ తగినంత నీరు అందించేలా దీవించాడు. తరచుగా తలతిరుగుడు కారణంగా స్పృహ కోల్పోయే జ్యోతి గ్రామానికి చెందిన పింకి ఇప్పుడు ప్రార్థనల కారణంగా పూర్తిగా స్వస్థత పొందింది. దురాత్మ ప్రభావం నుండి పరిమళ విడుదలను బట్టి. వెనక్కి తగ్గిన మధు ఇప్పుడు విశ్వాసంలోకి తిరిగి వచ్చాడు. నాడీ రుగ్మతతో బాధపడుతున్న అమర్‌సింగ్ స్వస్థత పొందాడు.

గత 4 సంవత్సరాలుగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న చంద్రసింగ్ స్వస్థత పొందాలని. చర్మ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న భార్గి స్వస్థత పొందాలని. గత 4 సంవత్సరాలుగా హింస కారణంగా నిలిపివేయబడిన జగడి గ్రామంలో ఆరాధన సేవ పునఃప్రారంభం కావాలని. మాండియా గ్రామంలో పరిచర్యను వ్యతిరేకించే వారు మన ప్రభువు ప్రేమతో స్పర్శించబడాలని. కాలానుగుణ అనారోగ్యంతో బాధపడుతున్న మన మిషనరీలకు స్వస్థత చేకూరాలని.

# 10 అక్టోబర్
శుక్రవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి చిత్ర పొన్నుసామి, హరిబాబు గుండ్ర, సంతు మరాండి

## దబ్రా

### సతికాంత పరిచ్ఛా & సాగరిక ప్రధాన్

వ్యతిరేకత ఉన్నప్పటికీ ఆదివారం ఆరాధన ప్రభువు కృపలో కొనసాగుతుంది. విశ్వాసుల యొక్క ఇద్దరు పిల్లలు తమ చదువులను కొనసాగించడానికి ఝూన్సీలోని హోంలో చోటు సంపాదించుకున్నారు. జీప్ మినిస్ట్రీ బృందం సభ్యులను హింసించే వారి నుండి ప్రభువు రక్షించాడు. చర్చి ఎల్డర్స్ శిక్షణ కార్యక్రమం 2 ప్రదేశాలలో నిర్వహించబడింది.

వ్యతిరేకత పెరుగుతున్న డాబ్రా ఫీల్డ్‌లో పరిస్థితులను ప్రభువు అదుపులో ఉంచుకొనునట్లు. క్రైస్తవ పాఠశాలల్లో మతమార్పిడి ఫిర్యాదులు రావడంతో ఆ పాఠశాలల్లో నిరంతరం దర్యాప్తులు జరుగుతున్నాయి. పాస్టర్లను దూషించడం, ఆదివారం ఆరాధన సేవలు మరియు ఇతర సువార్త సమావేశాలను నిరోధించడం వంటి సంఘటనలు పెరుగుతున్నందున పరిస్థితుల ను అరికట్టడంలో ప్రభువు సహాయం కొరకు. ఈ ప్రాంతంలోని మన మిషనరీలు, స్థానిక సువార్తికులు మరియు విశ్వాసుల రక్షణ కోసం.

## గుణ

### సతీష్ టి & షర్మిల ఎ

విశ్వాసులందరూ సమావేశమై ఆమె కోసం ప్రార్థించగా రికామి పాము కాటు నుండి స్వస్థత పొందింది. సంగరాపూర్‌లో ప్రారంభించబడిన కొత్త ఆరాధనా సమూహంను బట్టి. దేవుడు నోవల్‌సింగ్ కంటి చూపు సరిగా లేనప్పటికి బైబిలు అధ్యయనానికి క్రమం తప్పకుండా హాజరవడం ద్వారా లేఖనాలను నేర్చుకోవాలనే అతని ఆసక్తిని చూసి ప్రభువు అతన్ని స్వస్థపరిచాడు.

సువార్త వ్యతిరేకులు ప్రతి గ్రామంలో స్వచ్ఛంద సేవకులను ఉంచి పరిచర్యను అంతరాయం కలిగించి, నిష్ఫలం చేయడానికి తీసుకున్న చర్యల కోసం. రాధాభాయ్‌ను టిబి నుండి, కిరిష్ కడుపు మరియు కాళ్ళ వాపు నుండి స్వస్థత కొరకు. కాలు విరిగి నడవలేని అనిల్ బరేలా స్వస్థత కొరకు. ఆదివారం ఆరాధనను ఆపివేసి మన మిషనరీల ను వెంబడిస్తూ ఇబ్బందిపుపడుతున్న లక్ష్మణ్, జిన్‌లాల్ మరియు పురాలలో మార్పు కొరకు. బరేలా గ్రామంలో ఆగిపోయిన ఆరాధన సేవను కొనసాగించడానికి బరేలా గ్రామ పెద్ద అనుమతి కొరకు.

# 11 అక్టోబర్
శనివారం

*పుట్టిన రోజు*

శ్రీమతి మేరి పుష్పం డానియేల్, గజేన్ చంప్రామరి

## ధుల్కోట్ / నేపా నగర్

### గోపీకృష్ణన్ & మేనగ ఎల్

అనేకమందికి సువార్త ప్రకటించబడింది. దురాత్మ ప్రభావంతో 20 సంవత్సరాలుగా నడవలేని స్థితిలో ఉన్న బాయిలి ప్రార్థనల ద్వారా విడుదల పొందాడు. బసలి గ్రామంలో నిర్వహించిన సమావేశం ద్వారా 40 మంది మహిళలు ఆశీర్వదించబడ్డారు. బాలి గ్రామంలో నిర్వహించిన 3 రోజుల ఉపవాస ప్రార్థనలో చాలామంది విశ్వాసులు పాల్గొని దేశ రక్షణ కోసం భారంతో ప్రార్థించారు.

ప్రణాళిక చేయబడిన యువత సమావేశం కోసం, చర్చి పెద్దల సమావేశం కొరకు, స్త్రీలు మరియు పిల్లలు సమావేశాలు ఫలవంతంగా జరుగునట్లు. యేసు ప్రేమను రుచి చూసిన వారు జీవితాంతం విశ్వాసంలో ఉండటానికి. సువార్త ప్రకటించబడిన గ్రామాలలో దేవుడు పునరుజ్జీవనం తీసుకురావడానికి. నేపా నగర్ ఫీల్డ్‌లో పరిచర్య వృద్ధి చెందడానికి.

## అస్సాం

## గోహ్పూర్

### నాథన్ కుమార్ & నిరుపోమ

తిలక్‌పారా చర్చి పెద్ద కుమార్తెకు నర్సింగ్ చదువులో సీటు లభించేలా దేవుడు సహాయం చేశాడు. 3 గ్రామాల్లో సువార్త పని ద్వారా చాలామంది ప్రభువు ప్రేమను తెలుసుకోగలిగారు. 4 గ్రామాల్లో నిర్వహించిన రాత్రి సమావేశాల ద్వారా చాలా మంది గ్రామస్తులు సువార్తను విన్నారు.

దేవుడు మన స్థానిక సువార్తికుడు మాగేష్ బటారి మరియు అతని భార్యను స్వస్థపరచాలని మరి యు వారు దేవుని పనిని కొనసాగించాలని. సోల్ విన్నర్స్ శిక్షణకు హాజరైన చర్చి పెద్దలందరూ తమ గ్రామాలలో ప్రభువు పరిచర్యను కొనసాగి ంచునట్లు. ప్రణాళిక చేయబడిన ఫీల్డ్ పరిచర్య కొరకు.

## స్వస్థపరిచే ప్రభువు

మహారాష్ట్రలోని శివాలి గ్రామానికి చెందిన లలిత తొమ్మిది నెలలుగా కామెర్లుతో బాధపడుతోంది. వేర్వేరు భగత్‌లను సందర్శించి, చికిత్సలు మరియు ఆసుపత్రుల కోసం రూ. 70,000 కంటే ఎక్కువ ఖర్చు చేసినప్పటికీ, ఆమె పరిస్థితి మెరుగుపడలేదు మరియు ఆమె భర్త కూడా ఆమెను విడిచిపెట్టాడు. చివరకు, విశ్వాసులు ఆమెను తన గ్రామంలో ఆదివారం ఆరాధనకు ఆహ్వానించారు. అక్కడ స్థానిక సువార్తికుడు నూనె రాసి ప్రార్థించి సువార్తను పంచుకున్నాడు. మార్పును అనుభవిస్తూ, లలిత మరుసటి వారం తిరిగి వచ్చింది, విశ్వాసంతో ప్రార్థించింది మరియు దేవుడు ఆమెను పూర్తిగా స్వస్థపరిచాడు. ఆమె యేసును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించి ఇప్పుడు ఆనందకరమైన సాక్షిగా జీవిస్తోంది. హల్లెలూయా!

## 12 అక్టోబర్
ఆదివారం

*పుట్టిన రోజు*
జి. సాన్ను సింగ్సన్

## లఖింపూర్
### అరోన్సింగ్ నర్జారీ & రీనా బసుమటరీ

కొంతమంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. కొన్ని గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. రాత్రి సమావేశాలు విశ్వాసులను ఎంతో ప్రోత్సహించాయి. కోనైకులి కుటుంబం సువార్తపై ఆసక్తి చూపిస్తున్నది. పరిచర్యలో ప్రభువు సహాయం కోసం.

చర్చి ప్రతిష్ట కార్యక్రమం, యేసు ఫిల్మ్ ప్రదర్శన ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహణ కోసం, విశ్వాసులు కలుసుకోవడం ఒక ఆశీర్వాదంగా ఉంటుంది. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న కోనైకులి స్వస్థత కోసం. తన విశ్వాసంలో వెనక్కి తగ్గిన బిపుల్సంగ్రాంగ్ ప్రభువు వద్దకు తిరిగి రావడానికి. అస్సాంలోని 5 జిల్లాల్లో నివసించే తప్పిపోయిన వ్యక్తుల సమూహంలో ప్రభువు ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని తీసుకువచ్చునట్లు. ఈ ఫీల్డ్లో కొత్త మిషన్ సహచరులు మరియు విశ్వాసులలో ఆత్మలను రక్షించే భారాన్ని ప్రభువు కుమ్మరించడం కోసం.

## జార్ఖండ్
## తీన్పహాడ్
### నెహెమియా & అనామికా పెగు

మా విశ్వాసి మేరీ లక్రా తన ఉన్నత చదువుల కోసం కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందింది. మా స్థానిక సువార్తికుడి సోదరి రుబీనాకు ప్రభువు ఒక ఆడపిల్లను దయచేశాడు. చాలా సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ వివాద కేసు న్యాయ విచారణలో మా విశ్వాసి సరువా ముండాకు అనుకూలమైన తీర్పు వచ్చినప్పుడు, అతను కృతజ్ఞతగా తన భూమిలో కొంత భాగాన్ని చర్చి నిర్మాణం కోసం విరాళంగా ఇచ్చాడు. ఉదయం మహిళల ప్రార్థన నిరంతరంగా జరుగుతోంది.

బిలో ఒరావన్కు యుటరస్ సర్జరీ మంచిగా జరిగి త్వరగా కోలుకునేటట్లు. సంసర్యా లక్రా గాల్ బ్లాడర్లో సమస్య నుండి స్వస్థత కొరకు. మన విశ్వాసి కృష్ణ సింగ్ కుమారుడు చోటు సింగ్ చదువు పట్ల ఆసక్తి చూపాలని. రక్తహీనతతో బాధపడుతున్న మీనా కుమారి తన పరిస్థితి నుండి కోలుకోవాలని. కొత్తగా పరిచయమైన సంజీబ్, బాసా క్రీస్తు యేసుపై రక్షణాత్మక విశ్వాసంలోకి రావడానికి.

# 13 అక్టోబర్
సోమవారం

*పుట్టిన రోజు*
శ్రీమతి అనుష్ పీటర్ జెబరాజ్,
శ్రీమతి దెబోరల్ విజయ రాణి ఎడ్వర్డ్

## మాల్టో యూత్ మినిస్ట్రీ
### గాడ్విన్ కిరుబాగరన్ & ప్రబా కమలి

యువజన పరిచర్య కోసం ఆయన 6 గురు సహోద్యోగులను అందించినందుకు. దేవుని సహాయంతో 10 గ్రామాలలో ఫీల్డ్ పరిచర్య జరిగింది. 3 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య మరియు కొత్త ప్రార్థన సమూహాలు సమర్థవంతంగా నిర్వహించబడ్డాయి. మా మిషన్ సహచరుడు జక్కై మాల్టో భార్యకు ప్రభువు సురక్షితమైన ప్రసవాన్ని అందించునట్లు. పని కోసం వేరే రాష్ట్రానికి వలస వెళ్ళిన రజిత్ మాల్టో, తన కుటుంబ సభ్యుల ప్రార్థనల కారణంగా తన అనారోగ్యం నుండి స్వస్థత పొందాడు. భూములను సాగు చేయడానికి అవసరమైన వర్షపాతం ప్రభువు అనుగ్రహించాడు.

తన జీవితంలో ప్రభువు ఆశీర్వాదాలను అనుభవించిన బామ్డా, క్రీస్తు యేసును ప్రభువుగా మరియు రక్షకుడిగా ధైర్యంగా ప్రకటించడానికి ముందుకు రావాలని. గోగుడియా గ్రామంలోని మాంత్రికుడు సువార్తను వినడానికి మరియు మన ప్రభువైన యేసుక్రీస్తును హృదయపూర్వకంగా విశ్వసించడానికి ఆసక్తి చూపడం కోసం. యువతలో 9 ప్రాంతాలలో పరిచర్య చేయడానికి ప్రభువు మిషన్ సహచరులను పెంచాలని. పిల్లలు, టీనేజర్లు మరియు యువతలో ఆధ్యాత్మిక మేళా నిర్వహణ కోసం తీసుకున్న ప్రయత్నాలను ప్రభువు ఆశీర్వదించాలని. బైక్ ప్రమాదానికి గురైన మన మిషనరీ గాడ్విన్ పూర్తిగా కోలుకోవాలని.

## అత్యవసర ప్రార్థన అభ్యర్థన

ఇటీవలి రోజుల్లో ఉత్తర భారతదేశంలో మిషనరీలు మరియు అనేక పరిచర్య శాఖలపై వ్యతిరేకత తీవ్రంగా పెరుగుతోంది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, హర్యానా మరియు రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో నిరసనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. దక్షిణ రాజస్థాన్‌లోని దుమ్కార్ జిల్లాలో మునిసిపాలిటీ విదేశీయుల గురించి సమాచారాన్ని సేకరించడానికి ఫారంలను పంపిణీ చేయడం ప్రారంభించింది, ప్రత్యేకించి మా సంస్థ మిషనరీలపై దృష్టి సారించింది. సువార్త వ్యతిరేకులు ఆదివారం సేవలను కూడా నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. మన మిషనరీలు, విశ్వాసులు మరియు చర్చిలను రక్షించమని ప్రభువును అడుగుతూ, కన్నీళ్లు మరియు భారంతో హృదయపూర్వక ప్రార్థనలో కలిసి చేరుదాం. దేవుడు తన పిల్లలకు స్థిరంగా నిలబడటానికి ధైర్యం మరియు బలాన్ని ప్రసాదించుగాక మరియు ఈ శ్రమకర పరిస్థితుల్లో కూడా ఆయన నామము మహిమపరచబడును గాక!

# 14 అక్టోబర్
మంగళవారం

## పథర్గామ

### క్రిషన్ కుమార్ & శాంతి లాల్

5 గురు వ్యక్తులు యేసుక్రీస్తును తమ రక్షకునిగా అంగీకరించారు. మదర్కంజ్, సిల్కారా గ్రామాలలో నిర్వహించిన మూడు రోజుల ఉపవాస ప్రార్థన సమావేశంలో పాల్గొన్న వారికి ఆశీర్వాదకరంగా ఉంది. అంజలి వెన్నునొప్పి మరియు ఆమె అవయవాలలో పగులు నుండి స్వస్థత పొందినందుకు. రోహిత్ రవిదాస్ తీవ్రమైన టైఫాయిడ్ నుండి ప్రార్థనల ద్వారా పొందింది. ప్రేమ్ బట్టా దురాత్మ ప్రభావం నుండి విడుదల పొందినందుకు. బాల్బట్టా గ్రామంలో ఆరాధనకు కొత్తగా వస్తున్న 14 మందిని బట్టి.

సుష్మా దేవి, లక్ష్మీ దేవికి సురక్షితమైన ప్రసవం కొరకు. శంకర్ రవిదాస్ మద్యవ్యసనాన్ని విడిచిపెట్టి, తన భార్య పట్ల దురుసు స్వభావానికి పశ్చాత్తాపపడటానికి. ఉజాలా దేవి తన వివాహమై 10 సం॥రాలు గడచిన ఉజాలా దేవి గర్భ ఫలం కోసం. మా మిషనరీ తండ్రి మధుమేహం మరియు గుండె సమస్యల నుండి స్వస్థత కోసం. 3 సం॥రాల శిశువు బిషన్ దాస్ గుండెలో రంధ్రం నుండి, మోతీలాల్ వృషణాల వాపు నుండి, అభిషేక్, సురేంద్ర రక్తహీనత నుండి ప్రార్థనల ద్వారా స్వస్థత కొరకు.

## బర్వార్హా

### మల్లా విద్యాసాగర్ & దీపికా రాణి

మాల్ కమ్యూనిటీకి చెందిన రెండు కుటుంబాలు యేసుక్రీస్తుపై విశ్వాసముంచాయి. జిక్డియాలోని కొత్త చర్చిలో నిర్వహించిన 3 రోజుల ఉపవాస ప్రార్థనలో 45 మంది వ్యక్తులు పాల్గొని భారంతో నిండిన హృదయంతో ప్రార్థించారు. విషపూరిత పాము కాటు నుండి మాల్తి మరియు మనీషా రక్షించబడ్డారు. గత నెలలో పరిచర్యలో నష్టాలు, వైఫల్యాలు మరియు అనారోగ్యాల మధ్య దేవుని సహాయం మరియు కృపను బట్టి.

క్రైస్తవ విశ్వాసానికి వ్యతిరేకంగా హింసలు ఎదుర్కొంటున్న 17 గ్రామాలలో పరిచర్యకు ద్వారాలు తెరవబడాలని. భర్తను కోల్పోయిన శాంతి దేవికి మరియు కొడుకును కోల్పోయిన పార్వతీ దేవికి దైవిక ఓదార్పు కోసం. మెయిన్ కుమార్ మరియు గిరీషన్ మాల్ వారి భూ వివాదాలను పరిష్కరించబడునట్లు. క్రీస్తును అంగీకరించకుండా ఆమెను అడ్డుకుంటున్న సజల్‌రాయ్ భర్త పశ్చాత్తాపం కోసం, వారిద్దరి రక్షణ కొరకు. సినెట్ కాలేయ వ్యాధి నుండి స్వస్థత పొందాలని. గుతురాయ్ మరియు నయన్ కుమార్ పశ్చాత్తాపం కోసం.

**15 అక్టోబర్**
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం
*పుట్టిన రోజు*
బాగి సతీష్

## నగర్ అంటూరి

### బిపిన్ బిహారీ & ఝురానా పరిచ్ఛా

అల్కార్, తుల్సితామర్ గ్రామాలలో చర్చి నిర్మాణం కోసం అగ్రిమెంట్‌లో ఒప్పంద సంతకం చేయబడినందుకు ఈ కార్యక్రమంలో విశ్వాసులందరూ సంతోషంగా పాల్గొన్నారు. బ్రెయిన్ ఫీవర్‌తో బాధపడుతున్న అరియన్ కాశి ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు. దేవుని కృప వల్ల మహిళల సమావేశం, చర్చి పెద్దల సమావేశం, రాత్రి సమావేశాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించగలిగాము. అంజలి కాశికి ప్రభువు ఒక బిడ్డను అనుగ్రహించాడు.

తుల్సితామర్ గ్రామంలో నిర్వహించిన పిల్లల సమావేశానికి విశ్వాసులు మరియు వారి పిల్లలు ఆనందంగా హాజరయ్యారు. కరిడా గ్రామంలోని కొత్త విశ్వాసులు తమ విశ్వాసంలో దృఢంగా ఎదగాలని. గత రెండు సంవత్సరాలుగా ప్రమాదం కారణంగా మంచం పట్టిన మన విశ్వాసి వల్లు కాశి దైవిక స్వస్థత పొందాలని. ప్రభువు మన కొత్త మిషన్ సహచరులలైన లీనా దేవి మరియు జీవన్ కాశిలను తన పరిచర్యలో శక్తివంతంగా ఉపయోగించుకోవాలని.

# పశ్చిమ బెంగాల్

## లష్కర్

### రంజన్ ఖస్లా & రిస్మా రాణి

డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న అనిర్మయి ముర్ము అనే చిన్నారిని ప్రభువు స్వస్థపరచినందుకు. సరస్వతి సోరెన్ మరియు అగస్టినా టుడు అనారోగ్యం నుండి పొందిన స్వస్థతను బట్టి. ఒక పాము వారి ఇంట్లోకి ప్రవేశించి ఎవరికీ హాని చేయకుండా స్వయంగా వెళ్లిపోయినప్పుడు మన మిషనరీలను ప్రభువు రక్షించినందుకు. మన మిషనరీ కుమార్తె రైసల్ రాణి జ్వరం నుండి స్వస్థతను బట్టి.

రాబోయే రోజుల్లో సంపూర్ణకాల పరిచర్యకు కట్టుబడి ఉన్న మన స్థానిక సువార్తికుడు బిశ్వజిత్ ముర్మును ప్రభువు గొప్పగా ఉపయోగించుకోవాలని. లష్కర్ మిషన్ రంగంలో పరిచర్య విస్తరణకు తీసుకున్న ప్రయత్నాలు ఫలించాలని. సంతోష్ ముర్ము, రిమోల్ కిస్కు మరియు జిథాన్ సోరెన్ కుటుంబాలు యేసుక్రీస్తులో రక్షణ వైపు నడిపించబడాలని.

16 అక్టోబర్
గురువారం

*పుట్టిన రోజు*
శ్రీమతి విజయరాణి రూబెన్ రవి, ఎస్. చుచావ్

# ఛత్తీస్‌ఘర్

## సీతాపూర్

### ముత్తు కుమార్ & నేత్రవతి

10 సం॥రాల ప్రార్థన తర్వాత తెంతుబారా చర్చి పెద్ద మున్నా కోర్గెట్టాకు కవల మగపిల్లలతో ప్రభువు దీవించాడు. విశ్వాసి అజయ్ కుమారుడు విబాయ్ లక్ర కడుపు నొప్పిని దేవుడు ప్రార్థనల ద్వారా స్వస్థపరిచాడు. పరిచర్యలో స్వచ్ఛందంగా సహకరించడానికి ముందుకు వచ్చిన మన్షిత్, దిలీప్, బబ్లు మరియు అమృత్ కుటుంబాలను బట్టి. బజ్రాబారీ చర్చిలో ప్రభుత్వ నాయకుడు నరేష్ మాసి పరిచర్యలో చేరాలనే కోరికను వ్యక్తం చేశారు.

సుక్మణి, నిర్మల, అంజలి, బాస్మతి, తార, అర్చన, సునీత, బిమల, రీటా, ఉర్వాసి, పుష్ప మరియు పుల్సిత లకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు. సుర్జన్ ఎక్కా, మహావీర్ గుజీర్, సునీల్ మనోజ్, వల్లు, సుక్సాయి మద్యపాన వ్యసనం నుండి విడుదల కొరకు. దేడుగ, సర్బ్బ, పోక్సారి, ఓడంకేలా, అస్కర మరియు జజాగ చర్చిలలో నిర్వహణ పనులు కొరకు. చర్చిల నిర్మాణం కోసం ఉదారంగా తమ భూములను విరాళంగా ఇచ్చిన విశ్వాసులను ప్రభువు ఆశీర్వదించాలని. మన విశ్వాసులు అపవాది యొక్క దుష్ట కుట్రల నుండి రక్షించబడాలని.

## రఘునాథ్‌పూర్ బాయ్స్ హోం

### థాంగ్ చిన్ లియన్ &
### వంగ్ థియాన్ చింగ్

గత నెలలో పరిచర్యలో ఆయన రక్షణ మరియు ప్రయాణలలో భద్రను బట్టి. చెన్నై ప్రార్థనా బృందం సభ్యులు హోం లోని పిల్లల కోసం వాటర్ ఫిల్టర్‌ను విరాళంగా ఇచ్చారు. ప్రభువు మా ప్రార్థనలకు సమాధానంగా ఒక మంచి వంటవాడిని అందించాడు. వివిధ సమయాల్లో అనారోగ్యానికి గురైన పిల్లలను ఆయన స్వస్థపరిచినందుకు.

నిబద్ధత కలిగిన వార్డెన్ అవసరత కోసం. కొత్తగా చేర్చబడిన పిల్లల ఇక్కడి పద్ధతుల ను అలవర్చుకొనునట్లు. మా కళాశాల విద్యార్థులు అవినాష్ మరియు ప్రవీణ్ గుజార్ తమ చదువులలో రాణించడానికి. భవనాన్ని విస్తరించడానికి మరియు మరింత మంది పిల్లలకు వసతి కల్పించడానికి తగిన భూమిని సేకరించడానికి.

# 17 అక్టోబర్
శుక్రవారం

# ఒడిస్సా

## జగన్నాథ్‌పూర్

### బసుదేవ్ మాల్టో & బసంతి మాల్టో, సురేష్ మాల్టో

ఔట్రీచ్ పరిచర్యలో ఆనందంగా పాల్గొన్న మన విశ్వాసులను బట్టి. చర్చి పెద్దల శిక్షణ, సంపూర్ణ రాత్రి ఉపవాస ప్రార్థనలు, రెండు రోజుల ఉపవాస సమావేశాలు విజయవంతంగా నిర్వహించాము. విశ్వాసి ఉమేష్ బింగువా పూర్తికాల మిషనరీగా మారాడు. తన ద్విచక్ర వాహనంతో పాటు ఒక గుంతలో పడిపోయిన స్థానిక సువార్తికుడు మోతీలాల్ డాన్సాపై ప్రభువు యొక్క అద్భుతమైన రక్షణను బట్టి. వైద్యులు ఆశ వదులుకున్నప్పటికి తెలియని రోగంతో ఉన్న విశ్వాసి కరంసింగ్ కోసం విశ్వాసులు తీవ్రంగా ప్రార్థించినప్పుడు, ప్రభువు అద్భుతమైన స్వస్థతను అందించాడు.

మన మిషనరీలను ప్రభువు రక్షించాలని మరియు నక్సలైట్ ప్రభావిత అటవీ ప్రాంతంలలో సంతాల్, వేహా, గోప్, వోహార్ మరియు ఒడియా ప్రజా సమూహాలకు సువార్తను పంచుకోవడానికి వెళ్ళే వారికి భద్రత మరియు రక్షణ కొరకు. గత 5 సంవత్సరాలుగా మూర్ఛవ్యాధితో బాధపడుతున్న సుక్లాల్ లాహెూరీ మరియు పక్షవాతంతో బాధపడుతున్న గురువై లాహెూరీలకు దైవిక స్వస్థత కోసం.

## దెంకనల్

### అశోక్ నాయక్ & సురభి బీరో

కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్న కొద్దిమంది వ్యక్తులు. 6 కొత్త కుటుంబాలు సువార్త వినడానికి ఆసక్తి చూపుతున్నాయి. డోరిబార్డా శరీరంలో పుండు నుండి మరియు సుందురే పూర్తి మానసికవ్యాధి నుండి స్వస్థతను పొందారు.

వివిధ చర్చిలలో నిర్ణయించబడిన సమావేశాలకు విశ్వాసులు క్రమంగా హాజరవుతూ ఆత్మీయంగా మేలు పొందునట్లు. ప్రభువు తన రాజ్య విస్తరణ కోసం మిషనరీలు, స్థానిక సువార్తికులు మరియు మిషన్ సహచరులను బలపరచి వాడుకొనునట్లు. ప్రభువు మిషనరీలకు మంచి ఆరోగ్యాన్ని అందించునట్లు.

# 18 అక్టోబర్
శనివారం

*పుట్టిన రోజు*

శ్రీమతి సుమిత దాస్ మొహిందియార్, శ్రీధర్ మోపిదేని

## జాషిపూర్

### ప్రత్యూష్ నాయక్ & మారిథాయ్ లియోనా

కొండగర్ గ్రామంలో కొత్తగా స్థాపించబడిన ఆరాధన సమూహం మరియు వసుగుటు గ్రామంలో ఆదివారం ఆరాధన సేవను బట్టి. ప్రార్థనల ద్వారా ప్రభువు మినాకి హన్స్డాకు దురాత్మ ప్రభావం నుండి విడిపించారు. శ్రుతి కుర్తి చెవులలో కణితి నుండి స్వస్థత పొందింది. పడిపోవడం వల్ల కాళ్ళు వాచిపోయిన ముసులిబల్ ముచ్చు విశ్వాసుల ప్రార్థన ద్వారా స్వస్థతను పొందాడు. అడవి ఏనుగు నుండి పుతురం పింగు మరియు విషపూరిత పాము కాటు నుండి జమునా గర్వ రక్షించబడ్డారు.

ఇంద్రజిత్ హన్స్డా లివర్ ఇన్ఫెక్షన్ నుండి, సరిమ మరియు నర్సింగ్ బోర్టీ క్షయ నుండి, బెల రావ్ పక్షవాతం నుండి మరియు నబసిర్గవ్‌కు ఎడమ కాలులోని కణితి నుండి స్వస్థత కోసం. ఇంట్లో చాలా కలహాలు సృష్టించి, తన భార్యను వేధించే దుక్కు బోర్రా పశ్చాత్తాపం కోసం. గత 10 సంవత్సరాలుగా వైవాహిక జీవితంలో పిల్లలు లేని మజికార్రై కుటుంబానికి ప్రభువు పిల్లలను అనుగ్రహించునట్లు. గత 6 నెలలుగా చూడలేని మరియు మాట్లాడలేని 3 సంవత్సరాల అబ్రమ్ హో అద్భుతమైన స్వస్థత పొందడానికి.

## ప్రభువుతో అన్నీ సాధ్యమే

మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ ఫీల్డ్‌లోని నిబాని గ్రామానికి చెందిన మమత అనే విశ్వాసి తన కుటుంబంలో దేవుని అద్భుత శక్తిని చూసింది. ఆమె సోదరి ఒక నెలకు పైగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతోంది. స్థానిక ఆసుపత్రి చికిత్స విఫలమైనప్పుడు, ఆమెను ఒక పెద్ద ఆసుపత్రికి తరలించారు, అక్కడ వైద్యులు ఆమె గర్భాశయం దగ్గర పెద్ద రక్తం గడ్డకట్టడాన్ని కనుగొన్నారు. దానిని తొలగించడానికి వెంటనే శస్త్రచికిత్స చేయాలని వారు సలహా ఇచ్చారు. భయానికి లొంగిపోయే బదులు, మమత విశ్వాసుల నుండి ప్రార్థన మద్దతును కోరింది. తన సోదరి కోసం హృదయపూర్వకంగా ప్రార్థించింది. ఆమె తరువాత ఆసుపత్రికి తిరిగి వచ్చినప్పుడు, వైద్యులు ఆశ్చర్యపోయారు – రక్తం గడ్డకట్టడం పూర్తిగా అదృశ్యమైంది! శస్త్రచికిత్స లేకుండా దేవుడు పూర్తి స్వస్థతను ఇచ్చాడు. నేడు మమత కుటుంబం అద్భుతంగా స్వస్థపరిచే ప్రభువును మహిమపరుస్తుంది.

**19 అక్టోబర్**
ఆదివారం

# గుజరాత్

## ఝులోద్

### కుమార్ పాల్ & అమృత ఎం

చర్చి పెద్దల ట్రైనింగ్ మీటింగ్ కోసం, జాతీయ ఉపవాస ప్రార్థన మరియు ఇతర పరిచర్య కార్యక్రమాలు ఎటువంటి ఆటంకం లేకుండా జరిగాయి. మువాలా గ్రామానికి చెందిన ప్రదీప్ భాయ్ మరియు అరుణ కుటుంబం డెంగ్యూ జ్వరం నుండి స్వస్థత పొందారు. దురాత్మ ప్రభావంతో కుటుంబలో శాంతిలేని మనీష్ భాయ్ కోసం ప్రత్యేక ప్రార్థన జరిగింది. ఫలితంగా, దేవుని దయతో అతను దురాత్మ ప్రభావం నుండి విడుదల పొందాడు.

క్యాన్సర్‌తో బాధపడుతున్న భోజాలకు చెందిన మంజులా బెన్ మరియు వకేలాకు చెందిన ఆసా బెన్‌లకు దేవుడు అద్భుత స్వస్థతను అనుగ్రహించునట్లు. పక్షవాతంతో బాధపడుతున్న పూనా భాయ్, కల్పేష్ భాయ్ మరియు చిక్కల్ భాయ్ స్వస్థత కొరకు. దురాత్మ ప్రభావంతో కలలు మరియు శారీరక రుగ్మతలతో బాధపడుతున్న బల్వా గ్రామానికి చెందిన దేవ్‌జీ భాయ్ మరియు అతని భార్య సాజి బెన్ అనే కొత్త విశ్వాసికి విడుదల కొరకు. లక్కన్‌పూర్ గ్రామంలో చర్చి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కావాలని మరియు విశ్వాసులు కలిసి పనిచేయాలని ప్రార్థిద్దాం.

## నిజార్ / సెలంబ

### యువనేష్ టి & ఝాన్సీ రాణి

రాత్రి సమావేశాలు, ఉపవాస సమావేశాలు, చర్చి పెద్దల శిక్షణ సమావేశాలు మరియు మహిళల సమావేశం సజావుగా నిర్వహించబడుతున్నందుకు. మంచి ఆరోగ్యం మరియు తగినంత వర్షపాతంను ప్రభువు మన విశ్వాసులకు అందించినందుకు. నానినాల్ మరియు జామ్లి సంఘాలలో విశ్వాసం నుండి జారిపోయిన వారు విశ్వాసుల హృదయపూర్వక ప్రార్థనల కారణంగా ఆరాధనకు తిరిగి వచ్చారు. తమ విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలుకు సిద్ధంగా ఉన్నవారు ఆధ్యాత్మిక పరిపక్వతలో ఎదగడానికి. గత 6 నెలలుగా మంచం పట్టిన రేష్మా బాయి వైద్యం పొందడానికి. పని కోసం ఇతర రాష్ట్రాలకు వలస వచ్చిన విశ్వాసులు ఆత్మీయంగా ఎదుగుతూ జీవించునట్లు. వ్యతిరేకత కారణంగా ఆగిపోయిన ఆరాధన సేవలను నిర్వహించడానికి ప్రభువు లక్ష్మీకేద గ్రామం యొక్క తలుపులు తెరవడానికి. ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రణాళిక చేయబడిన అన్ని రాబోయే పరిచర్యలను విజయవంతంగా నిర్వహించడానికి.

# 20 అక్టోబర్
సోమవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి మార్తా సోరెన్, శ్రీమతి విజిత కిరుబాకరన్

## సూరత్

### మాథవరాయ్ (రిటైర్డ్) & జెబతంగం

జ్వరంతో బాధపడుతున్న రాజకుమారి కూడా మందిరాన్ని శుభ్రం చేయడానికి స్త్రీలతో కలిసి వచ్చినప్పుడు, ప్రభువు ఆమెను స్వస్థపర్చారు. వారి వ్యాపారంలో క్షీణత ఉన్నప్పటికీ, రాధాబెన్ కుమారులద్దరూ మంచి ఆదాయాన్ని పొందేలా ప్రభువు సహాయం చేశాడు. జాతీయ ప్రార్థన సమావేశం 3 ప్రదేశాలలో నిర్వహించబడింది. జమునా నగర్‌లోని చర్చి ప్రభువు మహిమ కోసం ప్రతిష్ట చేయబడింది.

సుజిత్ భాయ్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి కోసం. తన క్రైస్తవ విశ్వాసం కారణంగా తన పొరుగు వారి నుండి హింసను ఎదుర్కొంటున్న హేముబెన్ కోసం మరియు ఆమెను హింసించే వారిలో మార్పు కొరకు. ఇటీవల తన 15 ఏళ్ల కొడుకును కోల్పోయిన కుశాల్ భాయ్ కుటుంబానికి ప్రభువు ఓదార్పునివ్వాలని. మన మిషనరీల మంచి ఆరోగ్యం మరియు రక్షణ కోసం.

## ఆహ్వా

### విఘ్నేశ్వరన్ ఎన్ & ఏంజెలిన్ ఎం

7 ప్రదేశాలలో యువజన సమావేశాల నిర్వహణ, 32 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. స్థానిక సువార్తికుల సమావేశం 7 ప్రదేశాలలో ఒక ఆశీర్వాదంగా జరిగింది. ప్రమీల – జయరాం కుటుంబానికి 12 సంవత్సరాల వివాహ జీవితం తర్వాత ప్రభువు ఒక బిడ్డతో దీవించాడు. అనుబెన్ విషపూరిత పాము కాటుకు గురైనప్పుడు ప్రభువు ఆమెను రక్షించాడు. తన ద్విచక్ర వాహనంతో ప్రమాదవశాత్తు పెద్ద గుంటలో పడిపోయిన కమలేష్ భాయ్ దేవుని దయతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

పడిపోయినప్పుడు గాయపడి నడవలేని స్థితిలో ఉన్న ప్రీతి బెన్ స్వస్థత పొందేందుకు మరియు ఆమె నర్సింగ్ కోర్సును కొనసాగించేందుకు దేవుని సహాయం కోసం. కలు బెన్ దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందేందుకు. సోని మరియు వినేష్ తమ తల్లిదండ్రులకు విధేయతతో జీవించేందుకు. కాలానుగుణ ఉద్యోగాల కోసం రాజస్థాన్ మరియు మధ్యప్రదేశ్‌కు వలస వెళ్లే మన విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. నాల్గవ దశ క్యాన్సర్‌తో బాధపడుతున్న కాంధిలాల్‌కు అద్భుతమైన స్వస్థత లభించేందుకు.

## 21 అక్టోబర్
మంగళవారం

### బోడేలి / దభోయ్

#### యేసు బాబు & ఉషా ఎస్

3 గ్రామాలలో రాత్రి సమావేశాలు మరియు బొప్పాడియా గ్రామంలో మహిళా సమావేశం నిర్వహించగలిగాము. రెండు ప్రదేశాల్లో స్థానిక సువార్తికుల కోసం ఒక శిక్షణా సమావేశం నిర్వహించబడింది. మిషనరీలు మరియు స్థానిక సువార్తికులు కలిసి 3 రోజుల జాతీయ ఉపవాస ప్రార్థనలో దేశం కోసం ప్రార్థించారు. మానసికంగా అస్థిరంగా ఉన్న ధువావి గ్రామానికి చెందిన ధర్జా అనే మహిళ అటు ఇటు తిరుగుతున్నప్పుడు, విశ్వాసులు కలిసి ప్రార్థించగా ప్రభువు ఆమెకు స్వస్థతను అందించాడు. ప్రస్తుతం ఆమె చర్చి ఆరాధనకు కూడా హాజరవుతోంది.

వ్యవసాయదారులైన మన విశ్వాసులు పొలం పనులలో ఉన్నప్పుడు విషపూరిత పాము కాటు నుండి రక్షణ కొరకు మరియు మంచి పంటతో ఆశీర్వదించబడునట్లు. సికిల్ సెల్ వ్యాధి కారణంగా తరచుగా బాధపడే చర్చి పెద్ద హరీష్ వైద్యం పొందేందుకు. చేతబడి ప్రభావంతో బాధపడుతున్న సర్దార్ భాయ్ విడుల కోసం.

### కావంత్

#### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

ఉల్వా గ్రామంలో జరిగిన మహిళా సమావేశానికి 100 మంది హాజరయ్యారు మరియు మగుడబరి గ్రామంలో నిర్వహించిన స్థానిక సువార్తికుల సమావేశానికి దాదాపు 30 మంది పాల్గొని ప్రయోజనం పొందారు. జమానియా గ్రామంలో నిర్వహించిన యువజన సమావేశంలో సుమారు 20 మంది యువకులు ప్రభువును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. చాలామంది తమ జీవితాలను క్రీస్తుకు అంకితం చేశారు. షకర్ బాయి, గోవింద్, దమదియా, సురేష్, సుమోబెన్, నివాబెన్, ఉషిబెన్ మరియు కనాజిబెన్ లను విషపూరిత పాము కాటు నుండి ప్రభువు రక్షించినందుకు.

ఉలువా గ్రామంలో బిగినర్స్ లిటరసీ సెంటర్ స్థాపించబడగా హాజరైన అనేక మంది మేలు పొందుతున్నారు. ఈ కేంద్రం నిర్మాణం కోసం విరాళంలో విశ్వాసులు ఆసక్తిగా పాల్గొనడానికి. వివాహమై అనేక సంవత్సరాలైన షికాలీ బెన్ బిడ్డతో ఆశీర్వదించబడునట్లు. ఒక నెలకు పైగా టైఫాయిడ్‌తో బాధపడుతున్న కవితా బెన్ స్వస్థత కోసం. తరచుగా అనారోగ్యానికి గురయ్యే కవల పిల్లలు అయూబ్ మరియు యాకుబ్ స్వస్థత కోసం.

**22 అక్టోబర్**

**బుధవారం**

ఉపవాస ప్రార్థన దినం

***పుట్టిన రోజు***

శ్రీమతి జెబరాణి అజరయ్య రాజ్‌కుమార్,
శ్రీమతి మరిథై లియోనా ప్రత్యూష్

## ఉమర్గావ్

### అసిర్ మోసెస్ & అమిర్థ గోల్డా

సమృద్ధియైన వర్షాన్ని బట్టి. హస్నా బెన్ బిడ్డ జన్మదిన వేడుకలో పాల్గొన్న వారు కూడా ఈ వేడుకలో సువార్తను విన్నారు. 4 రోజులుగా రక్తపు వాంతులతో బాధపడుతున్న నైనా బెన్ ప్రార్థన ద్వారా స్వస్థత పొందారు. పాము కాటుకు గురైన మండే గ్రామానికి చెందిన విశ్వాసి దివ్య కోసం విశ్వాసులు ప్రార్థించినప్పుడు, ప్రభువు అద్భుతమైన స్వస్థతను అందించాడు.

శరీరమంతా వాపులతో బాధపడుతున్న కందవై గ్రామానికి చెందిన విశ్వాసి రమేష్ స్వస్థత కోసం. ప్రస్తుతం వాపి కాంగ్రిగేషనల్ ఆరాధన సేవకు హాజరవుతున్న కొత్త విశ్వాసుల కోసం. ముక్తి బెన్ మరియు సుమిత్రా బెన్ క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించడానికి. రాబోయే చర్చి పెద్దల సమావేశం ఆశీర్వాదకరంగా ఉండటానికి.

## వసావ అనువాదం

### దెబోరా విజయ రాణి

1 దినవృత్తాంతములు 10-23 అధ్యాయాలు అనువదించబడ్డాయి. అనువదించబడిన 2 రాజుల పుస్తకం తనిఖీ చేయబడింది. సత్పురా మరియు ఆరావళి మిషన్ ఫీల్డ్‌లలో స్థానిక సువార్తికులకు మిషనరీ శిక్షణ ఇవ్వడానికి వీలు కల్పించినందుకు. విశ్వాసి రోజ్‌లైన్ ప్రార్థనల కారణంగా మూత్రపిండాల వ్యాధి నుండి స్వస్థత పొందారు. గత నెల రోజులుగా కడుపులో నొప్పితో బాధపడుతున్న మా మిషనరీ పొందిన స్వస్థతను బట్టి.

2 దినవృత్తాంతముల అనువాద పని విజయవంతం కావాలని. 1, 2 సమూయేలు పుస్తకాల అనువాదాన్ని పరిశీలించే దేవ్‌గీ భాయ్‌కు దైవిక జ్ఞానం కొరకు. వసావ చర్చి పునరుజ్జీవనం కోసం. కాంబోడియా గ్రామంలో చర్చిని చుట్టుముట్టిన సమస్యలు పరిష్కారం కావాలని. వీ ఫీల్డ్‌లో పనిచేసే హోంలకు నిబద్ధత కలిగిన వార్డెన్ మరియు వంట మనిషి అవసరత కోసం.

# 23 అక్టోబర్
గురువారం

*పుట్టిన రోజు*
శ్రీమతి జయంతి గ్రేస్ జెబకుమార్

## కీలిపాని / ధరంపూర్ / ఖేర్గాం

### కుమరన్ జి & జెలిన్ జయ

ప్రభువును అంగీకరించిన వారిని బట్టి. 2 ప్రదేశాలలో నిర్వహించిన సమావేశాలలో పాల్గొన్న మహిళలు ఆశీర్వదించబడ్డారు. సుమిత్ర వివాహంమైన 7 సంవత్సరాల తర్వాత ఒక బిడతో ఆశీర్వదించబడింది. కొన్ని గ్రామాలలో సువార్త పంచుకోబడింది.

శరీరం మొత్తం వాపుతో బాధపడుతూ మరియు కిడ్నీ ఫెయిల్యూర్‌యైన లక్ష్మణ్ భాయ్‌ను మరియు తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న రాంజీని దేవుడు స్వస్థపరచాలని. సౌరా, పాండవగౌడ మరియు కుంధియా గ్రామాలలో ఆదివారం జరిగే ఆరాధనకు విశ్వాసులు హాజరు కాగలుగునట్లు. కాళ్ళ వాపుతో బాధపడుతున్న వికిన్‌భాయ్ స్వస్థత పొందాలని. రాబోయే మహిళలు మరియు చర్చి పెద్దల సమావేశం ఫలవంతంగా జరగాలని.

## దాద్రా నగర్ హవేలి

## సిల్వస్సా

### డేవిడ్‌సన్ రాజాసింగ్ & కన్మణి పరిమళం

పిల్లలకు కాలానుగుణ వ్యాధుల నుండి స్వస్థత మరియు రక్షణను బట్టి. పంచాయతీ సభ్యురాలు లఖిబాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు. హోం లోని పిల్లల కోసం 3 రోజుల క్రీడా కార్యక్రమం నిర్వహించబడింది. హోం కు అవసరమైన అన్ని వస్తువులను ప్రభువు అద్భుతంగా అందించాడు.

పిల్లలు ఆనంద్, ఆదిత్య, ఆయుష్మ్యోయ, ఆయుష్, అలీష్ మరియు విరాన్ వివిధ వ్యాధుల నుండి స్వస్థత కోసం. చదువులో ఇబ్బంది పడుతున్న పిల్లలకు దైవిక జ్ఞానం కోసం. బలహీనమైన మరియు ఆసక్తి లేని పిల్లలకు చదువు పట్ల ఉత్సాహం మరియు జ్ఞాపకశక్తి కోసం ప్రార్థించండి.

## ఒక భగత్ యేసు భక్తుడు అయ్యాడు

మహారాష్ట్రలోని వన్నియపడ గ్రామానికి చెందిన బిక్కియా 18 సంవత్సరాల వయస్సు నుండి మద్యపానం మరియు చెడు అలవాట్లకు బానిసయ్యాడు. దాని నుండి విడుదలకై అతను 14 సంవత్సరాలు వివిధ ఆశ్రమాలలో నివసించాడు, సన్యాసిగా కూడా మారాడు, కానీ ఎటువంటి మార్పు లేదా శాంతిని పొందలేదు. ఇంటికి తిరిగి వచ్చి, తనను తాను గురువుగా ప్రకటించుకున్నాడు. ఈ సమయంలో అతని భార్య దురాత్మబారిన పడి అనారోగ్యానికి గురైంది. బంధువుల ఇంట్లో ప్రార్థనలు ఆమెను విడిపించినప్పుడు, బిక్కియా కూడా క్రీస్తును విశ్వసించాడు. ఆశ్రమాలలో తనకు ఎప్పుడూ దొరకని ఆనందం మరియు శాంతిని అతను చర్చిలో కనుగొన్నాడు. ఇప్పుడు అతని ఇల్లు ప్రార్థనా స్థలంగా మారింది మరియు పూర్వ భగత్ ఇప్పుడు విశ్వాసిగా జీవిస్తున్నాడు. దేవునికి మహిమ!

# 24 అక్టోబర్
శుక్రవారం

### పుట్టిన రోజు
శ్రీమతి బ్యూలా జెబకుమారి బర్నబాస్,
శ్రీమతి చిత్త మణి కిస్కు

# మహారాష్ట్ర

## పెయింట్

### అలెక్స్ ప్రభు & ప్రియా హెత్జ్

సొంత ఇల్లు కోసం ప్రార్థిస్తున్న కృష్ణుడికి ప్రభుత్వం మంజూరు చేసిన స్థలం లభించింది. తీవ్రమైన తలనొప్పి మరియు ముక్కు నుండి రక్తస్రావంతో బాధపడుతున్న రాథే భాయ్ కోసం విశ్వాసులు ప్రార్థించినప్పుడు, అతను స్వస్థత పొందాడు. నాలుగు ప్రదేశాలలో నిర్వహించిన మూడు రోజుల ఉపవాస ప్రార్థనలలో విశ్వాసులు పాల్గొని ప్రభువుపై విశ్వాసం కోసం హింసించబడుతున్న వారి కోసం ప్రార్థించారు.

స్వర్ణ మరియు పరబాద గ్రామాలలో స్థాపించబడిన కొత్త ఆరాధన సమూహాలు ఎటువంటి సమస్యలు లేకుండా కొనసాగడానికి. ప్రసిత్ అనే మూడేళ్ల బాలుడి కాళ్ళను దేవుడు బలోపేతం చేసి నడిపించునట్లు. సంజన, కల్పన మరియు మీరా దురాత్మ ప్రభావం నుండి విడిపించబడుట్లు. హోం కు ప్రభుత్వం అనుమతి మంజూరు కొరకు. పిల్లలు ఆధ్యాత్మికంగా ఎదగడానికి మరియు సువార్తకు వ్యతిరేకత ఆగిపోవడానికి.

## ధడ్గావ్

### ఎబినేజర్ శామ్యూల్ & జోష్నా జయరాణి

సప్రి ప్రాంతంలో కొత్త ఆరాధన సమూహం ప్రారంభించబడింది. మన విశ్వాసులలో చాలా మంది ప్రార్థన ద్వారా అనారోగ్యాలు మరియు సాతాను బంధనాల నుండి విముక్తి పొందారు. పొలంలో పనిచేస్తున్న గీత విషపూరిత పాము కాటు నుండి రక్షణ పొందింది. వెనక్కి తగ్గిన ముగ్గురు వ్యక్తులు పశ్చాత్తాపపడి తిరిగి చర్చిలో చేరారు. కార్మాన్, డూడల్, సెల్బారా మరియు జిగులి ప్రాంతాలలో ఆరాధన సేవలలో చాలా మంది కొత్త విశ్వాసులు చేరారు.

ఉమ్టి గ్రామానికి చెందిన ప్రగ్నియా భాయ్ కడుపులో వాపు నుండి స్వస్థత కోసం. మన విశ్వాసి యొక్క నవజాత శిశువు తల వాచి ఉంది. ప్రభువు ఆ శిశువును తాకి స్వస్థపరచునట్లు. కేధా, కువర్కెట్, సిల్బారా మరియు సిస్కేడి విశ్వాసులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలని. అనారోగ్యంతో బాధపడుతున్న ఐప్నాకు అద్భుతమైన స్వస్థత కొరకు. జిగుని, కేధా మరియు తెల్కేడి గ్రామాలలో మన విశ్వాసులకు ఉన్న వ్యతిరేకత ఆగిపోవాలని.

# 25 అక్టోబర్
శనివారం

### పుట్టిన రోజు
శ్రీమతి ప్రేమ రాజదుర్రై

## తలోడా

### భరణిధరన్ ఎస్ & సెల్వరాణి వి

మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న సదత్ తేజిలా వాల్వి 3 రోజుల ఉపవాస ప్రార్థనకు హాజరై, హృదయపూర్వకంగా ప్రార్థించిన తర్వాత పొందిన స్వస్థతను బట్టి. 16 ఏళ్ల మనీషా 3 రోజుల ఉపవాస ప్రార్థన సమావేశానికి హాజరైన తర్వాత దురాత్మ ప్రభావం నుండి విడుదల పొందింది. నడవలేని స్థితిలో ఉన్న గణేష్ ప్రార్థనలకు హాజరైన తర్వాత స్వస్థత పొందాడు. కెల్వి గ్రామంలో ఆరాధన సేవకు ఎదురౌతున్న అన్ని అడ్డంకులను తొలగించబడడం కోసం.

మూర్ఛవ్యాధితో బాధపడుతున్న ధమిని వసావే స్వస్థత కోసం. దురాత్మ ప్రభావం నుండి సైకిబా విడల కోసం. అనేక సంవత్సరాలుగా బిడ్డల కోసం ఎదురుచూస్తున్న దుర్గా మరియు సేవాంధి కోసం. కొత్తగా పరిచయమైన జింగిత మానసికరుగ్మత నుండి స్వస్థత కొరకు. సదత్ దేజిలా మూత్రపిండాల వ్యాధికి స్వస్థత పొందడం కోసం.

## ఘోట్

### విక్టర్ పాల్‌రాజ్ & వి షీలా

విషాపూర్ గ్రామంలో ప్రభువునంగీకరించిన కొద్దిమందిని బట్టి మరియు ప్రారంభించబడిన కొత్త ఆరాధన సమూహంను బట్టి. సిథెకనోర్ చర్చి నిర్మాణ పనులు 6 నెలల తర్వాత తిరిగి ప్రారంభమయ్యాయి. వర్షపాతం మరియు కరువు రోజులలో మా విశ్వాసులు ప్రార్థన చేసినప్పుడు, ప్రభువు ప్రార్థనలు విని భూమిని మంచి వర్షపాతంతో ఆశీర్వదించాడు. మా విశ్వాసి సోదరుడు అశోక్ మాధవి ప్రమాదానికి గురై విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు విశ్వాసుల ప్రార్థించగా ప్రభువు అతన్ని స్వస్థతపర్చాడు.

నిరంతర కడుపు నొప్పితో బాధపడుతున్న నానేష్ ఉసాండి స్వస్థత కోసం. రక్తం గడ్డకట్టడం వల్ల ఒక చేతిలో చలనం కోల్పోయిన నందా నరోటి స్వస్థత కోసం. మకేష్ ఉసాండి మరియు మార్కండే హజేరా నిద్రలో పీడకలల నుండి విముక్తి కోసం. సునీతా జెజారే మరియు జమునా బాయి నిరాశ నుండి స్వస్థత కోసం. కొత్తగా క్రీస్తును అంగీకరించిన వారు స్థిరంగా ఉండటానికి మరియు వారి విశ్వాసంలో ఎదగటానికి.

# 26 అక్టోబర్
ఆదివారం

## మోల్గి

### రూబెన్ టుడు & రుక్మిణి హెంబ్రోమ్

మక్కర్‌గుండ్ గ్రామానికి చెందిన స్థానిక సువార్తికుడు సింగ మూడు నెలలుగా నడవలేని స్థితిలో ఉన్నప్పుడు విశ్వాసులు అతని కోసం ప్రార్థించగా స్వస్థత పొందాడు. లీల ప్రార్థన ద్వారా గర్భాశయ సమస్య నుండి స్వస్థత పొందింది. విశ్వాసంలో వెనక్కి తగ్గిన సింగ కోసం ప్రార్థించినప్పుడు అతను తిరిగి విశ్వాసంలోకి వచ్చి ఆదివారం ఆరాధనలకు హాజరవుతున్నాడు.

గీతాభాయ్‌కి సికిల్ సెల్ అనీమియా నుండి, రోమిలాకు అన్‌రైనరీ సమస్య నుండి, లీలాకు కంటి సమస్య నుండి స్వస్థత కొరకు. ఉమిలా, ఉడియా, గౌరీలకు సంతానం కొరకు. యాదవ్ అనే చిన్న పిల్లవాడు బొటనవేలులో ఇన్ఫెక్షన్ నుంచి దేవుడు స్వస్థపరచాలని.

# కర్ణాటక

## ముందగోడ్

### కొంక గిరి బాబు &లూర్దు మేరీ

మన విశ్వాసి దారప్ప పాము కాటు నుండి రక్షించబడినందుకు. కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. ఇందిరా నగర్‌లో నిర్వహించిన బైబిల్ అధ్యయనంలో చాలామంది పాల్గొన్నారు. దురాత్మ ప్రభావం నుండి ఉన్న స్వప్న దైవిక విముక్తిని బట్టి. మద్యపాన వ్యసనం నుండి హనుమప్ప కౌన్సెలింగ్ మరియు ప్రార్థనలతో విడిపించబడ్డాడు. కిందపడి చేతులు విరిగిన వృద్ధ మహిళ మకాక్రి దేవుని దయతో కోలుకుంటున్నది.

ఆరాధన సేవకు నిరంతరం హాజరయ్యే వారు క్రీస్తు యేసునందు రక్షణాత్మక విశ్వాసం వైపు నడిపించబడాలని. చర్చి పెద్దలు సువార్త ప్రకటనలో చురుకుగా పాల్గొనాలని. రాబోయే మహిళా సమావేశాల ఆధ్యాత్మిక ఆశీర్వాదం కోసం. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు మరియు ఇన్ఫెక్షన్ల నుండి విశ్వాసుల రక్షణ కొరకు.

## మలూరు

### కిషాంత నిమ్మ & ప్రమీలా సింగ్

దురాత్మ ప్రభావం నుండి యమలమ్మ విడుదలను బట్టి నవంబర్ 26న వివాహం చేసుకోబోతున్న మన మిషనరీ సామ్యూల్ వివాహం వేడుకను దేవుడు ఆశీర్వదించాలని. గత నెలలో షెడ్యూల్ చేయబడిన పరిచర్య అంతా దేవుని కృపతో చక్కగా నిర్వహించబడింది.

సువార్త విన్నవారు క్రీస్తు యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలని. విశ్వాసంలో వెనుకబడినవారు పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి రావాలని. అప్పుల భారంతో బాధపడుతున్నవారికి ప్రభువు సహాయం కొరకు. మన విశ్వాసులు తమ బంధువులు మరియు పొరుగువారి నుండి ఎదుర్కొంటున్న వ్యతిరేకతను ధైర్యంగా మరియు విశ్వాసంతో అధిగమించాలని. చర్చి నిర్మాణం త్వరలో ప్రారంభమగునట్లు మరియు ప్రతి అవసరం తీర్చబడునట్లు.

# 27 అక్టోబర్
సోమవారం

## నిడగుండి
### మంజయ నాయక్ &లమణి రత్న

రెండు సంవత్సరాలకు పైగా దురాత్మ బాధించబడిన శాంతనకు విముక్తి లభించింది. 6 నెలలుగా కాళ్ళకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న మీనాక్షి మరియు నిరంతర దగ్గుతో బాధపడుతున్న హేషానే పొందిన స్వస్థతను బట్టి. క్యాన్సర్‌తో బాధపడుతున్న సుశీలా బాయి కోసం, కాలేయ సమస్యతో ఆసుపత్రిలో చేరిన ఎల్‌క్రుష్ కోసం, గత 6 నెలలుగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న 9వ తరగతి విద్యార్థి సమర్థ్ కోసం. మద్యానికి బానిసై రుణగ్రస్తుడిగా మారిన మగందేష్ కోసం మరియు అతని మారుమనస్సు కొరకు.

## షిగ్గావ్
### నరేంద్ర కుమార్ & కాజల్

కొన్ని గ్రామాలలో ప్రకటించబడిన సువార్తను బట్టి. చెవుల్లో కేకలు వినబడే శబ్దంతో బాధపడుతూ నిద్రపోలేక, మానసికంగా కలత చెందిన పార్వతి ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది. అర్పిత కడుపులోని కణితి నుండి స్వస్థత పొందింది. తన గర్భంలో ఉన్న వ్యాధికి నాలుగుసార్లు శస్త్రచికిత్స విఫలమైనప్పటికీ శోభా చర్చికి వచ్చి ప్రార్థన చేసి, శస్త్రచికిత్స కోసం మళ్ళీ వెళ్ళగా అది విజయవంతమైంది. సువార్త సమావేశంలో పాల్గొన్న చాలా మంది తమ వివిధ వ్యాధులకు స్వస్థత పొందారు.

గర్భ ఫలం కోసం చర్చికి విశ్వాసంతో వస్తున్న సుమ, పుష్ప, కవిత, పవిత్ర మరియు లక్ష్మి కొరకు. పరిచర్య కోసం తమను తాము అంకితం చేసుకున్న వినాయక్, సోని, సువర్ణ, మహేష్, పుష్ప, పల్లవి, గణేష్ మరియు అక్షయ్ కొరకు. విశ్వాసంలో వెనక్కి జారిన బసవరాజ్, ఆనంద్, సురేష్, రూప, రేణుక, అనుష, పవిత్ర, సుజాత, లక్ష్మి మరియు తార పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి రావాలని. ప్రభువు తన ప్రేమతో క్రైస్తవ విశ్వాసాన్ని వ్యతిరేకించే వారి జీవితాల ను తాకాలని.

# 28 అక్టోబర్
మంగళవారం

## షిరాహట్టి

### ఆశాప్రాప్త & దీనా కుమారి

హెర్నియాతో బాధపడుతున్న ఆనంద్ శస్త్రచికిత్స తర్వాత బాగా కోలుకున్నాడు. పూజ విముక్తి కోసం ప్రార్థించినప్పుడు చాలా రోజులు శారీరకంగా మరియు మానసికంగా బాధపడుతున్న పూజ విడుదల పొందింది.

గత నెలలో ఇంట్లో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయిన ప్రేమ భర్త పశ్చాత్తాపపడి సురక్షితంగా కుటుంబంతో కలిసి జీవించడానికి తిరిగి రావాలని. సాతాను బానిసత్వంలో బాధపడుతున్న గిరిజ ప్రభువు నుండి విముక్తి పొందాలని.

# ఆంధ్రప్రదేశ్

## దామలచెరువు

### జాన్ డేవిడ్ రాజ్ (రిటైర్డ్) & జ్ఞాన శేకరి

డయాలసిస్ చేయించుకుంటున్న వీరసామికి అధిక రక్తస్రావం జరిగి స్పృహ కోల్పోయినప్పుడు, అతని భార్య స్వస్థత కోసం విశ్వాసంతో ప్రార్థించగా కొద్దిసేపటికే, అతను స్పృహలోకి వచ్చాడు. తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్న సుబ్రమణి ప్రార్థనా నూనెను రాసుకుని ప్రార్థనలో ప్రభువును వెతికినప్పుడు స్వస్థత పొందాడు మరియు చర్చిలో సాక్ష్యాన్ని పంచుకున్నాడు. తలుపు చట్రం పైన ఉన్న పాముపై అనుకోకుండా తన చేతిని ఉంచిన రెబెకా రక్షించబడింది. సుహాసిని - గురువయ్య విడిపోయిన కుటుంబం కోసం విశ్వాసులు ప్రార్థించినప్పుడు, ప్రభువు వారి మధ్య సయోధ్యను తీసుకువచ్చి, వారిని ఏకం చేశాడు. పబిరెడ్డికారిపల్లిలో ఒక కొత్త ఆరాధన బృందం స్థాపించబడింది. మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందిన బాలసుబ్రమణియన్‌ను బట్టి.

మన విశ్వాసి ఎస్తేర్ లావణ్య భర్త జానకిరాం పశ్చాత్తాపం మరియు రక్షణ కోసం, అతను ఆమెను చర్చికి వెళ్లకుండా నిరోధించడమే కాకుండా ఆమెను శారీరకంగా హింసిస్తు స్థానిక విగ్రహాలకు పూజించమని బలవంతం చేస్తున్నాడు. విశ్వాసులైన సావిత్రి, లక్ష్మీ దేవి మరియు చిన్న పావమ్మలను వ్యతిరేకించే కుటుంబసభ్యులలో మార్పు కొరకు. భర్తను కోల్పోయిన జ్యోతియమ్మకు దైవిక ఓదార్పు కోసం. మూర్ఛవ్యాధితో బాధపడుతున్న రాజేంద్రన్ వైద్యం పొందడం కోసం. గెతపెట్టెలో ఆరాధన సేవ నిర్వహించడానికి తగిన స్థలం కోసం. ప్రిస్సిల్లా, రెబెక్కా, గీత, మరియు, గ్రానాకు సంతానం కొరకు.

**29 అక్టోబర్**
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

*పుట్టిన రోజు*
శ్రీమతి హత్నిల్‌హింగ్ డల్‌జాగం

# తమిళనాడు

## నాయకత్వ శిక్షణ కేంద్రం - పెరియమలై

### బాబురాజ్ & మాబెల్

సీతావురం గ్రామంలో జీనస్ ఫిల్మ్ చిత్రం ప్రదర్శించబడింది. పిల్లల సమావేశం 5 గ్రామాలలో నిర్వహించబడింది. గుడువాంచెరి మరియు బెంగళూరు ప్రార్థనా బృందాలు మా మొదటి మిషన్ ఫీల్డ్‌ను సందర్శించాయి. మద్యానికి బానిసైన దవమణితో సువార్తను పంచుకున్నాము. జ్వరంతో బాధపడుతున్న మాదప్పన్ ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు.

సువార్త విన్న సెల్వన్, కమరన్, కాలా, మాదప్పన్, సెలన్ మరియు దవమణి క్రీస్తును రక్షకునిగా అంగీకరించునట్లు. వినికిడి లోపంతో బాధపడుతున్న సెల్వన్‌ను ప్రభువు స్వస్థపరచాలని. విశ్వాసులలో ప్రభువు ఆత్మ ఐక్యతను తీసుకురావాలని. పెత్తముగిలాలం సమాజంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం జరగాలని. ప్రభువు మరింత మందిని విశ్వాసంలోకి నడిపించునట్లు.

## చెంగం

### కె.ఎస్. జాషువా

3 ప్రాంతాల స్థానిక సువార్తికుల కోసం ఏర్పాటు చేసిన ఫ్యామిలీ కాన్ఫరెన్స్‌లో 66 మంది పాల్గొని ఆశీర్వదించబడ్డారు. కూడుతురైపట్టి మరియు మోరాపూర్ సంఘాలలో సోల్ విన్నర్స్ శిక్షణ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ప్రభువు మన విశ్వాసులు తమ సాక్ష్య జీవితాల ద్వారా వారి స్నేహితులు మరియు పొరుగువారిలో చాలా మందికి సువార్తను పంచుకునేలా చేశాడు.

తిరువణ్ణామలై మరియు ధర్మపురి ప్రాంతాలలో స్థానిక సువార్తికుల కోసం నిర్వహించబడిన శిక్షణ కార్యక్రమం ఫలవంతమగునట్లు. సాతనూర్, మందకలత్తూరు, మడంపూండి, సుండకపట్టి, బందరహళ్లి, ఇందూరు, గురువరాతియార్ మరియు ఎక్కండహళ్లి గ్రామాలకు త్వరలో నిర్వహించనున్న చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమానికి పెద్దలు హాజరై ఆశీర్వాదం పొందాలని.

# 30 అక్టోబర్
గురువారం

*పుట్టిన రోజు*
శ్రీమతి ఎస్తేర్ జాన్ డేవిడ్సన్

## వేటవలం
### బ్రైట్ జయకుమార్ & బ్యూలా

ఓలైపట్టి చర్చిలో నిర్వహించిన ప్రార్థన సమావేశం మరియు పిల్లల సమావేశంలో చాలా మంది పాల్గొన్నారు. ఆవూర్ మరియు కల్యాసోరతూర్ గ్రామాలలో మొదటిసారిగా పిల్లల సమావేశం నిర్వహించబడింది. దేవుని కృపతో సాతనూర్ చర్చిలో స్థానిక సువార్తికుల శిక్షణ సమావేశం నిర్వహించబడింది.

ముత్తు భార్య మరియు కుమారుడు కూడా ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించాలని. ఔట్రీచ్ పరిచర్యలో ఉపయోగించడానికి ప్రొజెక్టర్ మరియు పిఎ సిస్టం కొరకు. జరగబోయే మహిళా సమావేశం అనేకులకు ఆశీర్వాదకరమగునట్లు. అన్నుగుమలై, వన్నైయూర్ మరియు చిన్న ఓలైపాడి గ్రామాలలో సువార్త ప్రకటన ద్వారాలు తెరువబడునట్లు.

## ఏలంపిళ్లై
### సెల్వకుమార్ విల్సన్ & జెయా హెలెన్

కామెర్లు వ్యాధి నిర్ధారణ అయి చికిత్స పొందుతున్న చిన్న పిల్లవాడు ప్రార్థనల కారణంగా బాగా కోల ుకుంటున్నందుకు. విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన శరణ్య కుటుంబం చర్చికి తిరిగి రావడం ప్రారంభించింది. ఉన్నత విద్య కోసం కళాశాలలో మేరీ మరియు సుజాత అడ్మిషన్ పొందగలిగారు. బహిరంగ విశ్వాస ఒప్పుకోలుకు సిద్ధంగా ఉన్న వెంకటేష్‌ను బట్టి.

పెరుమాళ్, కుమార్, ధనరాజ్ మరియు కృష్ణన్ తమ మద్యవ్యసనాన్ని విడిచిపెట్టాలని. యువత పవిత్ర జీవితాలను కొనసాగించాలని. యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న అలగమ్మ, మరియమ్మ, మాగేశ్వరి, జ్యోతి, నీల, వీరరాఘవ, పెరుమాళ్ మరియు విఘ్నేష్ కోసం, అన్ని అడ్డంకులను అధిగమించాలని. తప్పిపోయిన అలగప్పన్ కొడుకును కనుగొని సురక్షితంగా ఇంటికి తీసుకురాగలుగునట్లు. విశ్వాసుల కుటుంబాలలో ఉన్న అప్పుల సమస్యలు మరియు శాంతి లేని పరిస్థితులు ప్రభువు సహాయంతో అధిగమించబడాలని. అనేకుల రక్షణ కొరకు.

# 31 అక్టోబర్
శుక్రవారం

*పుట్టిన రోజు*
శ్రీమతి జుచానో యంథన్ త్సాంగ్సే

## అంచెట్టి
### డేవిడ్ నికల్సన్ & ఐవీ

మన విశ్వాసి కుమారుడు మువేంద్రన్‌ను తీవ్రమైన విద్యుత్ షాక్ నుండి అద్భుతంగా కాపాడబడ్డాడు. 7 సంవత్సరాలుగా సంతానం లేకుండా ఉన్న రమ్య ఇప్పుడు తన ప్రార్థన ద్వారా గర్భం దాల్చింది. కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. గేదెతో జరిగిన సంఘటన కారణంగా కాలికి గాయమైన మాంగా ఇప్పుడు ప్రార్థనల ద్వారా పూర్తిగా కోలుకుంది.

మన విశ్వాసి పిల్లలు ప్రభు, ప్రవీణ్ మరియు అశ్విన్ లకు తగిన దైవభక్తిగల జీవిత భాగస్వామిని ప్రభువు అనుగ్రహించునట్లు. మూత్రపిండాల వ్యాధి నుండి గీత మరియు అజిత్ లకు, కడుపులో సమస్య నుండి రేణుక మరియు కమలంకు, నడవలేని స్థితిలో ఉన్న నసాగి, అన్నల్ మరియు సుశీలకు స్వస్థత కొరకు. ఏంజెలిన్, శాంతి, జయంతి, కవిత, శ్రీధర్, భవాని మరియు సెంథిల్ కుటుంబాలకు ప్రభువు శాంతిని పునరుద్ధరించి అప్పుల భారం నుండి విముక్తి ప్రసాదించాలని.

## చత్రపెట్టి
### అర్చన ఎం

వల్లైతోట్టం గ్రామంలో సువార్తను ప్రకటించగల్గినందుకు. చంథీరపట్టి గ్రామంలో నిర్వహించిన ఉపవాస ప్రార్థనలో చాలామంది పాల్గొన్నారు. దేవుడు మిషనరీని గ్రూప్ పరిచర్య, పిల్లల పరిచర్య మరియు రాత్రి ప్రార్థనలు నిర్వహించేలా సహాయం చేశాడు. ప్రార్థనలకు ప్రతిస్పందనగా మా మిషనరీ అర్చన తన పుండు సమస్య నుండి స్వస్థత పొందినందుకు.

చంథీరపట్టి గ్రామంలోని చర్చి రిజిస్ట్రేషన్ సకాలంలో పూర్తి కావాలని. శక్తివేల్ మరియు శ్రుతి కుటుంబంలో సంతానం లేకపోవడం వల్ల తలెత్తిన వివాదాలు సమసిపోవునట్లు మరియు ప్రభువు సంతానంను అనుగ్రహించునట్లు. డేనియల్ మంచి ఉద్యోగం సంపాదించగలిగి తన కుటుంబాన్ని అప్పుల భారం నుండి విడిపించగలుగునట్లు. మాదకద్రవ్యాలకు బానిసైన అరవింద్ విముక్తి కోసం మరియు అతని కుటుంబంలో శాంతి పునరుద్ధరించబడాలని.

**412**
**మిషనరీ ఆల్బం**



# రెవ. పి.విను & శ్రీమతి ఎస్ సుహిమలర్ కుటుంబం

రెవ. పి. విను గారు, కన్యాకుమారి జిల్లాలో నివసించే (లేటు) శ్రీ పరమానందం - శ్రీమతి సుశీల దంపతులకు 1988 ఫిబ్రవరి 28వ తారీఖున జన్మించారు. వీరికి ఒక అన్న, ఒక చెల్లెలు కూడా ఉన్నారు. చిన్ననాట, తన తల్లిగారు ఎంతో ప్రోత్సహించినా విను గారు సంఘానికి వెళ్లడానికి ఏమాత్రం ఆసక్తి చూపేవారు కాదు. ఆయన, ఆదివారం నాడే పొలం పనులను ఎక్కువగా పెట్టుకునేవారు, దానితో ఆయనకు క్రీస్తుతో వ్యక్తిగత సహవాసం, రక్షణానుభవాలు ఉండేవి కావు.

8వ తరగతి చదువుతున్నప్పుడు ఆయన నలుమాడిలో నిర్వహించబడిన ఒక ప్రార్థనా కూడికకు హాజరవ్వడం జరిగింది. అక్కడ దేవుడు ఆయనతో, యెషయా 10:27లోని - "నీ మెడ నుండి అతని కాడి కొట్టివేయబడును" అనే వాక్యం ద్వారా మాట్లాడటం జరిగింది. దానితో ఆయన తన పాపాల క్షమాపణకై ప్రార్థించి, పాపక్షమాపణ నిశ్చయతను పొంది, యేసుక్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించాడు. ఇక అప్పటి నుండి అతని జీవితం మారిపోయింది. అతను సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, సంఘంలోని కొన్ని బాధ్యతలు స్వీకరించి అనేకులను ఆత్మీయ కూడికలకు నడిపిస్తూ ఉండేవాడు.

ఒకరోజు అతను, ఉత్తర భారత దేశ గిరిజన సమూహాల పరిచర్యా చిత్రాన్ని చూడడం జరిగింది. దానితో అతను ఎంతో తీవ్రంగా చలించిపోయి, దేవుని సేవించాలనే దైవిక పిలుపు పొందాడు. దేవుని పిలుపుకు విధేయత చూపుతూ పాఠశాల విద్యాభ్యాసనంతరం అతను ఎఫ్ఎంపిబి వారి సువార్త రథం పరిచర్యలో చేరాడు. ఆ పరిచర్య ద్వారా అతను ఎఫ్ఎంపిబి వారి వివిధ మిషన్ ఫీల్డ్‌లను సందర్శించాడు, తద్వారా ఉత్తర భారతదేశంలో పరిచర్య చేయాలనే అతని కోరిక అతనిలో మరింతగా వేళ్లూనుకుంది. దానితో అతను 2006 జూలై 1వ తారీఖున ఎఫ్ఎంపిబిలో సంపూర్ణకాల మిషనరీగా చేరడం జరిగింది. ఎన్ఐఎం నందు ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేసుకున్న అతను, గుజరాత్ రాష్ట్ర సబర్కాంత జిల్లాలోని దుంగ్ర కరేసియా ప్రజా సమూహ పరిచర్యకై పంపబడ్డాడు. అక్కడ పరిచర్య చేసిన తర్వాత, అతను లుసాడియ అనే మరొక క్రొత్త మిషన్ ఫీల్డ్‌కు పథనిర్దేశకుడయ్యాడు.

సహో. యస్. సుహిమలర్ గారు, కన్యాకుమారి జిల్లా అంతితోపు గ్రామ వాస్తవ్యులైన శ్రీ స్వర్ణప్పన్ - శ్రీమతి స్వర్ణబాయి దంపతులకు 1988 జూలై 26 తారీఖున పెద్ద కుమార్తెగా జన్మించారు. 2006 వ సంవత్సరంలో సేలంలోని డానిష్ పేట నుండి నిర్వహించబడిన వార్షిక సమావేశంలో దైవ పిలుపు అందుకుని, తన జీవితాన్ని సంపూర్ణకాల పరిచర్యకు సమర్పించుకున్నారు. పాఠశాల విద్య పూర్తి చేసుకున్న తర్వాత, అంటే 2017 సంవత్సరంలో ఆమె ఎఫ్ఎంపిబిలో చేరి, ఒక సంవత్సర మిషనరీ శిక్షణను ఎన్ఐఎం నందు పొందారు. ఆ తర్వాత ఆమె జార్ఖండ్‌లోని గంగుపద చిల్డ్రన్ హాస్టల్‌లో తన పరిచర్యను ప్రారంభించారు.

రెవ పి.విను - సుహి వివాహం 2011 అక్టోబర్ 19 న జరిగింది. అప్పటినుండి దంపతులుగా వారు దుంగ్రాభిల్, వసావి, వర్లీ, కుక్నా భాషలు మాట్లాడే గుజరాత్ గిరిజన ప్రజా సమూహాలు మధ్య ఎంతో విశ్వాసంతో దైవ పరిచర్య చేస్తున్నారు. ప్రస్తుతం రెవ విను గారు, తన సతీమణి విశేష సహాయ సహకారాలతో, సహ్యాద్రి ప్రాంత ప్రాదేశిక కార్యదర్శిగా దైవ పరిచర్య చేస్తున్నారు.

దేవుడు ఈ దంపతులను ఇద్దరు కుమారులతో ఆశీర్వదించారు. 2012 ఆగస్టు 29వ తారీకు జన్మించిన వీరి పెద్ద కుమారుడు రిచర్డ్సన్ ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్నాడు. 2017 మార్చి 22న జన్మించిన వీరి చిన్నకుమారుడు జెఫ్రిసన్ ఇప్పుడు 3వ తరగతి చదువుతున్నాడు. ఈ చిన్నారులిద్దరూ దోహ్నపూర్, సంతోష విద్యాలయలో విద్యాభ్యాసం చేస్తున్నారు. రెవ. విను - సుహిమలర్ గార్లు, గుజరాత్ రాష్ట్రంలో సువార్త అందని అనేక ప్రజా సమూహాలకు ఎంతో విశ్వాసంతో దైవ పరిచర్య చేయగలుగుటకూ, తమ కుటుంబం కొరకు మీ నిరంతర ప్రార్థనలను కోరుకుంటున్నారు.

Do not withhold good from those to whom it is due,
When it is in the power of your hand to do so. *Prov 3:27*

# FMPB Tri-Cities Professional Forum

Presents

# CARNIVAL 2025

## FOR THE CAUSE

of

## Vasava Believers Children Education Project



- LIVE MUSIC
- EATERIES
- GAMES
- STALLS
- MANY MORE...

**FREE ENTRY**

Sat 8 Nov 2025

**Time:** 10am to 4pm

**Venue:** CSI Diocesan Office Grounds, Secunderabad (Lane Opp Apollo Hospitals)

**For details contact:**
Rev. RJBV Prasad (Nani Babu) 94903 87594
Bro Sanjay 98669 65333

**Convenor:** Bro Nirmal 9849278828
**Co-Convenor:** Bro Sunil 9440252275